
వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
ఆదివారం 12, ఏప్రిల్ 2026 16 పేజీలు






శివయ్య సాక్షిగా కార్య నిర్వహణాధికారి కార్యాలయంలో ఘర్షణ..!

2లో

# నువ్వా నేనా

## ఇద్దరు ఉద్యోగుల మధ్య ప్రోటోకాల్ రగడ

మహాదేవపూర్, ప్రభాతవార్త : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలోని ప్రసిద్ధ పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీ కాళేశ్వరముక్తీశ్వర స్వామి దేవస్థానం కార్య నిర్వహణాధికారి కార్యాలయంలో శనివారం తీవ్ర ఘర్షణ జరిగింది. విధులు నిర్వహి స్తున్న ఇద్దరు సీనియర్ ఉద్యోగుల మధ్య జరిగిన ఈ గొడవ పరిస్థితులను తీవ్ర దుమారానికి దారితీసింది. తెలంగాణ హైకోర్టు జడ్జి మాధవి దేవి తండ్రి అస్థికల నిమజ్జన కార్యక్రమం కోసం కాళేశ్వరం త్రివేణి సంగమానికి విచ్చేసిన సందర్భంలో, కార్యనిర్వహణాధికారి కింది స్థాయి సీని యర్ ఉద్యోగులకు ఏర్పాట్లలో సహకరించాలని సూచించారు. అయితే, ఈ ఇద్దరు సీనియర్ ఉద్యోగులు పరస్పరం తీవ్ర పదజాలంతో దుష్ప్రసారాలు చేసుకుంటూ, ఊగి పోయారు. విషయం ఇక్కడితో ఆగకుండా, ఒకరిపై ఒకరు దాడి చేసుకునేంతగా ఘాటుగా మారింది. స్థానికులు, తోటి ఉద్యోగులు ఈ ఘటనను గమనించి, వారిని కలుగజేసి శాంతింపజేశారు.

# గ్రామాల భద్రతకు కొత్త అడుగు




16లో

- ప్రతీ గ్రామంలో సీసీటీవీ కెమెరాల ఏర్పాటుపై అవగాహన
- డీసీపీ రాజ మహేంద్ర నాయక్







# ప్రభుత్వ ఫలాలు ప్రతి గడపకు చేర్చడమే లక్ష్యం

9లో









## నువ్వా నేనా..

### శివయ్య సాక్షిగా కార్య నిర్వహణాధికారి కార్యాలయంలో ఘర్షణ..!

### ఇద్దరు ఉద్యోగుల మధ్య ప్రోటోకాల్ రగడ...

**మహాదేవపూర్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలోని ప్రసిద్ధ పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీ కాళేశ్వరముక్తీశ్వర స్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి కార్యాలయంలో శనివారం తీవ్ర ఘర్షణ జరిగింది. విధులు నిర్వహిస్తున్న ఇద్దరు సీనియర్ ఉద్యోగుల మధ్య జరిగిన ఈ గొడవ పరిస్థితులను తీవ్ర దుమారానికి దారితీసింది. తెలంగాణ హైకోర్టు జడ్జి మాధవి దేవి తండ్రి అస్థికల నిమజ్జన కార్యక్రమం కోసం కాళేశ్వరం త్రివేణి సంగమానికి విచ్చేసిన సందర్భంలో, కార్యనిర్వహణాధికారి కింది స్థాయి సీనియర్ ఉద్యోగులకు ఏర్పాట్లలో సహకరించాలని సూచించారు. అయితే, ఈ ఇద్దరు సీనియర్ ఉద్యోగులు పరస్పరం తీవ్ర పదజాలంతో దుష్ప్రసారాలు చేసుకుంటూ, ఊగిపోయారు. విషయం ఇక్కడితో ఆగకుండా, ఒకరిపై ఒకరు దాడి చేసుకునేంతగా ఘాటుగా మారింది. స్థానికులు, తోటి ఉద్యోగులు ఈ ఘటనను గమనించి, వారిని కలుగజేసి శాంతింపజేశారు. ఈ ఘర్షణకు ముందుగా ఇద్దరి మధ్య చిన్న చిన్న సమస్యలు జరిగి ఉండవచ్చని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దేవస్థానం ఈఓ ను వివరణ ప్రభాతవార్త కోరగా అందుబాటులోకి రాలేదు. ఈ ఘటనపై ఉన్నతాధికారులు ఇద్దరు ఉద్యోగులపై ఎలాంటి క్రమశిక్షణ చర్యలు తీసుకుంటారో అందరూ ఆసక్తిగా చూస్తున్నారు. పవిత్ర క్షేత్రంలో ఇలాంటి సంఘటన జరగడం స్థానికుల్లో కలిగించిన అసౌకర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## సింగరేణి సెక్యూరిటీ కార్యాలయంలో జ్యోతిబాపూలే జయంతి వేడుకలు



**భూపాలపల్లి టౌన్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:**

సింగరేణి ఎస్ అండ్ పిసి కార్యాలయంలో జ్యోతిబాపూలే 199వ జయంతి సందర్భంగా బిసిఓ బిసి వెల్ఫేర్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ మురళీమోహన్ ఆధ్వర్యంలో నివాళులర్పించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో బిసి వెల్ఫేర్ అసోసియేషన్ మెంబర్స్ చొప్పరి సాంబయ్య, తాత కుమార్, తాండూర్ బాబు, సెక్యూరిటీ గార్డ్స్, మహిళ సెక్యూరిటీ గార్డ్స్ ప్రవేట్ సెక్యూరిటీ గార్డ్స్ పాల్గొనడం జరిగింది..

## గాలికుంటు వ్యాధి నుండి రక్షించుకోవాలి

**టేకుమట్ల ఏప్రిల్ 11 ప్రభాతవార్త:**

పశువులను గాలికుంటు వ్యాధి నుండి రక్షి ంచుకోవాలని. శనివారం రాఘవ రెడ్డి పేట గ్రామ సర్పంచి వంగ మమత శ్రీధర్ అన్నారు. రాఘవ రెడ్డి పేట గ్రామంలో వెటర్నరీ ఆఫీసర్ దాసరి శంకర్ ఆధ్వర్యంలో పశువులకు, గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగిందన్నారు. అనంతరం రాఘవ రెడ్డి పేట గ్రామ సర్పంచ్ వంగ మమత శ్రీధర్ మాట్లాడుతూ. మూడు నెలలు దాటిన పశువులన్నింటికీ గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలన్నారు. గాలికుంటు నివారణ టీకాలు వేయించినట్లయితే రాబోయే వర్షాకాలంలో పశువులకు గాలికుంటు వ్యాధి రాకుండా నివారించుకోవచ్చని అన్నారు. పశువులను ప్రతిరోజు క్లుప్తంగా పరిశీలించి వ్యాధుల బారిన పడిన పశువులను తక్షణమే గుర్తించి సంబంధిత పశువైద్యులచే చికిత్స చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర, రాఘవ రెడ్డి పేట రైతులు దుడపాక ఎల్లయ్య, దూడపాక సారయ్య, కొండ్ర రాజు పాల్గొన్నారు.



## జిఎం కార్యాలయంలో మహాత్మ జ్యోతిబాపూలే 199వ జయంతి వేడుకలు

**భూపాలపల్లి టౌన్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:**



భూపాలపల్లి సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో మహాత్మా జ్యోతిభా ఫూలే గారి 199వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమం ప్రారంభంలో మహాత్మా జ్యోతిభా ఫూలే గారి చిత్రపటానికి పూలమాలల తో ఘన నివాళులు అర్పించారు. అనంతరం నిర్వహించిన సభలో జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మహాత్మా జ్యోతిభా ఫూలే మహిళా విద్య కోసం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, సకల జనులకు సామాజిక న్యాయం సాధించేందుకు జీవితాంతం పోరాడిన మహనీయుడని పేర్కొన్నారు. సుమారు 150 సంవత్సరాల క్రితమే జ్యోతిభా ఫూలే గారు అంటరానితనానికి వ్యతిరేకంగా ధైర్యంగా పోరాటం ప్రారంభించారని, మహిళల విద్యాభివృద్ధి కోసం అవిశ్రాంతంగా కృషి చేశారని తెలిపారు. అణచివేతకు గురైన దళితులు మరియు బడుగు వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం చారిత్రాత్మకమని పేర్కొన్నారు. తన సతీమణి సావిత్రిబాయి ఫూలే గారికి స్వయంగా విద్య బోధించి, మహిళా విద్యా ఉద్యమానికి నాయకత్వం వహించే స్థాయికి తీసుకువెళ్లడం ఆయన దూరదృష్టికి నిదర్శనమని కొనియాడారు. మహాత్మా జ్యోతిరావ్ ఫూలే గారు ఒక గొప్ప నిస్వార్థ సంఘ సంస్కర్త, మానవతావాది అని ప్రశంసించారు. అన్ని వర్గాల ప్రజలకు సాంఘిక, ఆర్థిక సమానత్వం కలగాలనే లక్ష్యంతో ఆయన తన జీవితాన్ని అంకితం చేశారని పేర్కొన్నారు. అలాగే, మహాత్మా జ్యోతిభా ఫూలే ఆలోచనలు మరియు సేవలు భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వంటి మహానుభావులకు కూడా ప్రేరణగా నిలిచాయని తెలిపారు. సమాజంలో సాంఘిక సమానత్వాన్ని స్థాపించడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అవుతుందని స్పష్టం చేశారు. తదుపరి జ్యోతిబా పూలే జయంతి వేడుకలను పురస్కరించుకొని నిర్వహించిన వ్యాస రచన పోటీలలో విజేతలైన సింగరేణి స్కూల్ విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో, ఎస్వో టుజియం ఎస్.కవీంద్ర, ఏరియా ఇంజినీర్ మాల ఎర్రన్న, ఏజియం సివిల్ వి.రవికుమార్, ఇంచార్జ్ పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి, భూపాలపల్లి సింగరేణి బిసి సంఘం వైస్ ప్రెసిడెంట్ మురళీమోహన్, బిసి సంఘం బ్రాంచ్ సెక్రెటరి నవిన్ కుమార్, గుర్తింపు సంఘం ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరి ఎండి పాషా , ప్రాతినిధ్య సంఘం ఐఎన్టియూసి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ బి .మధుకర్ రెడ్డి , సి ఎం ఓ ఏ ఐ భూపాలపల్లి అధ్యక్షులు ఎండి. నజీర్, బిసి సంఘం నాయకులు ,అధికారులు, ఉద్యోగులు, జియం ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు..

## ఘనంగా మహత్మ జ్యోతిరావుపూలే జయంతి వేడుకలు

**మొగుళ్లపల్లి, ప్రభాత వార్త, ఏప్రిల్ 11:**



సమాజంలోని స్త్రీ, పురుషులు సమానమేనని కులమతాలకు అతీతంగా అందరికి సమానంగా విద్య అందాలని బానిసత్వంపై చైతన్యం రగిలించిన గోప్ప సంఘ సంస్కరణ మహత్మజ్యోతిరావుపూలేనని స్థానిక సర్పంచ్ చాట్ల విజయ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో, ఎల్లారెడ్డిపల్లిలో సమాచార హక్కు చట్టం, మెట్టుపల్లిలో వేరువేరుగా పూలే 200వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం మహత్మ జ్యోతిరావుపూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్లర్పించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం పూలే ఎనలేని కృషి చేశారన్నారు. విద్యతోనే సమాజంలోని అసమానతలు తొలగిపోతాయని అణగారిన వర్గాల విద్యాభివృద్ధికి పూలే చేసిన కృషి ఎనలేనిదని పూలే ఆశయాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం జిల్లా అధ్యక్షుడు చర్లపల్లి వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి నరేష్, వార్డుసభ్యులు యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిమ్మగడ్డ మల్లికార్జున్ కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

**బయ్యారం, ఏప్రిల్11, ప్రభాతవార్త:**

నిమ్మగడ్డ మల్లికార్జున్ చిన్నకుమార్తె కొంగర నర్మద గత కొద్దిరోజుల క్రితం మరణించిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, కొత్తపేట సర్పంచ్ భూక్య ప్రవీణ్‌నాయక్‌తో కలసి శనివారం హైద్రాబాద్ మియాపూర్‌లోని నిమ్మగడ్డ స్వగృహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. నర్మద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే వెంట ఇల్లందు మార్కెట్ చైర్మన్ రాంబాబు, ఉప సర్పంచ్ వీరభద్రరావు, రాజేష్, రాంబాబు, బ్రహ్మయ్య, రాము, పవన్ తదితరులు పాల్గొన్నారు.



## ఉప సర్పంచుల మండల అధ్యక్షులుగా ఈరవేణి అజయ్

**టేకుమట్ల ఏప్రిల్ 11 ప్రభాతవార్త:**

టేకుమట్ల మండలం ఉప సర్పంచ్ మండల అధ్యక్షులుగా ఈరవేణి అజయ్ ను ఎన్నుకున్నట్లుగా ఉపసర్పంచుల రాష్ట్ర ఉపాధ్యక్షులు బోట్ల కార్తీక్ తెలిపారు. శనివారం టేకుమట్ల మండల కేంద్రంలో ఉప సర్పంచ్ల మండల ఇన్చార్జి ఎండి ఖాదర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్య అతిథులుగా ఉప సర్పంచ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోట్ల కార్తీక్ హాజరై టేకుమట్ల మండల ఉపసర్పంచుల కమిటీ ఎన్నుకున్నారు. ఉప సర్పంచ్ మండల అధ్యక్షులుగా రాఘవపూర్ గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ వీర వేణి అజయ్ మండల అధ్యక్షులుగా, గౌరవ అధ్యక్షులుగా వెలిశాల ఉపసర్పంచి మహమ్మద్ అబ్దుల్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా కుందన పెల్లి ఉపసర్పంచి అరకొండ క్రాంతి, ఉపాధ్యక్షులుగా ఆరేపల్లి గ్రామ ఉపసర్పంచి గురిజాల మలహర్రావు, మండల ప్రధాన కార్యదర్శిగా పెద్దపల్లి ఉపసర్పంచి శాస్త్రాల సమ్మయ్య, కోశాధికారిగా టేకుమట్ల ఉప సర్పంచ్ ఎలవేణి రజిత, కార్యదర్శిగా సోమనపల్లి ఉప సర్పంచ్ అబ్బేంగుల రాజయ్య, అధికార ప్రతినిధిగా ద్వారక పేట ఉప సర్పంచ్ చేపూరి శాంత ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రాష్ట్ర ఉపాధ్యక్షులు బోట్ల కార్తీక్ అన్నారు. అనంతరం బోట్ల కార్తీక్ మాట్లాడుతూ. ఉప సర్పంచ్లు పాలకుడిగా కాదు సేవకుడిగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఉపసర్పంచ్ లకు కూడా ప్రత్యేక నిధులు కేటాయించి వారిని ఆదుకోవాలని ఆయన అన్నారు. అనంతరం ఉపసర్పంచుల భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు గట్టు ప్రదీప్ గౌడ్ మాట్లాడుతూ సర్పంచ్లతోపాటు ఉపసర్పంచ్ లకు కూడా ప్రభుత్వం గౌరవ వేతనం కల్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మండల అధ్యక్షులు ముద్దున నాగరాజ్, గోరి కొత్తపల్లి మండల అధ్యక్షులు పిండి ప్రభాకర్ యాదవ్, టేకుమట్ల మండల ఉపసర్పంచులు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే అసమర్ధత వలనే బ్రిడ్జి నిర్మాణ పనులు ఆలస్యం

**–నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది**

**నెక్కొండ, ఏప్రిల్ 11, ప్రభాతవార్త**



ఎమ్మెల్యే దొంతిమాధవరెడ్డి అసమర్ధత వలనే బ్రిడ్జి నిర్మాణం పనులు ఆలస్యమవుతున్నాయని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. శనివారం వట్టే వాగు పైన నాగారం గ్రామములో నిర్మిస్తున్న బ్రిడ్జి పనులను నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాగారం గ్రామం నెక్కొండ మండల కేంద్రానికి దూరంగా ఉండటం, వట్టే వాగు పైన బ్రిడ్జి లేకపోవడంతో అత్యవసర పరిస్థితులు ఉన్నప్పుడూ చాలా ఇబ్బంది పడి చాలా మంది మరణించడం జరిగిందన్నారు. నాగారం గ్రామ ప్రజలు నెక్కొండ మండల కేంద్రానికి రావడానికి కూడా చుట్టూ తిరిగి రావడంతో ప్రజలు అనేక ఇబ్బందులకు గురయ్యారన్నారు. వట్టే వాగు మీద నాగారం, ఇంటికన్నె గ్రామాల మధ్య చెక్ డ్యాంతో కూడిన బ్రిడ్జి నిర్మాణం కావాలని అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్‌కి ప్రత్యేకంగా శాసనసభ్యుడిగా నేను, ఆనాటి మండల ప్రజా ప్రతినిధులు, మండల పార్టీ, కోరడంతో నాడు హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఇచ్చిన హామీ నీ నిలబెట్టుకుని 20 కోట్ల రూపాయలతో నాగారం గ్రామ సమీపంలో బ్రిడ్జి నిర్మాణం కోసం ఆనాడే నిధులు తీసుకవచ్చి, టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహ్నించి పనులను ప్రారంభించానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ఉద్దేశపూర్వకంగా పనులను జాప్యం చేయడం, కాంట్రాక్టర్ పేరు మార్చి, కాంట్రాక్టర్‌కు సంబంధించినటువంటి, పేర్లు మారిన తరువాత తిరిగి ఈ పనులను ప్రారంభించారన్నారు. నాణ్యతాతో కూడిన పనులను చేయించాలని ఇరిగేషన్ శాఖ అధికారులను కోరుతున్నామన్నారు. వరంగల్ జిల్లాల్లో మారుమూల ప్రాంతం, జిల్లా కలెక్టర్ దీనిని స్వయంగా పరిశీలించి, పనుల పురోగతి మీద కూడా జిల్లా కలెక్టర్ సమీక్షించాలన్నారు. సకాలంలో పనులు పూర్తి చేయాలన్నారు. ఈ సీజన్ లో వట్టె వాగు బ్రిడ్జి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుక రావాలని బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. చెన్నారావుపేట మున్నేరు వాగు పైన, చిన్న కోర్పులు, పెద్ద కోర్పోలు, 20 కోట్ల రూపాయలతో బ్రిడ్జి నిర్మాణం పనులు ఆనాడే అన్ంవంత్ంలం తీసుకువచ్చి టెండర్ల ప్రక్రియ పూర్తిచేయడం జరిగిందన్నారు. ఆ పనులను కూడా త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మాజీ పంచాయతీ రాజ్ ట్రిబ్యునల్ మెంబర్ గటిక అజయ్ కుమార్, నెక్కొండ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య, బి ఆర్ ఎస్ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్, తాటిపెల్లి శివ కుమార్, మాజీ మార్కెట్ చైర్మన్ గుంటుక సోమయ్య, సీతారాంపురం సర్పంచ్ కట్కూరి నరేందర్ రెడ్డి, మండల నాయకులు దేవానబోయిన విరభద్రం, నాగారం గ్రామ పార్టీ అధ్యక్షులు కేతిరెడ్డి శ్యామ్ రెడ్డి, మాజీ సర్పంచ్లు శీలం వెంకన్న, జల్లే సుదర్శన్, కారింగుల సురేష్ గౌడ్, మాజీ పార్టీ అధ్యక్షులు కూరపాటి నగేష్, వార్డు సభ్యులు పోనాకంటి స్వామి, మాజీ ఉప సర్పంచ్ అటికే సుభద్ర బిరస్వామి, సమ్మెట సత్యనారాయణ, రాకేష్, జంగిలి రాములు, దారపు మల్లేష్, ఉంద్రాతి నాగయ్య, పొరుగు లింగన్న, మరియు గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన నాయకులు



**నెక్కొండ, ఏప్రిల్ 11, ప్రభాతవార్త**

మండలంలోని నాగారం గ్రామ వాస్తవ్యులు రాయపురం ఉమ ఉపేందర్‌ల కుమారుడు వినయ్ కుమార్‌స్వాతిల వివాహ వేడుకకుమాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మాజీ పంచాయతీ రాజ్ ట్రిబ్యునల్ మెంబర్ గటిక అజయ్ కుమార్, నెక్కొండ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య, సీనియర్ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి తాటిపల్లి శివకుమార్, మాజీ మార్కెట్ చైర్మన్ గుంటుక సోమయ్య, సీతారాంపురం సర్పంచ్ కట్కూరి నరేందర్ రెడ్డి, మండల నాయకులు బొల్లెబోయిన విరస్వామి, కారింగుల సురేష్ గౌడ్, దేవానబోయిన విరభద్రం, నాగారం గ్రామ పార్టీ అధ్యక్షులు కేతిరెడ్డి శ్యామ్ రెడ్డి, మాజీ సర్పంచ్లు శీలం వెంకన్న, జల్లే సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## పూలే జయంతి వేడుకలు

**నెక్కొండ, ఏప్రిల్ 11, ప్రభాతవార్త**



నెక్కొండలోని డా, బి.ఆర్, అంబేద్కర్ భవనంలో సామాజిక అనవానతులను తొలగించిన క్రాంతి రేఖ. దీనజనుల జీవితాల్లో వెలుగు రేఖ మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘనమైన నివాళులు అర్పించారు. మహాత్మ జ్యోతిరావు పూలే సేవలను సమాజ సంస్కరణల కోసం చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. సమానత్వం విద్యా విస్తరణ మహిళా సాధికారత కోసం ఆయన చేసిన పోరాటం నేటి తరానికి మార్గదర్శకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ టీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఈదునూరి యాకయ్య, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కార్యదర్శి గౌరవ సలహాదారులు డాక్టర్ ఈదునూరి వెంకటేశ్వర్లు, కొంగర సూర్యరావు, మాజీ మండల అధ్యక్షులు ఈదునూరి యాకూబ్, వార్డు సభ్యులు కందిక ఉమా వెంకటేశ్వర్లు, బొల్లెపల్లి శ్రావణ్ కుమార్, గారె శ్యాంప్రసాద్, కందిక రాజు, కానుకుర్తి శ్రీనివాస్, కొంకాల సతీష్, దితి మార్త లావణ్య, అల్లి ఉమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

## బావిలో పడి ఇద్దరు బాలికలు మృతి

**గూడూరు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త**



ఈత కోసం వెళ్లిన ఇద్దరు బాలికలు ప్రమాదవశాత్తు బావిలో మునిగి మృతి చెందిన విశాద సంఘటన మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని మట్టెవాడ శివారులోని మారుమూల అటవీప్రాంతంలో ఉన్న నేలవంచ గ్రామంలో శనివారం రాత్రి జరిగింది. ఈ సంఘటనతో గ్రామంలో ఒక్కసారిగా విశాదం అలుముకుంది. వివరాలిలా ఉన్నాయి. నేలవంచ గ్రామానికి చెందిన కత్తుల అశోక్ కూతురు కత్తుల శ్రీజ (9), పెనుక రవి కూతురు పెనుక చైత్ర(9)లు శనివారం సాయంత్రం గ్రామ శివారులోని చెరువు సమీపంలో ఉన్న వ్యవసాయ బావిలో ఈత కొట్టేందుకు వెళ్లారు. వారు ఎంత సేపటికి ఇంటికి రావపోవడంతో చీకటి పడిన తర్వాత కుటుంబ సభ్యులు బావి వద్దకు వెళ్లి చూడగా బాలికలు శ్రీజ, చైత్రలు మృతి చెందినట్లు గుర్తించారు. వారిని వెంటనే బావి నుండి బయటకు తీసి పోలీసులకు సమాచారం అందించారు. కాగా ఈ సంఘటనపై కేసు నమోదు చేయనున్నట్లు ఎస్ఐ గిరిధర్‌రెడ్డి తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య

**ఖానాపురం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త**



ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యానిస్తే మెరుగైన విద్య అందుతుందని సర్పంచ్ దాసరి రమేష్ అన్నారు. శనివారం బడిబాట కార్యక్రమాన్ని సర్పంచ్, ప్రధానోపాధ్యాయులు కతినత కుమారస్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ బాల బాలికలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. అనంతరం సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం నిర్బంధ విద్యను ఉచితంగా అత్యంత ప్రతిభ గల ఉపాధ్యాయుల చేత అందిస్తుందని ఇట్టి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో సానుకూలంగా ఉంటుందని, విద్యార్థులకు బలవంతంగా నెట్టే విధానం ఉండదని అన్నారు. అందుకే విద్యార్థుల తల్లిదండ్రులందరూ ఉచిత నిర్బంధ విద్యను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీసీ చైర్మన్ బండారి స్వప్న, ఉపాధ్యాయులు నాయుడు, రామ్మోహన్ రావు, జాడి నరేష్ పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు



## పూలేను ఆదర్శంగా తీసుకోవాలి



**దుగ్గొండి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త**

మహాత్మజ్యోతిబాపూలేను ఆదర్శంగా తీసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ ఓదెల మల్లయ్య అన్నారు. మండలంలోని గిర్నిబావి గురుకుల పాఠశాలలో శనివారం జ్యోతిబాపూలే 199వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువు ఆయుదంగా మలుచుకోవాలన్నారు. చదువుకు పేదరికం అడ్డుకాదన్నారు. మూడనమ్మకాలను నమ్మి మోసపోవద్దన్నారు. అనంతరం విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. విద్యార్థులు వేశాదారణ చేసి పలువురిని ఆకట్టుకున్నారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సతీష్, ఉపాధ్యాయులు సమత తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాన్ని కాపాడుకోవాలి

**దుగ్గొండి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త**



అంగన్వాడీ కేంద్రాలను కాపాడుకోవాలని అంగన్వాడీ టీచర్ చల్ల అరుణ అన్నారు. మండలంలోని తొగర్రాయి గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో పోషక పదార్థలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాజాకూరగాయలు, ఎండిన కొబ్బరి, చిరుధాన్యాలు, బెల్లం, పుట్నా లు, శనిగలు, తీసుకోవాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు చిన్నపిల్లలను పంపే విధంగా ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు శిరీష, దీపిక, స్పందన, పావని, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్‌తో పంట దగ్ధం

**దుగ్గొండి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త**



మండలంలోని అడవిరంగాపురం శివారులోని గోపగాని తండాలో శనివారం అగ్నిప్రమాదం జరిగింది. రైతులు అజ్మీర రవికుమార్‌కు చెందిన సుమారు ఎకరంన్నర మొక్కజొన్న పంట విదునయత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా అగ్నికి ఆహుతైంది. పంట చేతికి వచ్చే సమయానికి ఈ ఘటన జరగడంతో భారీగా నష్టం వాటిల్లిందని రైతు విలపించాడు. విద్యుత్‌శాఖ అధికారులు, ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన వేడుకున్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

**నెక్కొండ, ఏప్రిల్ 11, ప్రభాతవార్త**

నెక్కొండ వాస్తవ్యులు లెక్కల వెంకట్ రెడ్డి ప్రథమ వర్ధింతి సందర్భంగా వారి చిత్ర పటానికి టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్‌లు పూలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, కార్యదర్శి కర్ర చెన్నారెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్ల పాపిరెడ్డి, డాక్టర్ సాంబయ్య, గంధం సుధాకర్, లెక్కల వాసుదేవ రెడ్డి, గరికపాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.


రెసోనెన్స్ ఫీటల్ మెడిసిన్ సెంటర్ హనుమాన్ టెంపుల్ ఎదురుగా
మచిలీ బజార్, పద్మాక్షి లైన్ హన్మకొండ,
సెల్:9052508529 మేము నియామకం చేస్తున్నాము
రిసెప్షన్ (ఫీమేల్), మార్కెటింగ్ (ఫీమేల్), నర్సింగ్,టైపిస్ట్ .(ఫీమేల్ )




# యువత వ్యసనాలకు బానిసలై భవిష్యత్ నాశనం చేసుకోవద్దు

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి సిరిశెట్టి సంకీర్త్**

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**భూపాలపల్లి టౌన్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:**

ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాల నివారణపై అవగాహన కల్పించేందుకు శనివారం జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌక్ నుండి డా బిఆర్ అంబేడ్కర్ సర్కిల్ వరకు భారీ ర్యాలీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ డ్రగ్స్ సమస్య సమాజానికి పెద్ద ముప్పుగా మారిందని పేర్కొన్నారు. ముఖ్యంగా యువత డ్రగ్స్‌కు బానిసలై తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్ బానిసల కోసం ప్రభుత్వం ప్రత్యేక డీఅడిక్షన్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నదని తెలిపారు. మన జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రిలో డీఅడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేయబడుతుందని వెల్లడించారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ప్రజా



పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న హెల్త్ వీక్‌లో ఆరో రోజు మాదకద్రవ్యాల నివారణపై ఈ ర్యాలీ నిర్వహించబడిందన్నారు. డ్రగ్స్ రవాణా, విక్రయం, వినియోగంపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. చదువుకున్న యువత చెడు అలవాట్లకు లోనవకుండా తమ జీవితాలను సవ్యంగా మలుచుకోవాలని సూచించారు. ఎవరైనా డ్రగ్స్ వినియోగిస్తున్నట్లు తెలిసినా వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. సమాజంలో డ్రగ్స్ నివారణలో యువత పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. ప్రభుత్వం డ్రగ్స్ నియంత్రణ కోసం ప్రత్యేకంగా "ఈగల్ టీం" ఏర్పాటు చేసిందని, ఎవరినీ ఉపేక్షి ంచబోమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ మాట్లాడుతూ డ్రగ్స్ నివారణకు పోలీసు శాఖ ద్వారా గ్రామ గ్రామాన అవగాహన కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుందని. జిల్లాలో గంజాయి రవాణా దారులు గంజాయి విక్రేతలపై కేసులు నమోదు చేయడం జరిగిందని అన్నారు. యువత డ్రగ్స్ పై అవగాహన లేకుండా సరదా కోసం తీసుకుంటూ కొద్దికొద్దిగా ఆ రొంపిలోకి దిగుతున్నారని వారికి అవగాహన వచ్చేసరికి జీవితాలు నాశనం చేసుకుంటున్నారని అన్నారు. జిల్లాలో డ్రగ్స్ నివారణకు పోలీస్ శాఖ తరపున పటిష్ట నిగా ఏర్పాటు చేయడం జరిగిందని ఎలాంటి సమాచారం ఉన్న ప్రజలు భాధ్యతగా పోలీసులకు అందజేయాలని ఎస్పీ స్పష్టం చేశారు. ప్రజల సహకారంతో డ్రగ్స్ రహిత సమాజం సాధ్యమవుతుందని అన్నారు. అనంతరం 2 కే రన్ లో విజేతలకు ప్రశంసా పత్రాలు అందచేశారు. ఈ ర్యాలీలో మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. మధుసూదన్, డ్రగ్ ఇన్స్పెక్టర్ పావని, మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు, విద్యార్థులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

## మహాత్ముని ఆశయ సాధనకై పాటుపడదాం

**కాటారం ఏఎంసీ చైర్‌పర్సన్ తిర్మలసమ్మయ్య**

కాటారం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త



సమ సమాజ స్థాపనతో పాటు మహిళా విద్యావ్యాప్తికై తన జీవితాన్ని త్యాగం చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే అందరికీ ఆదర్శప్రాయుడని కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ తిర్మల సమ్మయ్య అన్నారు. గురువారం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకుని ఏఎంసీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ తిరుమల మాట్లాడుతూ.. సమాజంలో వేళ్లానుకున్న అసమానతలను తొలగించడానికి, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పూలే దంపతులు చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. విద్య ద్వారానే సామాజిక మార్పు సాధ్యమని నమ్మి, అణగారిన వర్గాల కోసం వారు పడ్డ శ్రమ నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. నేటి యువత పూలే ఆశయాలను పుణికిపుచ్చుకుని సామాజిక అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు. ఏఎంసీ వైస్ చైర్మన్ బ్రహ్మారెడ్డి, డైరెక్టర్లు తిరుపతిరావు, పిలమరి రమేష్, రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు అంగోత్ సుగుణ, డీసీసీ జనరల్ సెక్రెటరీ కుంభ స్వప్న, అధికార ప్రతినిధి పంతకాని సమ్మయ్య, ప్రచార కమిటీ చైర్మన్ కుంభం రమేష్‌లతో పాటు నాయకులు రాజు, కుమార్, శేఖర్, మార్కెట్ కమిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శిగా 3వ సారి నియమితులైన కుంభం స్వప్నారెడ్డి సన్మానం

కాటారం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శిగా మూడవసారి నియమితులైన కుంభం స్వప్నారెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..తన నియమాకానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. తనపై విశ్వాసం ఉంచి ఈ పదవిని అందించిన ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుకి, టీపీసీసి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబుకి, డిసిసి అధ్యక్షులు బట్టు కరుణాకర్ కి అందరికీ ఆమె హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే కాలంలో ఏ ఎన్నిక జరిగినా కాంగ్రెస్ పార్టీ గెలుపు సాధించేందుకు అందరినీ కలుపుకొని, గెలుపు దిశగా పనిచేస్తానని కుంభం స్వప్నారెడ్డి స్పష్టం చేశారు. నాయకులు చీమల రాజు, కొట్టే ప్రభాకర్‌లు ఈ సందర్భంగా స్వప్నారెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో టీపీసీసి మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు ఆంగోతు సుగుణ, కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పంతకాని తిరుమల సమ్మయ్య, డిసిసి అధికార ప్రతినిధి పంతకాని సమ్మయ్య, గంగిరెడ్డి లచ్చిరెడ్డి, కుమార్ యాదవ్, మంత్రి మధు, కడారి విక్రమ్, గంట దేవదాస్, భూపెల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.



# మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**భూపాలపల్లి టౌన్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:**

బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించిబీసీ జేఏసీ చైర్మన్ పైడిపల్లి రమేష్ గారు మాట్లాడుతూ సమాజంలో విద్య కోసం, మహిళల కోసం పోరాటం చేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అన్నారు. ఈ కార్యక్రమ విశిష్ట అతిథి జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తాటికంటి రవికుమార్ మాట్లాడుతూ ఈ సమాజంలో బీసీల కోసం పోరాటం చేసిన గొప్ప నాయకుడు పూలే మార్గం లో బీసీల కోసం బీసీల హక్కుల కోసం బీసీ రిజర్వేషన్లు అమలు చేసే వరకు పోరాటం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమా నిర్వాహక అధ్యక్షులు కొత్తూరి



రవీందర్ మాట్లాడుతూ సామాజిక రాజకీయ సాంస్కృతిక మార్పు తీసుకువచ్చినటువంటి ఆధునిక విప్లవకారుడు ముదిరాజ్ ముద్దుబిడ్డ మహాత్మ జ్యోతిరావు పూలే 199 వ జయంతి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అంతేకాకుండా సమాజంలో అట్టడుగు వర్గాలు శూద్రులు మహిళల అభ్యున్నతి కోసం సత్యశోధక్ సమాజ్ అనే సంఘాన్ని ఏర్పాటు చేసి సమాజంలో విప్లవాత్మకమైనటువంటి మార్పు తీసుకొచ్చినటువంటి మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అదేవిధంగా పూలే రాసినటువంటి గులాంగిరి గ్రంథాన్ని ఈ జిల్లాలో ఉన్నటువంటి బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలు తప్పకుండా చదవాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిసి ఏసి ఎస్టీ జిల్లా నాయకులు దొంగల రాజేందర్ యాదవ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా కన్వీనర్ భీమనాధుని సత్యనారాయణ, ముత్యాల రవికుమార్ నాయి, గోపరాజు రాజు రజక, పెంట సదన్న యాదవ్, సర్వేశం, చిత్తారి రాజేష్, వంగపండ్ల రాజయ్య యాదవ్, బీసీ జిల్లా యూత్ అధ్యక్షులు మద్దెల విజయ్ గౌడ్, రాజయ్య, పెంజల రమేష్, లక్ష్మయ్య, గీసా సంపత్, వెయ్యిగండ్ల తిరుపతి నాయి మంద రమేష్ పుల్ల అశోక్ నద్దునూరి రాజ్ కుమార్ పర్లపల్లి వంశీ చిలుముల కృష్ణ కొయ్యాడరమేష్ మందపెల్లి హరీష్ తదితరులు పాల్గొన్నారు

## ఆంజనేయ స్వామి దేవాలయ నిర్మాణంలో

# బిఎమ్ఎస్ నాయకుడి వైఖరి నిరసిస్తూ ధర్నా చేపట్టిన కాలనీవాసులు

**భూపాలపల్లి టౌన్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:**

సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంకు ఎదురుగా కారల్ మార్క్స్ కాలనీలో గతంలో ఉన్న అభయ ఆంజనేయ స్వామి దేవాలయం పునర్నిర్మానానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు 50 లక్షల నిధులు కేటాయించి గుడి అభివృద్ధికి కేటాయించడం జరిగింది.. ఈ సందర్భంగా పనులు నిర్మాణం చేపడుతున్న క్రమంలో బిఎంఎస్ నాయకుడు అప్పని శ్రీనివాస్ గుడి అభివృద్ధి పనులకు అడ్డు తగిలి రోడ్డు పక్కనే ఉన్న సింగరేణి స్థలంలో గుడికి ఎలా కేటాయిస్తారని కొంతమందితో కలిసి సింగరేణి జిఎంకు లెటర్ ద్వారా నిర్మాణ పనులు అడ్డుకుంటున్నారని,, అదే బిఎంఎస్ నాయకుడు అంబేద్కర్ సెంటర్లో కోట్ల రూపాయల విలువచేసే సింగరేణి స్థలంలో తన ఆఫీసు నిర్మించుకున్నాడని పేద ప్రజల కోసం గుడి కడదామంటే పనులు జరగకుండా అడ్డుపడడం శోషనీయమన్నారు.. తను ఉంటున్న ఓటర్స్ కు తన కారు పోవడానికి రావడానికి సింగరేణి




గోడను తొలగించి గేట్ నిర్మాణం చేసుకున్నాడని గుడి కడితే తను ఏర్పాటు చేసుకున్న రహదారికి ఎక్కడ అడ్డు వస్తుందనే గుడి నిర్మాణ పనులను అడ్డుకుంటున్నారని కాలనీ వాసులు ఆరోపిస్తూ బి ఎం ఎస్ నాయకుడు ఇంటిముందు ధర్నా కార్యక్రమం కాలనీవాసులు, హనుమాన్ భక్తులు నిర్వహించారు.. వారు మాట్లాడుతూ ఇకనైనా తన వైఖరి మార్చుకోకపోతే ధర్నా కార్యక్రమం నిరంతరం కొనసాగిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు.. బిజెపి నాయకుడిగా ఉంటూ గుడి నిర్మాణ పనులను అడ్డుకోవడం సిగ్గుచేటు అని కాలనీవాసులు పేర్కొన్నారు.. గుడి నిర్మాణం పూర్తయ్యే వరకు ప్రతిరోజు నిరసన కార్యక్రమం చేపడతామని కాలనీవాసులు తెలిపారు ..ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు క్యాతరాజు సతీష్, కరాటే శ్రీనివాస్, జేరుపుల కిషోర్ నాయక్, అశోక్ రాకేష్ ముఖేష్ ,అభిలాష్ రాజు , లింగమూర్తి,పరమేశ్వరి బోడ పద్మ శారద పెద్ద ఎత్తున కాలనీ వాసులు పాల్గొన్నారు..

# రైతును రాజును చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**దేవరుప్పుల, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** రైతును రాజును చేయటమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని కొడకండ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల ఆండాలు అన్నారు. శనివారం దేవరుప్పుల మండలంలోని సీతారాంపురం గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యంకొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ రైతులు ఆర్థికంగా ఎదిగేందుకే ప్రభుత్వం చొరవచూపి దళారులవద్ద మోసపోకుండా ధాన్యంమద్దతు



ధరకు కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు తేమ లేకుండా కొనుగోలు కేంద్రాల వద్దకు ధాన్యం తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతుధరను పొందాలని ఆమె కోరారు. ప్రతీధాన్యపు గింజవిరి వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, వెంట వెంటనే చెల్లింపులు జరుగుతుందన్నారు. బయట దళారులు క్వింటాలకు నాలుగు వందల నుంచి 500 వరకు తక్కువ ధరలకు కొంటున్నారని వారికి అమ్మి నష్టపోవద్దని ఆమె సూచించారు. అవకాశాన్ని రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బస్వ ఎల్లేంద్ర, ఉప సర్పంచ్ కూరాకుల కుమార్, వార్డు సభ్యులు, మహిళా సంఘాల ప్రతినిధులు, అధికారులు సోమనారాయణ, బీఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి నాయకులు బస్వవెంకన్న, రెడ్డి రాజులరమేష్, వరికల రతన్, బస్వ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గంగదేవిపల్లిని సందర్శించిన చిన్నరామన్‌చర్ల పాలకవర్గం

**బచ్చన్నపేట, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో ఆదర్శ గ్రామంగా పేరొందిన గంగదేవిపల్లి గ్రామన్నీ గ్రామాభివృద్ధి పరంగా ఈ గ్రామం ప్రత్యేకత... ప్రజల భాగస్వామ్యం సుస్థిరంగా అభివృద్ధి సాధించిన ముఖ్య విశేషాల గురించి బచ్చన్నపేట మండలం చిన్నరామన్‌చర్ల గ్రామసర్పంచ్ ఎండి.ఆజం ఆధ్వర్యంలో నూతనపాలక వర్గం గంగదేవిపల్లి గ్రామాన్ని సందర్శించింది. ఈ గ్రామంలో అమలుచేస్తున్న విధానాలు కమిటీల పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆ గ్రామసర్పంచ్, ఉపసర్పంచ్, పంచాయతీ కార్యదర్శి అక్కడ ఏ విధంగా అమలు చేస్తున్న



విధానాలను క్లుప్తంగా వివరించారు. గ్రామంలో శుభ్రత, పారిశుధ్యం, తాగునీటి నిర్వహణ, విద్య, ఆరోగ్యంవంటి రంగాల్లో ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేశారు. ప్రతి కమిటీకి గ్రామప్రజలే సభ్యులుగా ఉండడం వల్ల నిర్ణయాల్లో పారదర్శకత పెరిగిందని, మద్యనిషేధం, పన్నుల వసూళ్లు, పాఠశాల హాజరు వంటి అంశాల్లో గ్రామం ఆదర్శంగా నిలిచింది. ఐతే కమిటీ వ్యవస్థ గంగదేవిపల్లి గ్రామంలో సుమారు 20కి పైగా కమిటీలు ఉన్నాయని, వాటిలో కొన్ని ఈవిధంగా ఉన్నాయి.. నీటి నిర్వహణ కమిటీ, పారిశుధ్య కమిటీ, విద్యా కమిటీ, ఆరోగ్య కమిటీ, మహిళా సంఘాల ఈ కమిటీలు గ్రామ సమస్యలను త్వరగా గుర్తించి, స్థానికంగా పరిష్కారాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఐతే గ్రామ సందర్శన వివరాలు చిన్నరామన్‌చర్ల నూతన పాలకవర్గం ఈ గ్రామాన్ని సందర్శించి, అక్కడ అమలు చేస్తున్న అభివృద్ధి నమూనాను అధ్యయనం చెయ్యడం జరుగుతుందని తెలిపారు.

# ఘనంగా జ్యోతిరావుపూలే సావిత్రిబాయి విగ్రహాల ఆవిష్కరణ

**నర్మెట, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** మహనీయులు, మార్గదర్శకుల ఆశయాలను నెరవేర్చడం యువత కర్తవ్యం అని రాష్ట్ర బీసీ మహిళా కమిషన్ సభ్యురాలు రంగు బాలలక్ష్మీ శ్రీనివాస్ అన్నారు. నర్మెట మండల కేంద్రంలో కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే విగ్రహాలను శనివారం ఆవిష్కరించి మాట్లాడారు. సామాజిక విప్లవమూర్తుల స్మరణ విగ్రహాల ప్రతిష్ఠాపన స్మారకం మాత్రమేకాదని అణగారిన వర్గాల ఆత్మగౌరవానికి విద్యా విప్లవానికి చిహ్నామన్నారు. సత్యశోధక సమాజ స్థాపించి బహుజనుల హక్కుల కోసం తన జీవితాన్ని అంకితంచేసిన మహాత్ముడు అని కొనియాడారు. కార్యక్రమంలో సర్పంచ్ గోపగోని శ్రీధర్‌గౌడ్,



విగ్రహ ప్రతిష్ఠాపన కమిటీ గౌరవాధ్యక్షులు న్యాయవాది రెడ్డి పోయిన రాజు, అధ్యక్షులు గద్దం మల్లేష్, సభ్యులు ఖాతా పవన్ కళ్యాణ్, ఏనుగుల వేలంగిని, మాజీ ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, ఉపసర్పంచ్ కొలెపాక స్వామి, ఐలెన్ శ్రీకాంత్ రెడ్డి, కందులదాసు, మేక సతీష్, ఏనుగుల రాజు, కొంపల్లి సురేష్, గద్దం సురేష్, ఎలబోయిన నరేష్, పస్నీర్ అరవింద్, కొండేటి బాలస్వామి, పులి మధు, గద్దం మల్లయ్య, కులపాక సురేష్, అంబేద్కర్ యూత్ అధ్యక్షులు గద్దం క్రాంతి, జగ్జీవన్ రామ్ యూత్ అధ్యక్షులు బండ విజయ్, ఆవిడపు గీత, అజయ్, పొన్నం బాలకృష్ణ, ఎంఈఓ మడిపల్లి ఐలయ్య, హెచ్ఎం నీలంవేణు, సిరిగిరి నరసయ్య, ఫరీదుల లింగరాజు, కొంపెల్లి అంబేద్కర్, కొలెపాక సూర్యకృష్ణ, కొలెపాక రామకృష్ణ, గద్దం భగత్, సన్నీ గుండె రాజు, కొలపాక సుధాకర్, కొలపాక యాదగిరి, సామాజిక కార్యకర్తలు పూలే అభిమానులు పాల్గొన్నారు.

--

# ఘనంగా జ్యోతిరావుపూలే జయంతి వేడుకలు

**రఘునాథపల్లి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** రఘునాథపల్లి మండలకేంద్రంలో స్థానిక అంబేద్కర్ విగ్రహంవద్ద ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి ఆరూరి దయాకర్ మాదిగ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావుపూలే జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వీహెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి కుమార్, ఎంఎస్‌పీ జిల్లా ప్రధాన కార్యదర్శి జెరిపోతుల సుధాకర్ మాదిగ, జిల్లా నాయకులు బానోతు బిక్షపతి నాయక్ పాల్గొని జ్యోతిరావు పూలె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అజ్ఞానాంధకారాన్ని విద్యా వెలుగులతో తొలగించిన మహనీయుడు సమానత్వంకోసం తన జీవితాన్ని అంకితం చేసిన



యుగప్రవక్త మహాత్మ జ్యోతిరావు పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దర్శనాల రవి మాదిగ, మచ్చ అబ్బయ్య మాదిగ, దళిత గిరిజన మండల నాయకులు కేతావత్ హర్యానాయక్, ఆరూరి శ్రీనివాస్, భూక్యా శ్రీను నాయక్, గుగులోత్ మోతీలాల్, గాదరి అశోక్, ఇస్లావత్ జాను నాయక్, నేతవత్ బంషి నాయక్, బద్రునాయక్, భూక్యా గణేష్‌తదితరులు పాల్గొన్నారు.

## వాహనం బోల్తా :ఒకరికి తీవ్ర గాయాలు



**చెన్నారావుపేట, ఏప్రిల్ 11, ప్రభాతవార్త** ద్విచక్ర వాహనం బోల్తాపడి ఒకరికి తీవ్రగాయాలైన సంఘటన మండలంలో శనివారం నెలకొంది. స్థానికుల కథనం మేరకు ములుగు జిల్లా పస్రా గ్రామానికి చెందిన బానోతు కిషోర్ తన మామ ఇంటికి ద్విచక్ర వాహనం నుండి బయల్దేరాడన్నారు. జల్లి, ఖాదర్‌పేట గ్రామ సమీపంలో ప్రధాన రహదారిపై వాహనం అదుపు తప్పి పొలాల్లోకి దూసుకెళ్లిందన్నారు. వెంటనే స్థానికులు గమనించి 108 నెంబర్‌కు సమాచారం ఇచ్చారన్నారు. ఈ ప్రమాదంలో కిషోర్‌కు తీవ్ర గాయాలు అయ్యాయన్నారు. కాగా ఖానాపురం మండలానికి అంబులెన్స్ వాహనం వెంటనే ఘటన స్థలానికి చేరుకొని బాధితున్ని నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అలాగే పైలెట్ ఊరుగొండ రాజు, టెక్నిషియన్ కొత్తూరి సదానందంలు ప్రథమ చికిత్స అందించారు.

## లింగగిరిలో చలివేంద్రం ఏర్పాటు





**చెన్నారావుపేట, ఏప్రిల్ 11, ప్రభాతవార్త** మండలంలోని లింగగిరి గ్రామంలో శనివారం గ్రామ సర్పంచ్ మెడబోయిన రజిత- కుమార్ చలివేంద్రాన్ని ప్రారంభించారు. వేసవికాలన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు చల్లటి నీటిని అందించాలనే ఉద్దేశంతో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సర్పంచ్ ప్రారంభించి మాట్లాడారు. ఇట్టి త్రాగునీటిని ప్రజలంతా వినియోగించుకోవాలన్నారు. అలాగే గ్రామంలో దోమల బెడద ఎక్కువగ ఉన్నందున సర్పంచ్ ఆధ్వర్యంలో రాత్రి దోమ నివారణ కోసం ఫాగింగ్ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సప్పిడి ప్రియాంక నరేష్, పంచాయతీ కార్యదర్శి శ్యామ్ ప్రసాద్, వార్డు సభ్యులు, స్థానికులు కాగితోజు హైమ శ్రీను, పెరుమాండ్ల సునిత సారంగం, ప్రభాకర్, మల్లం సాగర్, ఎల్లమ్మ, యాకయ్య, మాదాసి నర్సింహులు, కవిత రమేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో మహాత్మజ్యోతిరావుపూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాల్లర్పించారు.

## ఘనంగా జ్యోతిరావుపూలే జయంతి వేడుకలు



**దేవరుప్పుల, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** దేవరుప్పుల మండలకేంద్రంతోపాటు మండలంలోని పలుగ్రామాలలో మహాత్మ జ్యోతిరావుపూలే జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. శ్రీసాయి ప్రశాంతి విద్యానికేతన్ లో శనివారం మహాత్మ జ్యోతిరావుపూలే జయంతి కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్ తోటకూరి పాండు కృష్ణ పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ పాండు కృష్ణ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే సమాజానికి చేసిన సమాజసేవ గురించి కొనియాడారు. పూలే కుల వివక్ష నిర్మూలనకు చేసిన కృషిని గుర్తు చేశారు. వితంతు వివాహాలు ప్రోత్సాహం గురించి, ఆడపిల్లల విద్య ప్రోత్సాహం గురించి సమాజంలో అందరూ సమానం అనే విషయం గురించి, ఆయన స్థాపించిన సత్యశోధక్ అనే సంస్థ గురించి అనేక విషయాలను వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండల తహసిల్ కార్యాలయంలో ఆర్ఐ రాజు జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

# అమ్మ మాటే ఆరోగ్య తెలంగాణకు బాట ; మంత్రి సీతక్క

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త, ఏప్రిల్ 10





అమ్మ మాట అంగన్వాడీ బాట"తోనే ఆరోగ్యవంతమైన తెలంగాణ సాధ్యమని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. జంక్ ఫుడ్‌కు స్వస్తి చెప్పి ఇంటి వంటకే ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. శనివారం ములుగు జిల్లా కేంద్రంలోని "ఐ లవ్ ములుగు" వద్ద పోషణ్ పక్వాడ అవగాహన ర్యాలీని మంత్రి ప్రారంభించారు. అనంతరం కలెక్టరేట్, పాత బస్టాండ్‌లో చలివేంద్రాలు ప్రారంభించి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఏప్రిల్ 9 నుంచి 23 వరకు రాష్ట్రవ్యాప్తంగా పోషకాహార అవగాహన కార్యక్రమాలు జరుగు తున్నాయని, గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యం కోసం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు తీసు కుంటున్నామని చెప్పారు. జంక్ ఫుడ్ పిల్లలకు హానికరమని, తల్లులు ఇంటి ఆహారాన్నే అందించాలని సూచించారు. చిన్నారులకు మొబైల్ వినియోగం తగ్గించాలని, ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజలు జాగ్రత్తలు పాటించాలని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,పాల్గొన్నారు.

# త్యాగం,సేవే కాంగ్రెస్ సిద్ధాంతం

**టీపీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్.**

**తప్పుడు ఆరోపణలకు కఠిన చర్యలు.**

**మంత్రి సీతక్క హెచ్చరిక.**





**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,ఏప్రిల్ 11:** ములుగు జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతన సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం శనివారం జిల్లా కేంద్రంలోని లీలా గార్డెన్లో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు.కార్యక్రమానికి ముందు గట్టమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, భారీ ర్యాలీతో సభా స్థలానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క, ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, గొల్లపల్లి రాజేంద్ర గౌడ్ తదితరులు పాల్గొన్నారు.త్యాగానికి ప్రతీక కాంగ్రెస్.మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చారిత్రాత్మక సంస్థ అని, త్యాగం, సేవే పార్టీ లక్షణాలని పేర్కొన్నారు. కార్యకర్తల కృషితోనే తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని అన్నారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ముందుకు సాగుతోందని తెలిపారు.మంత్రి సీతక్క ఘాటు వ్యాఖ్యలు. మంత్రి సీతక్క మాట్లాడుతూ పార్టీకి పనిచేసిన వారికే గుర్తింపు ఉంటుందని స్పష్టం చేశారు. తప్పుడు ఆరోపణలు చేస్తే సహించబోమని, అవసరమైతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. "తప్పుడు మాటలు మాట్లాడితే చెప్పు తెగుద్ది" అంటూ ఘాటుగా స్పందించారు. అంగన్‌వాడీ ఫోన్ల కొనుగోలులో అవినీతి ఆరోపణలను ఖండిస్తూ, కేంద్ర మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా టెండర్ ప్రక్రియ నిర్వహించామని తెలిపారు. సంక్షేమ పథకాలపై ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని విమర్శించారు.కార్యకర్తలకు పిలుపు..కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తప్పుడు ప్రచారాన్ని దీటుగా తిప్పికొట్టి పార్టీ ప్రతిష్టను కాపాడాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి

**కౌన్సిలర్ దుబాసి వెంకటస్వామి**

**పరకాల ఏప్రిల్ 11 (ప్రభాత వార్త )** తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి నాణ్యమైన విద్యను పొందాలని ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాలని పరకాల పురపాలక సంఘం ఒకటవ వార్డు కౌన్సిలర్ దుబాసి వెంకటస్వామి, మండల విద్యాధికారి రమాదేవి పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో భాగంగా పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఉపాధ్యాయులతో కలిసి కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ వెంకటస్వామి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మంచి ప్రతిభ కలిగిన, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉంటారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు,మధ్యాహ్న భోజనం, యూనిఫాం ప్రభుత్వం అందిస్తోందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. అనంతరం ఎంఈఓ రమాదేవి మాట్లాడుతూ ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు ఉన్నాయని, శిక్షణ పొందిన ఉపాధ్యాయులతో బోధన అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉచిత పాఠ్య, నోటు పుస్తకాలు, రెండు జతల బట్టలు ఇవ్వడంతో పాటు అల్పాహారం, రాగిజావ, సన్నబియ్యంతో కూడిన మధ్యాహ్నభోజనం ఉంటుందన్నారు. దీనితో పాటు స్కాలర్‌షిప్ అవకాశం కూడా ఉంటుందని వివరించారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లోనే చేర్పించాలని విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొంది తొలిసారిగా వచ్చిన సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో ఏపీపీసి చైర్మన్ వాజీదా బేగం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# ములుగు వార్త

## ఘనంగా మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలు

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త, ఏప్రిల్ 11,





మహాత్మా జ్యోతిబా పూలే 200వ జయంతి సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన ఉత్సవాల్లో భాగంగా ములుగు జిల్లా సంక్షేమ భవనంలో శనివారం వేడుకలు ఘనంగా నిర్వహించారు.జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పూలే గారి సేవలను స్మరించారు. స్త్రీ విద్య ప్రాధాన్యత, కులవివక్ష నిర్మూలన, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషిని కొని యాడారు. "సత్యశోధక ఉద్యమం" ద్వారా సమాజంలో మార్పు తీసుకు వచ్చిన మహనీయుడిగా ఆయనను గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో అధికారులు, బీసీ వెల్ఫేర్ శాఖ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైద్యుల సూచనలతోనే మందుల వాడకం

**గోపాలరావు,జిల్లా వైద్యాధికారి.**

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,ఏప్రిల్ 11:** మోతాదు ప్రకారం, డాక్టర్ సూచనలతోనే ఔషధాలు వినియోగించాలని డ్రగ్ ఇన్‌స్పెక్టర్ కోమల్ల దేవేందర్ రెడ్డి సూచించారు. ఇష్టానుసారంగా మందుల వాడకం ఆరోగ్యానికి హానికరమని హెచ్చరించారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా హెల్త్ వీక్ సందర్భంగా తెలంగాణ ఔషధ నియంత్రణ శాఖ, టీజీఎన్ఏబీ ఆధ్వర్యంలో ములుగులో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జీజీహెచ్ నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి, అనంతరం సమావేశంలో యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ పై వివరించారు.డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా యాంటీబయోటిక్స్ వాడకూడదని, నకిలీ మందులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మందుల ప్యాకింగ్‌పై ఉన్న క్యూఆర్ కోడ్‌లను స్కాన్ చేసి నాణ్యతను తనిఖీ చేయాలని చెప్పారు.మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై కూడా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు, ఫార్మసిస్టులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**ఏ డి ఈ సుందర్ కుమార్.**



**చిట్యాల ఏప్రిల్ 11 ప్రభాతవార్త:** మండలంలోని గిద్దె ముత్తారం సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న విద్యుత్తు లైన్లను ఆదివారం మరమ్మతులు చేయడం జరుగుతుందని ఏడిఈ సుందర్ కుమార్ తెలిపారు. సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు మధ్యాహ్నం 2:00 గంటల నుండి సాయంత్రం 5:00గంటల వరకు విద్యుత్ సరఫరాలను నిలిపివేయడం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయ, గృహ, వాణిజ్య, ఇతర వినియోగదారులు గమనించి, విద్యుత్ శాఖకు సహకరించాలని ఏడిఈ సుందర్ కుమార్ కోరారు.

# మహాత్మ జ్యోతిరావు పులే జయంతి వేడుకలు

**మంగపేట ఏప్రిల్ 11, ప్రభాతవార్త.**

తెలంగాణ అంబేద్కర్ సంఘం మంగపేట మండలం కమిటీ ఆధ్వర్యంలో సామాజిక విప్లవ పితామహుడు మహాత్మ జ్యోతిరావు పులే 199వ జయంతి తెలంగాణ అంబేద్కర్ సంఘం మంగపేట మండల అధ్యక్షులు యెంపెల్లి వీరస్వామి ఆధ్వర్యంలో దళిత, బడుగు, బలహీన వర్గాల విద్యా ప్రధాత జ్యోతిరావు పూలె జయంతి కార్యక్రమాన్ని మంగపేట మండల కేంద్రం అంబేద్కర్ సెంటర్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన అంబేద్కర్ సంఘం మంగపేట మండల వ్యవస్థాపకులు పగిడిపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కోట్లాది మంది సామాన్యుల జీవితాల్లో ఆత్మగౌరవ దీపాన్ని వెలిగించిన అసలైన చరిత్రకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని కొనియాడారు. పూలే ఆలోచనలు తర్వాత కాలంలో డా. బి. ఆర్. అంబేద్కర్ కు స్ఫూర్తి ని నింపాయని, అంబేద్కర్ గారు తన గురువుగా పూలే ను స్వీకరించారని, నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ కు, విద్యా హక్కు కు పునాది వేసిన జ్యోతిరావు పూలే మహనీయుని ప్రస్థానం అద్వితీయం. సమాజ మార్పుకు విద్యే మూలమణి నమ్మిన పూలే బాలికల కోసం పాఠశాల ను స్థాపించి, తన భార్య సావిత్రి బాయి పూలే ను విద్యా వంతురాలిని చేసి, మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయ రాలుగా చేసిన ఘనత జ్యోతిరావు పూలేది. మతం పేరుతో సాగుతున్న దోపిడీని అరికట్టెందుకు సత్యశోదక్



సమాజం స్థాపించి ప్రాథ్యామ్నాయ సాంస్కృతి కీ మార్గం చూపెట్టాడు అని, జ్యోతిరావు పూలే, మార్గన్ని, ఆశయాలను కొనసాగించాలని పగిడిపల్లి వెంకటేశ్వర్లు తెలియజేశాడు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం మంగపేట మండల ప్రధాన కార్యదర్శి బోడ రామచంద్రయ్య, మండల నాయకులు, గుళ్లగట్టు విజయరావు, ఎల్ పి రవి, దాసరి ఎల్లయ్య, గాజర్ల రాజు, కమలాపురం గ్రామ అధ్యక్షులు దాసరి బుజ్జి, ఎం ఆర్ పి ఎస్ నాయకులు యెంపెల్లి మల్లేష్, బీసీ నాయకులు లక్ష్మన్, ధర్మారపు సాయిలు, ధర్మారాపు యామిని తదితరులు హాజరయ్యారు.

## మల్లంపల్లి మండలంలో సమగ్ర భవనంలోనే ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేయాలి

**జనతా పార్టీ మల్లంపల్లి మండల అధ్యక్షుడు**

**బైకాని మహేందర్ యాదవ్.**

**మల్లంపల్లి, ప్రభాతవార్త:** ములుగు జిల్లా మల్లంపల్లి మండలంలో నూతనంగా ఏర్పడిన మండలానికి సంబంధించిన అన్ని ప్రభుత్వ శాఖల కార్యాలయాలను ఒకే సమగ్ర (ఇంటిగ్రేటెడ్) భవనంలో ఏర్పాటు చేయాలని భారతీయ జనతా పార్టీ మల్లంపల్లి మండల అధ్యక్షుడు బైకాని మహేందర్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సులభమైన మరియు సమర్థవంతమైన పరిపాలన అందించాలంటే అన్ని కార్యాలయాలు ఒకే ప్రాంగణంలో ఉండటం అత్యవసరమని తెలిపారు. ప్రస్తుతం చిన్నపాటి పనుల కోసం కూడా ప్రజలు వివిధ ప్రాంతా లకు తిరగాల్సి వస్తోందని, దీనివల్ల సమయం వృధా మరియు ఆర్థిక వ్యయం పెరుగు తోందని ఆయన పేర్కొన్నారు. ఇంటిగ్రేటెడ్ భవనం ఏర్పాటుతో ప్రజలకు వేగవంతమైన సేవలు అందించడమే కాకుండా, అధికారుల మధ్య సమన్వయం కూడా మెరుగు పడుతుందని ఆయన అన్నారు. మల్లంపల్లి మండల సమగ్ర అభివృద్ధికి ఇది కీలకమని, ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.



## కాంగ్రెస్ నాయకుడు మృతి, పార్టీకి తీరని లోటు

**కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్**

**గోవిందరావుపేట ప్రభాతవార్త** మండలంలోని గాంధీనగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కొంపెల్లి మల్లయ్య గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం నాడు దశదిన కర్మలకు జిల్లా అధ్యక్షుడు హజరై చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ పార్టీ నాయకుడు మల్లయ్య మృతి చెందడం పార్టీకి తీరని లోటు అని అన్నారు. వారి కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని జిల్లా అధ్యక్షులు భరోసా ఇచ్చారు. అలాగే తదనంతరం లక్ష్మీ పూరం గ్రామానికి చెందిన గాందర్ల రాజేష్ ముఖ్యమంత్రి సహాయ



నిధి కింద 23000 వేళ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పాలడగు వెంకటకృష్ణ, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షుడు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు దాసరి సుధాకర్, జిల్లా బిసి సెల్ వైస్ ప్రెసిడెంట్ పులిగుజ్జ వెంకన్న, జిల్లా అధికార ప్రతినిధి జట్టి సోమయ్య, గాంధీనగర్ గ్రామస్థులు భానోత్ వెంకన్న, బాలు, పాల్గొన్నారు.

## కేటీఆర్‌ని కలిసిన ఎంజీఎం ఉద్యోగ సంఘాల నాయకులు

**ఏప్రిల్ 11, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :** మాజీ మంత్రివర్యులు కేటీఆర్ ని ఎంజీఎం ఉద్యోగ సంఘాల నాయకులు శనివారం రోజున కలిశారు. ఇటీవల ఎంజీఎం లో ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన పని చేస్తున్న 12 మంది ల్యాబ్ టెక్నీషియన్ ఉద్యోగుల తొలగింపు నేపథ్యంలో ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ తో కలిసి హైదరాబాద్ లో వారి నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘం బాధ్యులు సతీష్ కేటీఆర్ దృష్టికి పలు విషయాలు తీసుకెళ్లారు. 24 యేండ్లుగా ఎంజీఎం లో పని చేస్తున్న 12 మంది ల్యాబ్ టెక్నీషియన్లను ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా తొలగించారని తెలిపారు. కేవలం నలుగురు ప్రభుత్వ ఉద్యోగులు వచ్చారని అత్యవసర సేవల్లో పని చేస్తున్న ఉద్యోగులను తొలగించారని, సంబంధం లేని జీవో ల పేరుతో ఉద్యోగుల తొలగింపు అన్యాయమని వివరించారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు అండగా ఉంటా : కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చి విస్మరించిందని కేటీఆర్ అన్నారు. ఎంజీఎం లో పని చేస్తున్న ల్యాబ్ టెక్నీషియన్ల తొలగింపు ఈ ప్రభుత్వ మోసపూరిత తనానికి నిదర్శనం అన్నారు. తొలగించిన ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు అండగా ఉంటా అని హామీ ఇచ్చారు. పార్టీ, వినయన్న ఉద్యోగుల తరపున సమస్య పరిష్కారం



అయ్యే వరకు పోరాడుతామని తెలిపారు. వరంగల్ లో సెంట్రలైజ్డ్ క్రూ డిపో ఏర్పాటు చేసేలా చొరవ చూపాలి అని కేటీఆర్ కు దాస్యం వినయ భాస్కర్ విజ్ఞప్తి చేశారు. రైల్వే జోన్ ల పునర్విభజన లో భాగంగా.. సౌత్ కోస్టల్ పరిధి లోకి వెళ్తున్న గుణదల లోకో పైలెట్, ట్రైన్ మేనేజర్ ల డిపోను మూసి వేసి.. వరంగల్ లో సెంట్రలైజ్డ్ క్రూ లాబీ ని ఏర్పాటు చేయాలని మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ డిమాండ్ చేశారు.. ఈ మేరకు శనివారం హైదరాబాద్ లో బీ ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను కలిసి సమస్య ను వివరించారు... గుణదల డిపో కొనసాగింపు వివాదం ముదురుతున్న నేపథ్యంలో.. దానిని తక్షణమే మూసి వేయాలన్నారు.. ఈ మేరకు వరంగల్ లో సెంట్రలైజ్డ్ క్రూ డిపోను ఏర్పాటు చేయించే విధంగా కేంద్రం పై ఒత్తిడి తేవాల్సింది గా విజ్ఞప్తి చేశారు.. అలాగే గుణదల లోకో పైలెట్ లు, ట్రైన్ మేనేజర్ లకు ఇబ్బంది కలగకుండా.. వారిని విజయవాడ డివిజన్ లో కలపాలని, అప్పుడు ఇద్దరికీ న్యాయం చేసినట్టు ఉంటుంది అని వివరించారు. ఈ విషయంపై సానుకూలంగా స్పందించిన కేటీఆర్ త్వరలోనే రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ని కలిసి, సమస్యను పరిష్కరించేలా చూస్తానని హామీ ఇచ్చారు.

# ఏటూర్‌నాగారం వార్త

## యువత మాదకద్రవ్య వినియోగంపై అవగాహన ర్యాలీ

**ప్రభాతవార్త ఏటూర్ నాగారం ఏప్రిల్ 11:**




ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా తెలంగాణ ఔషధ నియంత్రణ శాఖ ఆధ్వర్యంలో యువత మత్తు పదార్థాల వినియోగంపై ములుగు జిల్లా కేంద్రంలో నిర్వహించే అవగాహన ర్యాలీకి స్థానిక కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ర్యాలీ హించి జిల్లా కేంద్రానికి తరలి వెళ్లారు ,ఈ కార్యక్రమంలో ఎండి అజ్మత్ ఖాన్ , గందె శివ శంకర్, లక్ష్మణ్ దేవ్ , బాబురావు ,పళ్ళ కిరణ్ కుమార్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కమలాపురం పాఠశాలకు జూమ్ పరికరాలు అందజేత.



**మంగపేట ఏప్రిల్11, ప్రభాతవార్త.** జెడ్పి హెచ్ ఎస్ కమలాపురం పాఠశాల కు 50 వేల విలువైన జూమ్ సమావేశ పరికరాలు స్వచ్ఛంద సంస్థ అందచేసింది. ఈ కార్యక్రమం లో ట్రాన్స్ ఫార్మ్ సంస్థ ప్రతినిధి రమేష్ మాట్లాడుతూ విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి విద్యా బోధన చేయడానికి ఈ పరికరాలు ఉపయోగ పాడుతాయాని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠశాల లో దాతల సహకారం తో ఒకొక్క సౌకర్యం కల్పించి అన్నీ హంగులు కల పాఠశాల గా తీర్చి దిద్దటమే లక్షంగా పని చేస్తున్నామని అందుకు ట్రాన్స్ ఫార్మ్ సంస్థ కూడా తన వంతు సహకారం గా పరికరాలు ఇవ్వడం సంతోషం అని ట్రాన్స్ఫర్మసంస్థ కు వారి ప్రతినిధి రమేష్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో హెచ్ఎం గడ్డి శ్రీనివాస్ ట్రాన్స్ఫర్మ సంస్థ ప్రతనిది రమేష్ ఉపాధ్యాయులు నర్సింగరావు రాజేశ్వర్ రావు నాగమ్మ బులక్ష్మి మోలాలి రమేష్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్చాలి

**భీమదేవరపల్లి: ఏప్రిల్ 11(ప్రభాత వార్త)** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం లోని మాణిక్యపూర్ బీసీ కాలనీ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యా యులు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్య క్రమాన్ని గ్రామములో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఇంటింటికి వెళ్లి విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి బడీడు పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాలని కోరారు. ప్రభుత్వ బడిలో నాణ్యమైన విద్య ,పౌష్టి కాహార మధ్యాహ్న భోజనం ఉన్నత చదువు గల ఉపాధ్యాయులు ఉన్నారని తెలియజేశారు. ప్రైవేట్ పాఠశాలలకు పంపకుండా ప్రభుత్వ బడికే పంపితే ప్రభుత్వమే అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రజినీ దేవి, ఉపాధ్యా యులు అనిత, అంగన్వాడీ టీచర్ నిర్మల, ఆయా స్పందన, ఏపిపిసి చైర్మన్ లావణ్య ,మధ్యాహ్న భోజన నిర్వాహకులు సరోజ, సుజాత ,స్కావెంజర్ వనిత తదితరులు పాల్గొన్నారు.



## రీజినల్ మేనేజర్ కార్యాలయంలో ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి

ఏప్రిల్ 11, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:ఆర్టీసీ వరంగల్ రీజినల్ కార్యాలయంలో శనివారం జ్యోతిరావు పూలే జయంతి ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రీజినల్ మేనేజర్ ఎస్. భవాని ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే గొప్ప సంఘసంస్కర్త అని, వెనుకబడిన అట్టడుగు వర్గాల ప్రజల్లో వెలుగు నింపిన సామాజిక తత్వవేత్త అని అన్నారు. విద్యతోనే సామాజిక అభివృద్ధి సాధ్యమని ఆయన చూపిన బాటలోనే అందరూ నడవాలని, కులమతాలకు వ్యతిరేకంగా సమానత్వం కోసం పోరాడిన ఆయన కృషిని మరువలేని దని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ ( ఆపరేషన్ ) కేశరాజు



భానుకిరణ్, అసిస్టెంట్ మేనేజర్ భవాని, పి ఓ సెక్షన్ అసిస్టెంట్ మేనేజర్ పి వీరన్న, ఏవో ఆఫీస్ సూపర్నెంట్ సురేందర్, కె. ఎల్లయ్య, బీసీ సంఘం నాయకులు ఎం. సాంబయ్య, ఎమ్మెస్ రావు, బండారు శ్రీనివాస్, ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు కొత్త నాగయ్య, గూడెల్లి దేవేందర్, బట్టు స్వామి, మరియు పిఓ సెక్షన్ సిబ్బంది, ఏవో సెక్షన్ సిబ్బంది, ఆర్ఎం ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అడ్మిషన్లు ఇప్పిస్తామని చెప్పి విద్యార్థిని విద్యార్థులను మోసం చేసిన నిందితురాలి అరెస్ట్

హనుమకొండ సిఐ మచ్చ శివకుమార్

ఏప్రిల్ 11, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:ప్రముఖ బీటెక్ కాలేజీలో అడ్మిషన్లు ఇప్పిస్తానని చెప్పి నిందితురాలు కటకం స్వర్ణ, ప్రముఖ కాలేజీలలో బీటెక్ లో అడ్మిషన్ కోసం వచ్చిన విద్యార్థిని విద్యార్థులు సుమారు 12 మంది వద్ద నుండి బీటెక్ లో అడ్మిషన్ మరియు ఒక సంవత్సరం కాలేజ్ ఫీజు కోసం వారి వద్ద మొత్తం ఫీజు రూపంలో డబ్బులు తీసుకొని అందులో అడ్మిషన్ ఫీజు కింద కొన్ని డబ్బులు మాత్రమే కాలేజ్ లో వారికి అడ్మిషన్ కోసం చెల్లించి, వారికి అడ్మిషన్ ఇప్పించి మిగితా కాలేజ్ ఫీజు ను స్టూడెంట్స్ యొక్క పేరెంట్స్ చెల్లిస్తారు అని చెప్పి, కాలేజ్ లో ఫీజు కట్టకుండా స్టూడెంట్స్ వద్ద నుండి డబ్బులను సుమారు 14,81,000/ తన సొంతానికి వాడుకున్నదని, విషయం తెలుసుకున్న విద్యార్థిని, విద్యార్థులు మోసం పోయామని తెలిసి హనంకొండ పోలీస్ స్టేషన్ నందు నిందితురాలి పై ఫిర్యాదు చేసి దరఖాస్తు ఇవ్వగా యస్.ఐ కె .సతీష్ శుక్రవారం అరెస్టు చేసి కోర్టులో హాజరు




పరచగా కోర్టు రిమాండ్ చేసి నిందితురాలని నర్సంపేట సబ్ జైలు కు తరలించడమైనది. నిందితురాలి వివరాలు :కటకం స్వర్ణ రాణి వైఫ్ ఆఫ్ నాని రావు, వయస్సు: 39 సంవత్సరాలు, కులం: మున్నూరుకాపు, ఉద్యోగం: ప్రైవేట్ ఉద్యోగం, 17879, శాంతి హైట్స్, నంది హిల్స్, హన్మకొండ, ప్రస్తుతం ఉండేది: తేజోమయి అపార్ట్మెంట్, దీనదయాళ్ నగర్ కాలనీ, హనమకొండ. నిందితురాలని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన ఎస్ఐ కె. సతీష్ మరియు క్రైమ్ పార్టీ రావుఫ్. డబ్ల్యూ పిసి జ్యోతి, మరియు మాధురి, రైటర్ బి. సతీష్ ను ఇన్స్పెక్టర్ మచ్చ శివకుమార్ అభినందించినారు

## పల్లె వెలుగు బస్సులకు ఎక్స్‌ప్రెస్ బోర్డు

పల్లెకు పోతే ఆర్డినరీ పట్నం పోతే ఎక్స్ ప్రెస్

( పరకాల ప్రభాత వార్త )

తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ ప్రతీకగా భావించే బతుకమ్మ పండుగలా పల్లె వెలుగు బస్సులు కూడా ప్రజలకు సేవ చేయాల్సినవి. అయితే పరకాల, భూపాలపల్లి ఆర్టీసీ డిపోల్లో పల్లె వెలుగు బస్సుల నిర్వహణపై పలు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.పల్లెకు వెళ్లే సమయంలో ఆర్డినరీగా నడిచే బస్సులు, పట్టణాలకు వెళ్లే సమయంలో ఎక్స్ప్రెస్ బస్సులుగా మార్చి అధిక చార్జీలు వసూలు చేస్తున్నారని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. పల్లె వెలుగు బస్సులు ఆర్డినరీగా హుజురాబాద్, ఆంబాల రూట్లో నడుస్తున్నాయి . అదే బస్సులు తిరిగి పరకాల చేరిన తర్వాత హన్మకొండ కు వెళ్తూ ఎక్స్ప్రెస్‌గా మారి అధిక చార్జీలు వసూలు చేస్తున్నారని పేర్కొంటున్నారు.ఈ విషయంపై ప్రయాణికులు ప్రశ్నిస్తే డ్రైవర్, కండక్టర్లు"డిపో మేనేజర్ ఆదేశాలు" అంటూ సమాధానం ఇస్తున్నారని తెలిపారు. సమయానికి బస్సులు లభించకపోవడంతో ప్రయాణికులు తప్పనిసరిగా అధిక చార్జీలు చెల్లించాల్సి వస్తోందని వాపోతున్నారు.పరకాల, భూపాలపల్లి నుండి హన్మకొండ కు




ఎక్స్ప్రెస్ బస్సులు నడపాలనుకుంటే ప్రత్యేకంగా వాటినే నడపవచ్చని, కానీ పల్లె వెలుగు బస్సులకే ఎక్స్ప్రెస్ బోర్డులు తగిలించి చార్జీలు పెంచడం అన్యాయమని స్థానికులు అంటున్నారు. ఇదే విధంగా భూపాలపల్లి డిపో నుండి హన్మకొండ మార్గాల్లో కూడా ఇదే తరహా వ్యవహారం కొనసాగుతోందని ఆరోపణలు ఉన్నాయి.ఈ అంశంపై పర్యవేక్షణ యంత్రాంగం లేకపోవడం వల్ల ప్రయాణికులు నష్టపోతున్నారని,ఇప్పటికే టికెట్లు కొనుగోలు చేసి సీట్లు లేకుండా ప్రయాణిస్తున్న తమను ఇలా మోసం చేయడం ఏంటని మండిపడుతున్నారు

## 108, 102 వాహనాల తనిఖీ



పరకాల ఏప్రిల్ 11 (ప్రభాత వార్త )

పరకాల పట్టణంలోని పాత మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న 108, 102 అంబులెన్స్ లను హన్మకొండ జిల్లా మేనేజర్ మంద శ్రీనివాస్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంబులెన్స్ లో ఉన్న పరికరాలు, మందులు, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. మండల ప్రజలకు అందుతున్న సేవల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.108 ద్వారా గత సంవత్సరం ఏప్రిల్ నుంచి ఈ సంవత్సరం మార్చి వరకు 108 ద్వారా 1328 మందికి పైగా అత్యవసర సేవలు అందించినట్టు అలాగే 102 ద్వారా 3840 మంది కి పైగా గర్భిణీ స్త్రీలకు సేవాలాందించినట్టు తెలిపారు. గర్భిణీ స్త్రీలు 102 సేవలను తప్పనిసరిగా వినియోగించుకోవాలని తెలిపారు.వేసవికాలం దృష్ట్యా వడదెబ్బ, డయేరియా వంటి కేసులు వస్తాయి అంబులెన్స్ లో ఐస్ ప్యాక్ లు, ఓ ఆర్ ఎస్ ద్రావణాలు నిల్వ ఉంచుకోవాలని సిబ్బంది ఎల్లప్పుడు అప్రమత్తంగా ఉంటూ మండల ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని తెలిపారు. అంబులెన్సు సిబ్బంది ఈ ఎం టీ ఓరుగంటి భాస్కర్, పైలట్ పాముల రాజు 102 కెప్టెన్ వలుగుల అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## గొప్ప సామాజిక విప్లవకారుడు మహాత్మా జ్యోతి బా పూలే

ఏప్రిల్ 11, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

: మహాత్మా జ్యోతిబాపూలే 200వ జయంతి ఉత్సవాన్ని భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా పార్టీ కార్యాలయంలో గురువారం రోజున నిర్వహించారు. కార్యక్రమాన్ని పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్ ముదిరాజ్ అధ్యక్షతన నిర్వహించారు .మొదట పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, అనంతరం కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి మాట్లాడుతూ మహాత్మా జ్యోతి బా పూలే భారతదేశపు గొప్ప సామాజిక విప్లవకారుడని అన్నారు. మహాత్మా జ్యోతి బా పూలే ఆలోచనాపరుడు మరియు సంఘ సంస్కర్త అని, కుల వివక్షకు వ్యతిరేకంగా, మహిళా విద్య మరియు అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయం అని కొనియాడారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు జోరిక రమేష్, కుసుమ లక్షీ ్మ నారాయణ, సీనియర్ నాయకులు నార్లగిరి రమేష్, సల్వాజి రవీందర్ రావు, నాయకులు రామ్మూర్తి, అఫ్జల్, మూటిక రాజు యాదవ్, గండ్రకోట రాకేష్ యాదవ్, గొట్టె పుల్లయ్య, బచ్చు అనిల్, హనుమకొండ స్నేహిత్ పాల్గొన్నారు.






## ఇంటింటికి తాగునీరు లక్ష్యం సర్పంచ్

ధర్మసాగర్,ఏప్రిల్ (ప్రభాతవార్త)



:ముప్పారం గ్రామంలో ప్రతి ఇంటికి తాగునీరు అందించడమే లక్ష ్యంగా పనులు చేపట్టినట్లు ముప్పారం సర్పంచ్ గుంటిపల్లి రేణుక తెలిపారు. ఆదివారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ చంద్రు నాయక్‌తో కలిసి తాగునీటి సరఫరాపై సమీక్ష నిర్వహించారు.గ్రామంలో పర్యటించి తాగునీరు అందని కాలనీలను పరిశీలించిన ఆమె, ఎనిమిది చేతిపంపులను మరమ్మతు చేయించి, రూ.3 లక్షలతో మిషన్ భగీరథ కింద పెండింగ్ పనులను పూర్తి చేస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు నీరు అందని ఇళ్లకు ప్రత్యేక పైప్‌లైన్లు ఏర్పాటు చేసి తాగునీరు అందించే చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తాళ్లపల్లి కుమారస్వామి గౌడ్, తాగునీటి శాఖ సిబ్బంది వెలండీ శ్వేత, విద్యాసాగర్, రోడ్లు భవనాల శాఖ కందుకూరు విజయచందర్, వ్యవసాయ శాఖ సభ్యులు ఎతురాజుల శోభ, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## నూతన ఆర్ఎం ను ఘనంగా సన్మానించిన బీసీ సంఘం నాయకులు



ఏప్రిల్ 11, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:ఇటీవల ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ గా నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన ఎస్. భవానీ ప్రసాద్ ను బిసి వెల్ఫేర్ అసోసియేషన్ రీజినల్ నాయకులు బొకే శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రీజినల్ మేనేజర్ ఎస్. భవాని ప్రసాద్ మాట్లాడుతూ రీజియన్ లో ఆర్టీసీని బలోపేతం చేయడానికి, లాభాల బాటలో తీసుకురావడానికి మరింత కృషి చేసి ఆర్టీసీ వరంగల్ రీజియన్ కు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ రీజినల్ కార్యదర్శి మాదారపు సాంబయ్య, రీజనల్ చీఫ్ అడ్వైజర్ ఎం. ఎస్. రావు, రీజినల్ వైస్ ప్రెసిడెంట్ బండారు శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి పి. సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 19న,తెలంగాణ మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష

.కమలాపూర్; ప్రభాత వార్త.

తెలంగాణ మోడల్ స్కూల్ పాఠశాలల ప్రవేశ పరీక్ష 20262027 విద్యా సంవత్సరంనకు గాను ఏప్రిల్ 19, 2026 ఆదివారం తెలంగాణ మోడల్ స్కూల్ కమలాపూర్ నందు నిర్వహించబడును.పరీక్ష వివరాలు: 6వ తరగతికి సంబంధించిన పరీక్ష ఉదయం 10:00 నుండి 12:00 వరకు, 7వ తరగతి నుండి 10వ తరగతి సంబంధించిన పరీక్ష మధ్యాహ్నం 2:00 నుండి సాయంత్రం 4:00 వరకు ఉంటుందని ప్రిన్సిపాల్ అనిత తెలిపారు. విద్యార్థులు తమ హాల్ టికెట్లను వెబ్సైట్ నుండి డౌన్లోడ్ చేసుకోగలరు. పరీక్షలో 100 ప్రశ్నలు ఆబ్జెక్టివ్ తరహాలో ఉంటాయి, సమాధానములను ఓఎంఆర్ షీట్ పై గుర్తించవలసి ఉంటుందని ప్రిన్సిపాల్ తెలిపారు.విద్యార్థులు పరీక్ష ప్యాడ్, హాల్ టికెట్, బాల్ పెన్నులు నీటి సీసా మినహా మరి ఇతర సామాగ్రిని పరీక్ష హాల్లోనికి తీసుకురావడానికి అనుమతించబడరు. నిర్ణీత సమయం కంటే ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోనేలా చూసుకోగలరని ప్రిన్సిపాల్ అనిత సూచించారు

# ప్రభుత్వ ఫలాలు ప్రతి గడపకు చేర్చడమే లక్ష్యం

## పేదింటి ఆడపడుచులకు అండగా కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్

## వర్ధన్నపేట ఎమ్మెల్యే, కె.ఆర్ నాగరాజు



**వర్ధన్నపేట/ఏప్రిల్ 11 ప్రభాత వార్త**

రాష్ట్రంలో పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వర్ధన్నపేట ఎమ్మెల్యే, కేఆర్ నాగరాజు తెలిపారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణ కేంద్రం లోని ఎంఎంఆర్ గార్డెన్స్ నందు వర్ధన్నపేట పట్టణ, వర్ధన్నపేట మండలానికి కి సంబంధించిన 38 మంది లబ్ధిదారులకు 38,00,000 రూపాయలు (38 లక్షల 4 వేల 408 రూపాయలు) కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను , ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా 58 మందికి రూ.14, 11,000 (14 లక్షల 11 వేల రూపాయలు) విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు గారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక సహాయం అందిస్తూ వారి కుటుంబాలకు భరోసకల్పిస్తోందన్నారు. .రాజకీయాలతో సంబంధం లేకుండా ప్రతి డివిజన్‌లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి కాలనీల అభివృద్ధికి కృషి చేస్తున్నామని చెప్పారు. అంగన్వాడీ టీచర్ల పని తీరు మెరుగుపర్చేందుకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ. 150 మంది అంగన్వాడీ లకు మొబైల్ ఫోన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాగరాజు రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ వ్యవస్థను బలోపేతం చేయాలనే లక్ష్యంతో వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ఎంఎంఆర్ గార్డెన్స్ నందు వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని వర్ధన్నపేట పట్టణ, వర్ధన్నపేట, పర్వతగిరి మండలాలకు చెందిన 150 మంది అంగన్వాడీ టీచర్లకు మొబైల్ ఫోన్లను వర్ధన్నపేట ఎమ్మెల్యే, కేఆర్ నాగరాజు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు గారు మాట్లాడుతూ పిల్లలకు పౌష్టికాహారం అందించడంతో పాటు ఆరోగ్యవంతమైన తెలంగాణ నిర్మాణంలో అంగన్వాడీ కేంద్రాల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. అంగన్వాడీ వ్యవస్థను మరింత బలోపేతం చేసి చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పలు చర్యలు చేపడుతోందన్నారు. ఆడపిల్ల పుడితే తల్లిని నిందించడం మూర్ఖత్వంమని ఇనవోలు మండలం పున్నెలు ఉదంతంపై ఎమ్మెల్యే ఘాటుగా స్పందించారు. సమాజంలో ఆడపిల్లల పట్ల పెరుగుతున్న వివక్షను, మూఢనమ్మకాలను తీవ్రంగా ఖండించారు. బిడ్డ పుట్టుకలో తల్లి పాత్ర కేవలం జన్మనివ్వడం మాత్రమేనని, శాస్త్రీయంగా బిడ్డ లింగ నిర్ధారణ పురుషుడి క్రోమోజోములపైనే ఆధారపడి ఉంటుందని వివరించారు. కనీస అవగాహన లేకుండా ఆడపిల్ల పుడితే తల్లిని బాధ్యురాలిని చేయడం పట్ల ఆయన విస్మయం వ్యక్తం చేశారు. ఇటీవల ఐనవోలు మండలంలో ఆడపిల్ల పుట్టిందని అబార్షన్లు చేయించడం, పుట్టిన బిడ్డలను చంపడం వంటి అమానవీయ ఘటనలను గుర్తు చేస్తూ ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి మూర్ఖపు ఆలోచనల నుంచి సమాజాన్ని బయటపడేయడంలో అంగన్‌వాడీ టీచర్లు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. కుటుంబ సభ్యులకు శాస్త్రీయ విషయాలపై అవగాహన కల్పించి, ఆడపిల్లల రక్షణకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని కోరారు.. ఎమ్మార్వో విజయ్ సాగర్ ,ఎంపీడీవో వెంకటరమణ,మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి, మున్సిపల్ కమిషనర్ సుధీర్ కుమార్ ,మున్సిపల్ వైస్ చైర్మన్ నేతావత్ శిబారాణి,వరంగల్ జిల్లా డీ డబ్ల్యూ వో, సీడీపీవో, సూపర్వైజర్లు, అధికారులు, అంగన్వాడీ టీచర్లు,మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**ప్రభాత వార్త పర్వతగిరి:**



వరంగల్ జిల్లా, పర్వతగిరీ మండల కేంద్రంలో మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పర్వతగిరి మండల మాజీ జడ్పీటీసీ మెడిశెట్టి రాములు పిలుపునిచ్చారు. శనివారం పర్వతగిరి మండల కేంద్రంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను వివిధ ప్రజా సంఘాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ మెడిశెట్టి రాములు జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలో వేళ్లానుకున్న వర్ణ వివక్ష నిర్మూలనకు, దళిత, బహుజన మహిళల విద్యాభివృద్ధికి పూలే చేసిన కృషి అమోఘమని కొనియాడారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన పడిన తపన, చేసిన పోరాటాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన అడుగుజాడల్లో నడుస్తూ సామాజిక సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ జూలపెల్లి గంగాధర్ రావు నాయకులు సురేందర్ రావు, కంటెం సుధాకర్, సందేల నవీన్, వార్డ్ మెంబర్ రంగు వెంకన్న స్వేరో వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి గారె జయరాజ్ పర్వతగిరి అంబేద్కర్ సంఘం నాయకులు చిన్నపేల్లి దేవేందర్, బోట్ల వెంకట్, బోట్ల కుమార్, చిర సునీల్ , ఆకులపెల్లి యాకుబ్, పసుల హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వర్ధన్నపేటలో చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు

**వర్ధన్నపేట/ఏప్రిల్ 11 ప్రభాత వార్త**



వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని కొత్త బస్టాండ్ ప్రాంతంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శనివారం స్థానిక శాసనసభ్యులు కె.ఆర్. నాగరాజు ప్రారంభించారు. మున్సిపల్ యంత్రాంగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రాన్ని ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన అనంతరం ప్రజలకు శానిటేషన్ సిబ్బందికి స్వయంగా మంచి నీటిని అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎండలు తీవ్రమవుతున్న నేపథ్యంలో పాదచారులకు, ప్రయాణికులకు చల్లని త్రాగునీరు అందుబాటులో ఉంచడం అభినందనీయమన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, వేసవి తాపం నుండి ఉపశమనం కలిగించేందుకు ఇలాంటి సేవా కార్యక్రమాలను నియోజకవర్గవ్యాప్తంగా మరింత చేపడతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి, మున్సిపల్ కమీషనర్

**సుధీర్ కుమార్, వైస్ చైర్మన్**
**నేతావత్ శీభారాణి,**

వార్డు కౌన్సిలర్లు బెజ్జం పాపరావు, నునావత్ కమిలి, మాలోతు దేవేందర్, తీరుపెల్లి వాణి, శానిటేషన్ అధికారి కిరణ్, సంతోష్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు

**మొగుళ్లపల్లి, ప్రభాత వార్త, ఏప్రిల్ 11:**

మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో శనివారం చలివేంద్రాన్ని స్థానిక సర్పంచ్ చాట్ల విజయ ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల కేంద్రానికి పనిమీద చాలా మంది వచ్చి వెళ్లాతారని వేసవికాలం దృష్టిలో ఉంచుకోని చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎర్రబెల్లి హిమబిందు. వార్డుసభ్యులు, గ్రామస్థులు పాల్గోన్నారు.




## మైనార్టీల విశ్వాసం గెలుచుకున్న పఠాన్ సద్దాం ఖాన్

**ప్రభాత వార్త పర్వతగిరి :**

వరంగల్ జిల్లా, పర్వతగిరీ మండలంలోని ప్రసిద్ధ యాత్ర స్థలం అన్నారం షరీఫ్‌లో మైనార్టీల సంఘానికి సదర్ సాబ్‌గా యువకుడు పఠాన్ సద్దాం ఖాన్ ఎన్నికయ్యారు. శనివారం నిర్వహించిన ఎన్నికల్లో నలుగురు అభ్యర్థులు పోటీ పడగా, పఠాన్ సద్దాం ఖాన్ అత్యధిక మెజార్టీతో గెలుపొందారు. మైనార్టీ సమాజానికి చెందిన వారు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా పఠాన్ సద్దాం ఖాన్ మాట్లాడుతూ, మైనార్టీల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని, అన్నారం షరీఫ్ మసీదు అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తానని తెలిపారు. మసీదు పరిసరాల అభివృద్ధి, భక్తులకు సౌకర్యాల పెంపు, విద్యా, సామాజిక కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తానని ఆయన హామీ ఇచ్చారు. అదేవిధంగా, తనకు అండగా నిలిచి అత్యధిక మెజార్టీతో గెలిపించిన ముస్లిం సోదరులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.



# దోషులను కఠినంగా శిక్షించాలి

**వర్ధన్నపేట/ఏప్రిల్ 11 ప్రభాత వార్త**




వరంగల్ రాయపర్తి మండలం ఏకే తండాకు చెందిన యువతి ని హత్య చేసిన నింధితులను కఠినంగా శిక్షించాలని వర్ధన్నపేట అంబేద్కర్ సెంటర్ వరంగల్ ,ఖమ్మం జాతీయ రహదారి 563 పై యువతి కుటుంబ సభ్యులు , బంధువులు , తండా వాసులు ధర్నా నిర్వహించారు. విషయం తెలుసుకున్న వర్ధన్నపేట సీఐ శ్రీనివాస రావు, వర్ధన్నపేట, రాయపర్తి ఏస్సై సాయిబాబు, రాజేందర్లు ఘటన స్థలానికి చేరుకొని దోషులను కఠినంగా శిక్షిస్తామని మాట ఇవ్వడంతో కుటుంబసభ్యులు సీఐ నచ్చజెప్పడంతో అందోళన విరమించారు. పోస్టు మార్టం నివేదిక అధారంగా కఠిన చర్యలు తీసుకుంటామని, బంధువులు కుటుంబ సభ్యులు అందోళనకు గురికావోద్దని ,అన్ని కోణాల్లో విచారణ జరుగుతుందని సీఐ తెలిపారు.

# ప్రజారోగ్య రక్షణలో ఫార్మసీల బాధ్యత కీలకం

**- జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ప్రజారోగ్య రక్షణలో ఫార్మసీల బాధ్యత కీలకమని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య వారోత్సవాల కింద ఔషధ నియంత్రణ పరిపాలనశాఖ ఆధ్వర్యంలో చివరిరోజున డ్రగ్స్ కంట్రోల్ అండ్ రెగ్యులేటరీ స్ట్రెన్థెనింగ్ డే సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో శనివారం నిర్వహించారు. ముందుగా స్థానిక నెహ్రూపార్కునుంచి కలెక్టరేట్ వరకు డ్రగ్స్ నియంత్రణపై ర్యాలీని చేపట్టారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో డీసీపీ రాజమహేంద్రనాయక్, ఏసిపి పండరి చేతన్ నితిన్, అదనపు కలెక్టర్ బెన్షాలోమ్ లతో కలిసి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఔషధ దుకాణాలు చట్టబద్ధంగా, నియమావళి ప్రకారం నడపాలని స్పష్టంచేశారు. డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ చట్టంప్రకారం ప్రతీమెడికల్ షాప్ తప్పనిసరిగా రిజిస్ట్రేషన్, లైసెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. రిజిస్టర్‌ల నిర్వహణలో లోపాలు లేకుండా, రికార్డులను



సక్రమంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. మున్సిపల్ నిబంధనల మేరకు మెడికల్ షాపులు నివాస భవనాల్లో కాకుండా వాణిజ్య భవనాల్లోనే నడపాలని సూచించారు. దుకాణం ప్రారంభించిన తర్వాత ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలని, డ్రగ్ లైసెన్స్, ట్రేడ్ లైసెన్స్ వేర్వేరుఅని, ఆక్యుపెన్సీ సర్టిఫికేట్, ఫైర్ సేఫ్టీ లైసెన్స్ వంటి అనుమతులు కూడా ఖచ్చితంగా తీసుకోవాలని సూచించారు. వాణిజ్య భవనాలకు సంబంధించిన పన్నులను సమయానికి చెల్లించాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని ఔషధ దుకాణాలు నిబంధనలు పాటిస్తూ ప్రజలకు నాణ్యమైన మందులు విక్రయించాలన్నారు. అలాగే డ్రగ్స్ కంట్రోల్ అవగాహన ర్యాలీలో పాల్గొన్నవారికి ధన్యవాదాలు తెలియచేశారు.

**-డ్రగ్స్ దుర్వినియోగంచేస్తే టోల్‌ఫ్రీ ద్వారా సమాచారం అందించాలి..: డీసీపీ రాజమహేంద్రనాయక్**

డ్రగ్స్ దుర్వినియోగంపై అప్రమత్తత అవసరమని, ప్రజలఆరోగ్య రక్షణ కోసం



ఔషధాల వినియోగంలో ప్రతీఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని డీసీపీ రాజమహేంద్రనాయక్ సూచించారు. ముఖ్యంగా జ్వరం వంటి సాధారణ లక్షణాలకైనా ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు ఇవ్వకూడదని ఫార్మసీ యజమానులకు స్పష్టం చేశారు. మందుల విక్రయంలో గడువు తేదీలను తప్పనిసరిగా పరిశీలించాలని, వినియోగదారుల వివరాలను ఖచ్చితంగా నమోదుచేయాలని సూచించారు. వైద్యుల చీటి (ప్రిస్క్రిప్షన్) ఆధారంగా మాత్రమే మందులు ఇవ్వాలని, ప్రభుత్వం ఆమోదించిన మందులనే విక్రయించాలన్నారు. అదే విధంగా ఎక్కడైనా డ్రగ్స్ దుర్వినియోగం కనిపించినట్లయితే వెంటనే టోల్ ఫ్రీ 1800 599 6969 నంబర్‌కు కాల్ చేసి సమాచారం అందించాలని సూచించారు. జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డ్రగ్ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ, ఇతర సంబంధిత అధికారులు, వైద్యసిబ్బంది, కెమిస్ట్స్ ఫార్మసీ ప్రతినిధులు, ఫార్మసీ విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిరావుపూలే కృషి చిరస్మరణీయం

జనగామ టౌన్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :

పూలే స్ఫూర్తితో సమాజాభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అన్నారు. శనివారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పూలే చిత్రపటానికి కలెక్టర్ పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే సమాజంలో సమానత్వం, విద్యా విస్తరణ, మహిళా సాధికారత కోసం చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు అందరికీ ఆదర్శంగా నిలుస్తాయన్నారు .ప్రతీఒక్కరూ విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు. సమాజంలో వివక్ష లేకుండా





అందరికీ సమాన అవకాశాలు కల్పించడమే ఆయన ఆశయమని గుర్తుచేశారు. అనంతరం కలెక్టర్ బెన్షాలోమ్, అధికారులు, కులసంఘాల ప్రతినిధులు, సిబ్బంది కూడా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధిశాఖ అధికారి ఎన్.ఎల్.నరసింహరావు, ఏబీసీడీఓ రవీందర్, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సిద్ధయ్య గౌడ్, పండుగ హరీశ్, చిర్రావీరస్వామి, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు వేముల బాలరాజు, యాదవ సంఘం జనరల్ సెక్రటరీ మేకల సమ్మయ్య, సేవాదళ్ టౌన్ ప్రెసిడెంట్ బిర్రు సత్యనారాయణ, విశ్వబ్రాహ్మణ సంఘం జనరల్ సెక్రటరీ కృష్ణమూర్తి, కురుమ సంఘం జనరల్ సెక్రటరీ మల్లేష్, రెడ్ క్రాస్ అధ్యక్షులు కన్నా పరశురాములు, విశ్వకర్మ సంఘం జిల్లా ప్రెసిడెంట్ రామేశ్వరాచారి, టీకేవీఎస్ వైస్ ప్రెసిడెంట్ అభినాష్ నంద, బీసీ జేఏసీ కో - కన్వీనర్ మంగళంపల్లి రాజు, కేజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ వెంకట మల్లయ్యగౌడ్, దిశ సభ్యులు బక్క శ్రీనివాస్, బీసీ వసతి గృహాల అధికారులు, బీసీశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పూలే జయంతి వేడుకలు

జనగామ టౌన్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :

జనగామలోని తెలంగాణ రాజ్యాధికార పార్టీ కార్యాలయంలో జ్యోతిరావుపూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు కట్ల సదానందం ముదిరాజ్ హాజరై పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులరినపంచారు. విద్యనే సమానత్వానికి ఆయుధంగా భావించి అణగారిన వర్గాలకు విద్యహక్కును అందించిన తొలి సంస్కర్తలలో ఒకరు. మహిళల విద్యకు మార్గంసుగమం చేసి, సామాజిక న్యాయం కోసం నిరంతరం కృషి చేసిన గొప్ప దార్శనికుడు అని కొనియాడారు. మహాత్మా పూలే ఆశయాలను కొనసాగిస్తూ, సామాజిక న్యాయం కోసం తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలోపట్టణ అధ్యక్షుడు గద్దం కృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఊదరి సతీష్, వర్కింగ్ ప్రెసిడెంట్ జట్టబోయిన నరేష్, ఉపాధ్యక్షులు చొప్పరి సంతోష్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు యాకుబ్ పాషా, ఎండి అంజద్ పాషా, జిల్లా యూత్ ఇన్‌చార్జి బోద రమేష్, జలీల్ పాషా, ఎండి పాషా తదితరులు పాల్గొన్నారు.

**- టీఎస్‌యుటీఎఫ్ ఆధ్వర్యంలో..:**

స్త్రీ విద్య సమాజ మార్పుకు మూలదారమని, మూఢ చారాలు ప్రగతికి నిరోధకమని, సమాజంలోవున్న మూడాచారాలమీద ఎన్ని అడ్డంకులు ఎదురైనా పోరాడిన సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే అని టీఎస్‌యుటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చంద్రశేఖర్‌రావు, వెంకటేష్ అన్నారు. జిల్లా కేంద్రంలో టీఎస్‌యుటీఎఫ్ కార్యాలయ ఆవరణలో జరిగిన జ్యోతిరావు పూలే జయంతి వేడుకల సందర్భంగా వారు మాట్లాడుతూ అణగారిన వర్గాలలో అక్షర జ్యోతి వెలిగించడంతో పాటు ఆనాడు సమాజంలోని అనేక మూడాచారాల మీద పోరాటం చేస్తూనే చదువు అందరికి అందేలా ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటు చేయడం,



ప్రత్యేకించి స్త్రీ విద్యను ప్రోత్సాహించడం వారి ప్రత్యేకత అన్నారు. బాల్యవివాహాలు, సతీ సహగమనం లాంటి దూరచారాల మీద పోరాటం కొన్ని వర్గాలకు కంటగింపుగా మారి అనేక అవమానాలకు గురిచేసిన మొక్కవోని దీక్షతో పోరాటం చేశారని, ప్రస్తుత సమాజంలో వారి స్ఫూర్తి అవసరమని, మరింతగా స్త్రీ విద్యను ముందుకుతీసుకు వెళ్లాలని కోరారు. అంతకు ముందు జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమం లో కృష్ణమూర్తి, గడిపే శ్రీనివాస్, బాధ్యులు కనక య్య, శ్రీనివాస్, మర్రెడ్డి, రవీందర్, మహేష్, నవీన్, నాగరాజు, సురేషబాబు, యాదగిరి, శ్రీనివాస్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## జనగామ వార్త



## పత్రికా కథనాలపై స్పందన సరిపోదు..

**- సమస్యల పరిష్కారం.. బాధ్యులపై చర్యలు అవసరం**

జనగామ, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :

జనగామ జిల్లాలో పత్రికల్లో వెలువడుతున్న ప్రజా సమస్యలపై అధికారుల స్పందన కనిపిస్తున్నప్పటికీ.. ఆ సమస్యల పరిష్కారం విషయంలో నిర్లక్ష్యం కొనసాగుతుందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రజల సమస్యలను వెలుగులోకి తెస్తున్న వార్తా కథనాలకు అధికారులు రిజైన్డర్ ఇవ్వడం, నివేదికలు సమర్పించడం వంటి చర్యలు తీసుకుంటున్నా ఆ సమస్యలు మాత్రం క్షేత్రస్థాయిలో పరిష్కారం కావడంలేదని స్థానికులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ప్రజలపక్షాన మీడియా రాసే వార్తలకు స్పందించడం అభినందనీయమైన విషయమే అయితే అక్కడితో ఆగిపోకుండా, సంబంధిత సమస్యలను పూర్తిగా పరిష్కరించాల్సిన బాధ్యత మాత్రం అధికారులపై ఉందని సామాజిక వర్గాలు అభిప్రాయం వ్యక్తంచేస్తున్నాయి. ముఖ్యంగా సమస్యలు బయటపడిన తర్వాత కూడా నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తీసుకోవడం అత్యంత అవసరమని వారు కోరుతున్నారు. ఈ నేపథ్యంలో జనగామ జిల్లా కలెక్టర్ కార్యాచరణపై కూడా ప్రశ్నలు తలెత్తుతున్నాయి. సమస్యలపై సమగ్రదృష్టి పెట్టి, బాధ్యులపై కఠినచర్యలు తీసుకుంటేనే ప్రజల్లో నమ్మకం పెరుగుతుందని స్థానికులు పేర్కొంటున్నారు. మొత్తానికి, ప్రజా సమస్యలపై మీడియా కథనాలకు కేవలం ప్రతిస్పందన కాకుండా, స్థిరమైన పరిష్కారం, బాధ్యులపై చర్యలు తీసుకోవడంద్వారా మాత్రమే పరిపాలనకు న్యాయం జరుగుతుందని ప్రజలు ఆశిస్తున్నారు.

## గంజాయి సేవిస్తున్న యువకుడి అరెస్ట్..

జనగామ, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :




జనగామ పట్టణంలోని చీటకోడూరురోడ్డులో గంజాయి సేవిస్తున్నారన్న పక్కా సమాచారంతో పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఒక యువకుడిని అరెస్ట్ చేయగా, మరొకరు తప్పించుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. జనగామ ఎస్ఐ భరత్ తన సిబ్బందితో కలిసి జనగామ జిల్లాకేంద్రంలోని చీటకోడూరు రోడ్డు పరిసరాల్లో తనిఖీలు చేపట్టారు. అక్కడ ఇద్దరు వ్యక్తులు గంజాయి సేవిస్తూ పోలీసులకు తారసపడగా వారు పోలీసులను చూడగానే పారిపోయే ప్రయత్నం చేయగా ఇట్టబోయిన రాకేష్ అనే యువకుడిని పోలీసులు పట్టుకున్నట్లు తెలిపారు. కాగా, రంజిత్ అనే మరోవ్యక్తి అక్కడి నుంచి పరారయ్యాడన్నారు. అరెస్టయిన రాకేష్ వద్ద నుంచి పంచుల సమక్షంలో 60 గ్రాముల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అనంతరం ఎస్ఐ భరత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ జె.నర్సయ్య కేసునమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. పరారీలో ఉన్న రంజిత్‌కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు.

## జ్యోతిబాపూలే జీవితం స్ఫూర్తిదాయకం



కొడకండ్ల, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :

సమాజంలో సమానత్వం అక్షరాస్యత చైతన్యాన్నీ నింపేందుకు ప్రతీఒక్కరం పూలే జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని సర్పంచ్ దూలం మమత సతీష్‌గౌడ్ అన్నారు. జ్యోతిబా పూలే199 జయంతి సందర్భంగా కొడకండ్ల మండలకేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఆమె నివాళులర్పించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ విద్యారంగ అభివృద్ధికోసం పూలేచేసిన సేవలు గుర్తు చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ షన్న, జీపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# నాణ్యమైన వైద్యసేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**-ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి మూడు కోట్లు**

**-ఎంపి, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే**

**నర్సంపేట, ఏప్రిల్ 11, ప్రభాతవార్త**

ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన సౌకర్యాలు కల్పించి నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి అన్నారు. శనివారం నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ కమిటీ సమావేశం ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆసుపత్రి అభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు. హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ కి చైర్మన్గా జిల్లా కలెక్టర్ ఉండగా, మొత్తం 28 మంది సభ్యులతో కూడిన అభివృద్ధి కమిటీ ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆసుపత్రి ప్రారంభం నుండి ఇప్పటివరకు ఎంతమందికి వైద్య సేవలు అందించబడ్డాయో అలాగే ఎంతమందిని ఎంజీఎం ఆసుపత్రికి రిఫర్ చేయాల్సి వచ్చిందనే అంశాలపై సమగ్రంగా చర్చించారు. రోగులకు



మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన చర్యలు, సౌకర్యాల విస్తరణ, సిబ్బంది అందుబాటు వంటి అంశాలపై ఆసుపత్రి సూపరింటెండెంట్ కిషన్, ప్రిన్సిపాల్ మురళి పిపిటి ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అవసరమైన మెటీరియల్, సిబ్బంది నియామకం (రిక్రూట్మెంట్) తదితర అంశాలను ప్రజాప్రతినిధులకు తెలియజేశారు. ఆసుపత్రి అభివృద్ధి కోసం మేజర్ ఎక్విప్మెంట్, సర్జికల్ ఎక్విప్మెంట్, బ్లడ్ కంపోనెంట్ సెపరేటర్, ఎన్ఎంసీ కంప్లయెన్స్కు సంబంధించిన మైనర్ ఎక్విప్మెంట్, పెండింగ్ బిల్లులు, సర్జికల్ ఇంప్లాంట్స్ కోసం దాదాపు రూ.3 కోట్ల 8 లక్షల బడ్జెట్ అవసరమని ఆసుపత్రి సూపరింటెండెంట్ వివరించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, ప్రభుత్వానికి నివేదికలు సమర్పించి సుమారు రూ.3 కోట్ల నిధులను మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఆసుపత్రిలో రోగుల అవసరాల దృష్ట్యా 2 వేల లీటర్ల సామర్థ్యంతో ఆర్ఓ వాటర్ ప్లాంట్ అత్యవసరమని పేర్కొనగా, అందుకు అవసరమైన నిధులను అందుబాటులో ఉన్న బడ్జెట్ నుండి మంజూరు చేసే ప్రయత్నం చేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా, ఆసుపత్రిలో పోస్టుమార్టం గది నిర్మాణం అవసరమని పేర్కొనగా, దానిని టీఎస్ఎంఐడీసీ అధికారులకు అప్పగించి త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ సమావేశంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ కిషన్, ప్రిన్సిపాల్ ప్రవీణ్, అలాగే ఆసుపత్రి వివిధ విభాగాల వైద్యులు పాల్గొని తమ అభిప్రాయాలు, సూచనలు వెల్లడించారు. ఆసుపత్రి సేవలను మరింత మెరుగుపరచేందుకు సమన్వయంతో పనిచేయాలని ప్రజాప్రతినిధులు, అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, డిహెచ్ఎస్ఓ శ్రీనివాసరావు, టీఎండబ్ల్యూఓ రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## మానవాళి మనుగడకు చెట్లే తొలి మెట్లు

**నల్లబెల్లి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త**



జీవకోటి జంతువులకు మానవాళి మనుగడకు చెట్లే తొలి మెట్లుగా ఉంటాయని మండలంలోని శనిగరం సర్పంచ్ ఊట్కూరి అశోక్ పేర్కొన్నారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించే నర్సరీ లోని పండ్ల మొక్కలను పరిశీలించడంతోపాటు వాటి సంరక్షణకు సంబంధించిన కార్యక్రమాన్ని సర్పంచ్ అశోక్ శనివారం పరిశీలించారు. మొక్కల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన సూచించారు. అనంతరం మాట్లాడుతూ రాబోయే తరాలకు మనము ఆస్తులుగా ఇచ్చేది పచ్చహరితవనంలా ఉండాలని ఆయన కోరారు. మానవాళికి జీవకోటికి స్వచ్ఛమైన ఆక్సిజన్ అందించేది నేడు నాటిన మొక్క రేపు పెద్ద వృక్షమై ఎదిగినప్పుడే జరుగుతుందన్నారు. చెట్లను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా ఉన్నప్పుడే ప్రకృతిని కాపాడిన వాళ్ళం అవుతామని ఆయన గుర్తు చేశారు. గ్రామస్తుల సహకారంతో తమ గ్రామాన్ని హరిత గ్రామంగా ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దే లక్ష్యంగా ముందుకు సాగుతామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జనగణన విధులలో సీనియర్ ఉపాధ్యాయులను నియమించాలి

**నల్లబెల్లి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త**

2027 జనాభా గణన విధుల నియామకంలో మండలంలోని సీనియర్ ఉపాధ్యాయులను నియమించాలని కోరుతూ స్థానిక తాసిల్దార్ ముప్పుకృష్ణ తోపాటు మండల విద్యాధికారి ఎం అనురాధకు టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం నల్లబెల్లి మండల అధ్యక్షులు ఎడవల్లి రాజిరెడ్డి, జిల్లా కోశాధికారి సయ్యద్ అబ్దుల్ రవూఫ్ లు మాట్లాడుతూ 2027 జనగణన విధులలో సీనియర్ ప్రభుత్వ ఉపాధ్యాయులను నియమించకుండా జూనియర్ ఉపాధ్యాయులను



నియామకం చేయటం పట్ల పలు ఉపాధ్యాయులు టిఎస్ యుటిఎఫ్ సంఘం దృష్టికి తీసుకువచ్చారని వారు గుర్తు చేశారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించి సీనియర్ ఉపాధ్యాయులను నియమించాలని కోరుతూ తాసిల్దార్ తో పాటు మండల విద్యాధికారికి వినతి పత్రాన్ని అందజేయడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఏమైనా లోటుపాట్లు లేకుండా పారదర్శకత పాటించాలని సీనియర్ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని వారు కోరారు. దీనిపై స్పందించిన అధికారులు పారదర్శకత పాటిస్తూ సీనియర్ ఉపాధ్యాయులకు ఎవరికి అన్యాయం జరగకుండా చూస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు నల్లేల యాదగిరి, తేజావత్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## బహుజనుల రాజ్యం సాధించడమే లక్ష్యం

**నల్లబెల్లి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త**



మహాత్మ జ్యోతిరావు పూలే కలలు కన్నా బహుజనుల రాజ్యం సాధించడమే లక్ష్యం కావాలని నాగెల్లి జ్యోతి ప్రకాష్ పిలుపునిచ్చారు. జ్యోతిరావు పూలే 199 జయంతి కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న బీసీ హక్కుల సాధన సమితి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి మాట్లాడుతూ వర్ణ వ్యవస్థలో అగ్రవర్ణాల ఆధిపత్య కులాలు బహుజన కులాల అణిచివేతకు వ్యతిరేకంగా నాడు పోరాడిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని ఆయన గుర్తు చేశారు. జ్యోతిరావుపూలే బహుజనులను సత్యశోధకు సమాధి ద్వారా సమీకరించి బహుజన సమాజం కోసమే తపించిన మొట్టమొదటి మహాత్ముడు జ్యోతిరావు పూలే అని ఆయన పేర్కొన్నారు. ఆ మహనీయుడి ఆశయ సాధన కోసం నేటి యువత ముందుకు రావాలని వారు కోరారు. ముందుగా ఆ మహానుభావుడు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. మండలంలోని అన్ని గ్రామాలలోని సర్పంచుల అధ్యక్షతన జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్లు, వార్డు సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**నర్సంపేట, ఏప్రిల్ 11, ప్రభాతవార్త**

పరిసరాల పరిశుభ్రతను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని బహిరంగ ప్రదేశాల్లో మూత్రవిసర్జన చేస్తూ ఇతరులకు ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని 26వ వార్డు కౌన్సిలర్ మండల శ్రీదేవి శ్రీనివాస్ స్పష్టం చేశారు. 26వ వార్డులోని మెయిన్ రోడ్డు నుండి జయశ్రీ టాకీస్ ఫారెస్ట్ ఆఫీస్ కాంపౌండ్ మధ్య ఉన్న రహదారిపై పాదచారులు, వ్యాపారస్తులు బహిరంగంగా మూత్రవిసర్జన చేస్తుండటంతో స్థానిక నివాసితులకు, ముఖ్యంగా మహిళలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇదే విషయమై శుక్రవారం నాడు స్థానికులకు, అక్కడ మూత్రవిసర్జన చేస్తున్న వారికి మధ్య పెద్ద ఎత్తున గొడవ జరిగిందన్నారు. స్థానికులు మూత్రవిసర్జన చేస్తున్న వారిని నిలదీయగా, వారు తప్పు తెలుసుకొని క్షమాపణలు కోరారు. ఇకపై ఈ ప్రాంతంలో ఎవరైనా మూత్రవిసర్జన చేస్తూ పట్టుబడితే రూ. 500 జరిమానా విధించనున్నట్లు కౌన్సిలర్ ప్రకటించారు. ఈ మేరకు అవగాహన కల్పిస్తూ గోడలపై అంటించేందుకు ప్రత్యేక స్టిక్కర్లను ప్రదర్శించారు. ప్రజల అవసరాల దృష్ట్యా, సమీపంలోని ప్రభుత్వ స్థలాలను పరిశీలించి మున్సిపల్ చైర్మన్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి, త్వరలోనే అక్కడ ఒక సులభ్ కాంప్లెక్స్ (పబ్లిక్ టాయిలెట్) ఏర్పాటుకు కృషి చేస్తానని కౌన్సిలర్ హామీ ఇచ్చారు. పరిసరాల పరిశుభ్రత పాటించని వారిపై కఠినంగా వ్యవహరిస్తామని, వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ సహకరించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, వార్డు ప్రముఖులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

**దుగ్గొండి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త**



గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే విధంగా ప్రతి ఒక్కరు పాటుపడాలని స్థానిక సర్పంచ్ మోడెం శ్రీలత మల్లేష్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ్మోహన్ అన్నారు. మండలంలోని తిమ్మంపేట గ్రామంలో శనివారం విద్యార్థుల కోసం ఇంటింటా ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు ప్రచారాన్ని నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటే ఉచిత విద్య, పాఠ్యపుస్తకాలు మధ్యాహ్న భోజనం, రవాణా సౌకర్యం, ఉపకార వేతనం ప్రభుత్వం అందిస్తుందన్నారు. సర్కారు పాఠశాలలో నాణ్యమైన విద్యను అందేవిధంగా చేస్తామన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పాఠశాలలో మీ పిల్లలను చేర్పించాలని అన్నారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి విద్యార్థులను చేర్పించారు. పాఠశాలలను కాపాడుకునే బాధ్యత మనందరిపై ఉందన్నారు. 86మంది విద్యార్థులను చేర్పించామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భద్రయ్య, కనకయ్య, గ్రామస్తులు బొనగాని ఆగయ్య, గిన్నె స్వామి, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

# గీతాంజలి పాఠశాలలో షీటీం పోలీస్ అవగాహన సదస్సు

**నర్సంపేట, ఏప్రిల్ 11, ప్రభాతవార్త**

గీతాంజలి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో సోషల్ మీడియాపై బాలిక విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. షీ టీం ఎస్సై స్వాతి వారి బృందం పాల్గొని నేటి కాలంలో మొబైల్ వినియోగం అధికం అవ్వడంతో యువత తప్పుదారి పట్టి వారి తల్లిదండ్రులకు తీరని మానసిక ఆవేదనను కలిగిస్తూ వారు కూడా బాధితులుగా మారి సమాజంలో చులకన అవుతున్నారన్నారు. అలాంటి అవాంఛనీయ ఘటనలో జరగకుండా పోలీసు శాఖ వారు అందరినీ జాగరుకులను చేయాలని ముఖ్యంగా బాలికలకు అవగాహన పెరిగి ఆలోచించి మంచి వైపు



మల్లాలని సోషల్ మీడియా మోజుతో ఇన్స్టాగ్రామ్, ఫేస్ బుక్ మొదలైనటువంటి యాప్ లలో గుర్తుతెలియని వ్యక్తులను నమ్మి వారి చేతులలో మోసపోయి చివరికి బాధితులుగా సమాజం ముందు నిలబడుతున్నారని అలా జరగకుండా జాగ్రత్త పడాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎన్ రాజేష్ మాట్లాడుతూ సోషల్ మీడియా వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని అందులో ఎంతో సమాచారం ఉంది కానీ చదువు సంధ్యలు మాని కొద్ది మంది నేటి యువత దానిని ఒక తప్పుడు సాధనంగా ఉపయోగిస్తున్నారని అలా వాడే వారి చేతులకు చిక్కితే మన ఆస్తినే కాకుండా సర్వస్వాన్ని కాజేయాలని చూస్తారని అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉంటూ సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని విద్యార్థులకు తెలిపారు. అనంతరం ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులకు ఇలాంటి సూచనలు ఇస్తూ సేవ చేస్తున్న పోలీసు శాఖ వారికి అభినందనలు తెలిపారు.

# 2 కే రన్ లో చల్లగరిగ యువకుడి ప్రతిభ

**ద్వితీయ స్థానం కైవసం**

**ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, ఎస్పీ చేతుల**

**మీదుగా బహుమతి ప్రధానం**

**అభినందించిన ఎస్సై పోచంపల్లి**

**సతీష్ యువతకు పలు సూచనలు**

చిట్యాల ఏప్రిల్ 11 ప్రభాతవార్త :

జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శనివారం అరైవ్ అలైవ్ , యాంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించేందుకు శనివారం 2 కే రన్ పోటీలను నిర్వహించారు. మండలంలోని చల్లగరిగ గ్రామానికి చెందిన యువకుడు పో శాల రాకేష్ (17) పోటీల్లో పాల్గొని వరుగువందెంలో ద్వితీయ స్థానంలో నిలిచాడు ద్వితీయ స్థానంలో నిలిచిన పోషాల రాకేష్ ను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ సిరి శెట్టిసంకీర్త్ లు అభినందిస్తూ వారి చేతుల మీదుగా బహుమతిని అందజేశారు. మండలము నుండి పరువు పందెంలో ప్రాతినిధ్యం వహించి, ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నా రాకేష్ ను ఎస్సై పోచంపల్లి సతీష్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎస్సై సతీష్ యువతకు పలు సూచనలు చేశారు. యువత వ్యసనాలకు




దూరంగా ఉంటూ, భవిష్యత్తుపై దృష్టి సారించాలని అన్నారు. ద్విచక్ర వాహనం నడిపే ప్రతి వ్యక్తి విధిగా హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని , ప్రమాద సమయంలో హెల్మెట్ రక్షణ కవచంల కాపాడుతుందని పేర్కొన్నారు. వాహనాలకు, వాహనదారులకు అన్ని ధ్రువీకరణ పత్రాలతో పాటు ఇన్సూరెన్స్ ఉండాలని తెలిపారు. ప్రతి పౌరుడు రోడ్డు భద్రత నియమాలను పాటించాలని గుర్తు చేశారు. మారకద్రవ్య రహిత సమాజం కోసం యువత ప్రజలకు అవగాహన కల్పించాలని, ఈ విషయాలను సామాజిక బాధ్యతగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పీ చేతుల మీదుగా బహుమతి అందుకున్న చల్లగరిగె యువకుడు – ఎస్.ఐ అభినందన.

భూపాలపల్లి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ మరియు యాంటీ డ్రగ్స్ అవగాహన కోసం నిర్వహించిన 2కే రన్ పోటీల్లో చల్లగరిగెకు చెందిన యువకుడు పోశాల రాకేష్ (17) ప్రతిభ చాటారు. వరుగు పందెంలో ద్వితీయ (2) బహుమతి సాధించిన రాకేష్‌కు భూపాలపల్లి ఎమ్మెల్యే గారు, జిల్లా కలెక్టర్ గారు, మరియు జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ గారు సంయుక్తంగా బహుమతిని అందజేసి అభినందించారు.

ఈ సందర్భంగా చిట్యాల ఎస్.ఐ పోచంపల్లి సతీష్ గారు రాకేష్‌ను ప్రత్యేకంగా అభినందిస్తూ యువతకు పలు సూచనలు చేశారు:

వ్యసనాలకు దూరం చదువుకు దగ్గర: యువత డ్రగ్స్ వంటి అలవాట్లకు దూరంగా ఉండి, చదువుపై దృష్టి సారించి ఉన్నత స్థాయికి ఎదగాలి.

**హెల్మెట్ ప్రాణ రక్ష:** ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అది ప్రమాద సమయాల్లో కవచంలా కాపాడుతుందని పేర్కొన్నారు.

**ఇన్సూరెన్స్ పత్రాలు:** వాహనాలకు సంబంధించి సరైన ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని, ట్రాఫిక్ నియమాలను పాటించడం పౌరుల బాధ్యత అని గుర్తుచేశారు.

**సామాజిక బాధ్యత:** ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, మాదకద్రవ్య రహిత సమాజం కోసం యువత నడుం బిగించాలని పిలుపునిచ్చారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ను కలిసిన మండల నాయకులు

చిట్యాల, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:



ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు , డిసిసి అధ్యక్షుడు బట్టు కర్ణాకర్ ను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి ఆధ్వర్యంలో పలువురు నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా బొకే పిచ్చి కలిశారు. మండల కేంద్రానికి చెందిన దొడ్డి కిష్టయ్యకు జిల్లా కమిటీలో రెండవసారి జిల్లా అధికార ప్రతినిధిగా నియమించినందున వారిని మర్యాదపూర్వకంగా కలిసినట్లు నాయకులు తెలిపారు. తన నియామకానికి కృషి చేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి దాసరి శ్రీహరి , జిల్లా కమిటీ కార్యవర్గ సభ్యుడు శ్రీనివాస్ , సీనియర్ నాయకుడు బుర్ర లక్ష్మణ్ గౌడ్, చిట్యాల మండల యూత్ నాయకులు బొమ్మ కిరణ్ , గుర్రపు నర్సయ్య తదితరులు పాల్గొన్నారు .

## అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే

**ఏవైఎస్ రాష్ట్ర నాయకుడు పుల్ల మల్లయ్య**

చిట్యాల, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :

అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషిచేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని ఏ వై ఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు జ న్నె యుగంధర్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏ వై ఎస్. రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య హాజరై మాట్లాడారు అణగారిన వర్గాల అభ్యున్నతి, మహిళల విద్యా వ్యాప్తి కోసం కృషిచేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని కొనియాడారు. అస్పృశ్యత, అంటరానితనం, కుల వ్యవస్థ, మూఢనమ్మకాలు రాజ్యమేలుతున్న కాలంలో వాటి నిర్మూలన కోసం అలుపెరుగని పోరాటం చేసిన సంఘసంస్కర్త అని పేర్కొన్నారు.2973లో సత్యశోధక్ సమాజం అనే సంస్థను స్థాపించి, కుల వ్యవస్థకు వ్యతిరేకంగా గులాంగిరీ గ్రంధాన్ని రాసినట్లు గుర్తు చేశారు. మానవ హక్కుల సూత్రాలపై అవగాహన కల్పించి, స్వేచ్ఛ సమానత్వం కోసం జీవితాంతం ఉద్యమించినట్లు చెప్పారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి పౌరుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల మాజీ అధ్యక్షులు సరిగొమ్ముల రాజేందర్ ,మండల నాయకులు పాముకుంట చందర్ , రాజమౌళి, టేకు లక్ష్మయ్య ,గౌడ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం తిరుపతి, బీసీ సంఘాల నాయకులు అంకం నరసయ్య, మల్లేష్, మటికే శివాజీ తదితరులు పాల్గొన్నారు.




## మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగించాలి

**మాజీ ఎంపీటీసీ పప్పుల విజయలక్ష్మి సంజీవయ్య**

**పాఠశాల విద్యార్థులకు పరీక్ష సామాన్ల పంపిణీ**

చిట్యాల, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:




అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేసిన మహోన్నత వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే అని మండలంలోని గిద్దె ముత్తారం మాజీ ఎంపీటీసీ పప్పుల విజయలక్ష్మి సంజీవయ్య అన్నారు. గ్రామంలోని ఉన్నత పాఠశాలలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు . జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎంపీటీసీ పప్పుల విజయలక్ష్మి సంజీవయ్య హాజరై మాట్లాడారు . విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టపడే చదివి తల్లిదండ్రుల ఆశయాలను అమలు చేయాలని పిలుపునిచ్చారు. జ్యోతిరావు పూలే ను ఆదర్శంగా తీసుకుని ఆయన ఆశయాలను కొనసాగించాలని కోరారు. అనంతరం విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, అంగన్ వాడి టీచర్లు, వార్డు మెంబర్లు కారుకూరి సాంబయ్య, మోరే జ్యోతి రవీందర్, గ్రామ పెద్దలు ఆకుల చేరాలు, ఆవుల ఐలయ్య, మారపల్లి సిద్దు, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు వాసాల ప్రభాకర్, నాయకులు బండారి రాజు, మోర్ పవన్, బందెల శ్రీనివాస్, బుర్ర సురేష్, కృష్ణవంశీ, పాల్గొన్నారు.

## బైకు దొంగతనం కేసులో ఒకరు అరెస్ట్

టేకుమట్ల ఏప్రిల్ 11 ప్రభాతవార్త:

టేకుమట్ల మండలంలోని గరిమెళ్ళపల్లి గ్రామంలో బైక్ దొంగతనం చేసిన వ్యక్తిని శనివారం అరెస్టు చేసినట్లు. చిట్యాల సిఐ మల్లేష్ యాదవ్ తెలిపారు. గర్మిళ్లపల్లిగ్రామంలో నల్లబెల్లి రవీందర్ ఇంటి ముందు పార్క్ చేసి ఉన్న హీరో హోండా గ్రామర్ బైక్ పోయిన విషయం తెలిసిందే. కాగా టేకుమట్ల ఎస్సై అమూల్య శనివారం ఉదయం సుమారు 10 గంటలకు టేకుమట్ల గ్రామ శివారులోని పోచమ్మ గుడి వద్ద అనుమానాస్పదంగా గుర్తించి వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారణ చేయగా. నిందితుడు గుడిదే గోపి!!తేజ (40) కులం: గౌడ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కృష్ణా జిల్లా చందుర్లపాడు గ్రామానికి చెందిన వ్యక్తి మేస్త్రి పని కోసం వచ్చారు. టేకుమట్ల మండలంలోని గరిమెళ్ళపల్లి గ్రామంలో మధ్యాహ్నం ఎవరు లేని సమయంలో నల్లబెల్లి రవీందర్ ఇంటి ముందు పార్కు చేసి ఉన్న హీరో హోండా గ్లామర్ బైక్ తాళం అదే బైక్ ముందు ట్యాంక్ కవర్లో ఉండడం చూసి దొంగతనం చేసినట్లు నిందితుడు ఒప్పుకున్నాడు. నిందితుడి వద్ద నుండి బైక్ ను స్వాధీనం చేసుకుని సీజ్ చేసి నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై అమూల్య తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సతీష్, కానిస్టేబుల్ మహేందర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మహాత్మ జ్యోతిరావుపూలే జయంతి

**-పూలే విగ్రహానికి**

**నివాళులు అర్పించిన ఎమ్మెల్యే**

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:

మహాత్మ జ్యోతిరావుపూలే జన్మదినాన్ని పురస్కరించుకొని శనివారం మున్సిపాలిటీలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ స్థానిక పూలే విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కులరహిత సమాజ స్థాపన కోసం ఎనలేని కృషిచేశారని, స్త్రీ సాధికారత, మహిళా విద్య కోసం నిరంతరం పాటుపడ్డారన్నారు. 1873లో బలహీన వర్గాల హక్కుల కోసం సత్యశోధక్ సమాజ్‌ను స్థాపించిన మహానీయుడు పూలే అని కొనియాడారు.



1848లో పూణేలో తన సతీమణి సావిత్రిబాయి పూలేతో కలిసి బాలికల విద్యకోసం మొదటి పాఠశాలను స్థాపించారన్నారు. 1888లో సామాజిక సేవలకు గుర్తింపుగా మహాత్మ అనే బిరుదును సొంతంచేసుకున్నారు. బడుగు బలహీన వర్గాల్లో ఆత్మస్థైర్యం కల్పించి వారి హక్కుల కోసం పోరాడిన నాయకుల్లో ప్రముఖులు అని, వితంతు పునర్వివాహాలను ప్రోత్సహించారు. సమానత్వం, విద్యా విస్తరణ, మహిళాల సాధికారత కోసం పూలే చేసిన కృషి నేటికి స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జ్యోతి, వైస్ చైర్మన్ సోమన్న, గిరిజన సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపకులు గుగులోతు కిషన్‌నాయక్, టీపీసీసీ ఎస్టీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ వెంకట్‌నాయక్, వార్డు కౌన్సిలర్ చిదిరాల అరుణ, సీనియర్ నాయకులు చిదిరాల జ్ఞానేశ్వర్, వెంకన్న, పార్టీ నాయకులు పాల్గొన్నారు.




## నేడే ఇంటర్ ఫలితాలు

**-మీసేవా వాట్సప్ ద్వారా ఫలితాలు**

మహబూబాబాద్ రూరల్,ఏప్రిల్11,ప్రభాతవార్త:

నేడు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియెట్ పరీక్షలు విడుదల అవనున్నాయి. తెలంగాణ వాట్సప్ మీసేవాలో 580కి పైగా సేవలు అందుబాటులో ఉంటాయి. విద్యార్థులు 8096958096 నెంబర్‌కు వాట్సప్‌లో సందేశం పంపడం ద్వారా తమ ఫలితాలు పొందవచ్చన్నారు. మీసేవా వాట్సప్ సేవలు సులభతరం కోసం ఈ ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చింది.

## మున్సిపాలిటి అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

మహబూబాబాద్ టౌన్,ఏప్రిల్11,ప్రభాతవార్త:



మహబూబాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధ కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యం అని మున్సిపల్ చైర్‌పర్సన్ గుగులోతు జ్యోతి అన్నారు. ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్‌లో భాగంగా శనివారం పట్టణంలోని 15,28వ వార్డులలో డ్రైనేజీలో పేరుకపోయిన చెత్తను పంచాయతీ సిబ్బందితో తొలగింపజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పట్టణ ప్రజల ఆరోగ్యమే తమ లక్ష్యమని అందుకు అనుగుణంగా పట్టణంలోని చెత్తను తొలగిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటి నిల్వ లేకుండా చేసుకోవాలని, మున్సిపాలిటీ ట్రాక్టర్లలో తడి, పొడి చెత్తను వేసి పట్టణ అభివృద్ధికి సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, వైస్ చైర్మన్ సూర్నపు సోమయ్య, వార్డు కౌన్సిలర్ రాజు, బాబు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్, జవాన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ కోదండరామాలయంలో రామకోటి ప్రారంభం

బయ్యారం,ఏప్రిల్11,ప్రభాతవార్త:



బయ్యారం మండల కేంద్రంలోని రామాలయ కమిటీ ఆధ్వర్యంలో రామకోటి రాయడం మొదలైందని ఆలయ అర్చకులు సుదర్శన చారున యలు శనివారం తెలిపారు. రామ కోటి రాయాలనుకునే వారు ఆలయానికి వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చని తెలిపారు. రామ రామ అని కోటిసార్లు రాయడాన్నే రామకోటి అంటారని ఈ రెండక్షరాల నామం రాయడం వలన ఎన్నో జన్మల పుణ్యం కలుగుతుందని అర్చకులు తెలిపారు. రామకోటి రాయడం ముక్కోటి ఏకాదశి, ప్రతి నెలలో వచ్చే పునర్వసు నక్షత్రం, ఏకాదశి, పౌర్ణమి మంగళ, గురువారాల్లో కార్తీకమాసం, మాఘమాసం, వైశాఖ మాసాల్లోని ముఖ్యమైన రోజుల్లో రామకోటి రాయడం మొదలుపెట్టి విశేష ఫలాలు అందుతాయని సుదర్శనాచార్యులు తెలిపారు. రామకోటి పూర్తి అయిన తర్వాత ఆ పుస్తకాలను పట్టుకొని వెళ్లి అయోధ్య రామ మందిరంలో సమర్పిస్తామని ఆలయ అర్చకులు తెలిపారు. వెంకటేశ్వరరావు, పెద్దినేని వెంకటేశ్వర రావు, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ పేరును తొలగిస్తే ఆందోళనలు చేపడుతాం

మరిపెడ,ఏప్రిల్11,ప్రభాతవార్త:



మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం పేరులో గాంధీ పేరును తొలగిస్తే దేశవ్యాప్తగా ఉద్యమాలు చేపడుతామని కేకేసి రాష్ట్ర సహాయ కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని అబ్బాయిపాలెం, గాలివారిగూడెం, లచ్చతండా, బాల్నె ధర్మారం, బాల్యతండా, ఆనేపురం, గిరిపురం తదితర గ్రామాల్లో విస్తృతంగా పర్యటిస్తూ ఉపాధి కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ కార్మిక చట్టాల సవరణ పేరుతో కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా మారుస్తుందని విమర్శించారు. తక్షణమే పేరు మార్పును ఉపసంహరించుకోవాలన్నారు. మండలపార్టీ అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, ఒంటికొమ్ము యుగంధర్‌రెడ్డి, విజయ్, సోమన్న, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో దాహార్తి తీర్చే చలివేంద్రం ఏర్పాటు

మరిపెడ,ఏప్రిల్11,ప్రభాతవార్త:

ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో బాటసారులు, ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలకు ఎంతో ఉపయోగపడుతాయని బాల వికాస సంస్థ సెంటర్ మేనేజర్ గంధసిరి ఉపేంద్ర అన్నారు. శనివారం మున్సిపాలిటి కేంద్రంలో బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో మరిపెడ గ్రామానికి చెందిన పెండెం యాకయ్య ఉమా తాత పెండెం లక్ష్మయ్య జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవిలో ప్రయాణికులు, ప్రజల దాహార్తిని తీర్చేందుకు గ్రామాల్లో చలివేంద్రాల ఏర్పాటు చేపడుతున్నామని తెలిపారు. బాల వికాస సంస్థ ప్రతి సంవత్సరం పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజానికి సేవలందిస్తుందని పెర్కొన్నారు. అనంతరం యాకయ్య మాట్లాడుతూ వేసవిలో ప్రజలకు సేవ చేసే అవకాశం రావడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సహా కోఆర్డినేటర్ జుజ్జూరి ఉపేంద్ర, కవిత, లీడర్లు శాంతమ్మ, భారతమ్మ, రాజేశ్వరి, సరోజనమ్మ, గ్రామ పెద్దలు, యువత, సభ్యులు పాల్గొన్నారు.




## అక్షరాస్యతకు జ్యోతిబా పూలే ఎనలేని కృషి

**-సర్పంచ్ బొల్లి జయంతివెంకటకృష్ణ**

బయ్యారం,ఏప్రిల్11,ప్రభాతవార్త:



మహిళా అక్షరాస్యతకు కృషిచేసిన మహోన్నత వ్యక్తి జ్యోతిబా పూలే అని జగ్గుతండా సర్పంచ్ బొల్లి జయంతివెంకటకృష్ణ అన్నారు. జ్యోతిబాపూలే జయంతని పురస్కరించుకొని శనివారం పంచాయతీలో పూలే దంపతులు విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జయంతి మాట్లాడుతూ మహిళల కోసం సతీమణి సావిత్రి బాయి పూలేతో కలిసి మొట్టమొదటి పాఠశాలను నెలకొల్పిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. సమాజంలో సమానత్వం, విద్య, న్యాయం కోసం జీవితాన్ని అంకితం చేసిన మహానీయుడు అని తెలిపారు. ప్రధానంగా మహిళల విద్యకు ఆయన చేసిన సేవలు అపూర్వమైనవన్నారు. అణగారిన వర్గాలకు న్యాయం చేయాలనే లక్ష్యంతో సత్యశోధక్ సమాజాన్ని స్థాపించారని గుర్తుచేశారు. ఒక మహనుభావుడని గుర్తు చేసుకోవడం మాత్రమే కాదని, ఆయన చూపిన మార్గాన్ని అనుసరించడం అందరి బాధ్యత అన్నారు. ఉప సర్పంచ్ గుంజ వీరస్వామి, వార్డు సభ్యులు పట్టం సావిత్రి, కంథ్రాతి యాకేష్, పావని, దుర్గారావు, రాఘవేంద్ర, పంచాయతీ సెక్రటరీ, గ్రామ పెద్దలు, బీసీ సంఘాల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## జామా మసీదు నూతన కమిటీ ఎన్నిక

గార్ల,ఏప్రిల్11,ప్రభాతవార్త:





గార్ల జామా మసీదు సభ్యులు శనివారం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా షేక్ బుడాన్, ఉపాధ్యక్షులుగా యాకుబ్‌పాషా, ఎం.డి సలీం, షబ్బీర్‌ఖాన్, ఫరాన్, ఇమ్రాన్, ప్రధాన కార్యదర్శిగా రహీంఖాన్, సహాయ కార్యదర్శులుగా మౌలానా, మదర్, మౌలానా, పాషా, కార్యదర్శులుగా అక్బర్ బాషా, ఈజాజ్, అబ్దుల్ వదూద్, జాన్‌ఖాన్, మునీర్, షరీఫ్, కోశాధికారిగా జుల్ఫికర్ అలీ, 20మందిని కార్యవర్గ సభ్యులుగా, గౌరవ సలహాదారులుగా ఖదీర్‌బాబా, హకీం, అబ్దుల్ ఖదీర్, జిలాని, అబ్దుల్ సత్తార్, యాకుబ్‌జాని, పఠాన్ బలే షాహిద్‌ఖాన్, పఠాన్, మీరా లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మసీదు అభివృద్ధికి, సభ్యుల సంక్షేమానికి కృషిచేస్తామని నూతన కార్యవర్గం తెలిపింది.

# విజ్ఞాన్ హైస్కూల్‌లో ఘనంగా గ్రాడ్యుయేషన్ వేడుకలు

**ప్రాథమిక విద్యే విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పునాది**

**సర్టిఫికెట్లు ప్రదానం చేసిన ప్రిన్సిపాల్ గంజి అర్చన రెడ్డి**

*ఇనుగుర్తి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:*

ఇనుగుర్తి మండల కేంద్రంలోని విజ్ఞాన్ హైస్కూల్‌లో శనివారం కిండర్ గార్టెన్ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే వేడుకలను అత్యంత అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా చిన్నారులు తమ ప్రీప్రైమరీ స్థాయిని పూర్తిచేసుకుని ప్రాథమిక విద్యా దశలోకి విజయవంతంగా అడుగుపెట్టారు. ఈ సందర్భంగా ఉన్నత తరగతులకు ప్రమోట్ అయిన విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపాల్ గంజి అర్చన రెడ్డి గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లను ప్రదానం చేసి, వారి తొలిదశ ప్రాథమిక విద్యకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి జీవితంలో ప్రాథమిక విద్యా దశ ఎంతో కీలకమైనదని, ఇది వారి బంగారు భవిష్యత్తుకు బలమైన పునాది లాంటిదని స్పష్టం చేశారు. ఎంతో అనుభవం, అంకితభావం, మరియు ప్రత్యేక శిక్షణ పొందిన ఉపాధ్యాయుల పర్యవేక్షణలో విద్యార్థులు విద్యాభ్యాసం





కొనసాగించడం వల్ల వారు ఉన్నత శిఖరాలను అధిరోహి ంచగలరని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఉన్నత తరగతులకు ప్రమోట్ అయిన ఆనందంలో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ముఖ్యంగా విద్యార్థులు తమ స్వీయ పరిచయాన్ని (సెల్ఫ్ ఇంట్రడక్షన్) అనర్గళంగా ఇంగ్లీషులో చెబుతూ తమ నైపుణ్యాలను ప్రదర్శించడం తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను విశేషంగా ఆకట్టుకుంది. విద్యార్థులు ఈ స్థాయిలో పురోగతి సాధించడంలో కీలక పాత్ర పోషించిన గిజుబాయ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్ జన్ను సుప్రియను ఈ సందర్భంగా ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం వెనగండ్ల చంద్రమోహన్, తోట అనిత, బోళ్ళ సుజాత, పింగిలి రమాదేవి, కారంపూరి అనూష, ఉడుత శ్వేత, కదిరి రమ్యలతో పాటు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# కోమటిపల్లి అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక

**అధ్యక్షుడిగా లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శిగా ఈర్య నాయక్**

*ఇనుగుర్తి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:*

కోమటిపల్లి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీని శనివారం నాడు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అడ్ హాక్ కమిటీ అధ్యక్షులు, సర్పంచ్ జాటోతు హరిచంద్ నాయక్ పర్యవేక్షణలో గ్రామ పెద్దలు, యువకుల సమక్షంలో ఈ ఎన్నికల ప్రక్రియ జరిగింది. అధ్యక్షుడిగా మరెపాక లక్ష్మీ ్మ నారాయణ, ప్రధాన కార్యదర్శిగా బానోత్ ఈర్య నాయక్, కోశాధికారిగా నిమ్మల వెంకన్న ఎన్నికయ్యారు. అలాగే ఉపాధ్యక్షులుగా తరుణ్, అనిల్, రమేష్.. సహాయ కార్యదర్శులుగా రాజు, వచ్చి రామ్, శ్రీనివాస్, యాకమూర్తి ఎన్నికైనట్లు నిర్వాహకులు ప్రకటించారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మద్దెల బిక్షపతి, ప్రజా ప్రతినిధులు, నాయకులు శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకా ంక్షలు తెలిపారు. అనంతరం నూతన నాయకులు మాట్లాడుతూ.. తమపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్న ప్రతి ఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞ తలు తెలిపారు. యువతను ఐక్యంగా ముందుకు నడిపించి గ్రామంలో సామాజిక చైతన్యం తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తామని ధీమా వ్యక్తం చేశారు. అంబేద్కర్ కలలు కన్న సమసమాజ స్థాపనకు తమ వంతు కృషి చేస్తామని, ఆపదలో ఉన్న పేదలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు పప్పుల వెంకన్న(108), తమ్మడపల్లి కుమార్, గుజ్జునూరి బాబురావు, దార్ల రామ్మూ ర్తి, కూరెల్లి సతీష్, రావుల మల్లేశం, చిన్నాల కట్టయ్య, పప్పుల వెంకన్న (టీచర్), వల్లంల మురళి, జెల్ల ప్రశాంత్, మల్లయ్య, శ్రీనివాస్, బూర రజిని తదితం ులతో పాటు పెద్ద



# కాంగ్రెస్ కార్యకర్త సుధాకర్ కుటుంబానికి అండగా పార్టీ నాయకులు

**బాధిత కుటుంబానికి రూ. 52 వేల ఆర్థిక సాయం అందజేత**

*ఇనుగుర్తి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:*

గ్రామానికి చెందిన చురుకైన యువ కాంగ్రెస్ కార్యకర్త పొన్నం సుధాకర్ ఇటీవల మృతి చెందగా స్థానిక కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, నాయకులు శనివారం నాడు బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సుధాకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి



నివాళులర్పించారు. ఈ విపత్కర పరిస్థితుల్లో కుటుంబానికి అండగా నిలుస్తూ, తక్షణ ఖర్చుల నిమిత్తం పార్టీ నాయకులంతా కలిసి పెద్ద మొత్తంలో 52 వేల రూపాయలను కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కోమటిపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి సుధాకర్ నిరంతరం శ్రమించాడని కొనియాడారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేసే ఒక మంచి కార్యకర్తను కోల్పోవడం పార్టీకి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. సుధాకర్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని, ఏ ఆపద వచ్చినా తామున్నామని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్, పాత తండా సర్పంచ్ ఇస్లావత్ నరేష్, మాజీ సర్పంచ్ రావుల మల్లేశం, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నిమ్మల వెంకన్న, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొట్టం చరణ్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లం అజయ్ ముదిరాజ్ లతో పాటు వార్డు సభ్యులు ఎస్.కె జానీ, పూజారి లింగన్న, పోలేపాక ప్రభాకర్ లు పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ నాయకులు గుగులోత్ మహేందర్, వెంకన్న, దొండ శ్రీను, పూజారి అశోక్, గోసుల మల్లేష్, మహేష్, ఆరెందుల రాజు, సతీష్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల ధ్రువతార పూలే

**ఇనుగుర్తి మండల వ్యాప్తంగా ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి**

*ఇనుగుర్తి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:*

సామాజిక విప్లవకారుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఇనుగుర్తి మండల వ్యాప్తంగా శనివారం ఘనంగా జరిగాయి. మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ఆయన చిత్రపటాలకు ప్రజాప్రతినిధులు, అధికారులు, యువజన సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో పార్థసారథి ఆధ్వర్యంలో పూలేకు నివాళులర్పించారు. అలాగే ఇనుగుర్తి గ్రామ పంచాయతీలో సర్పంచ్ తమ్మడపల్లి కుమార్, కోమటిపల్లిలో సర్పంచ్ మద్దెల బిక్షపతి , రాముతండాలో సర్పంచ్ భూక్య మీటూ నాయక్, లాలుతండాలో సర్పంచ్ భూక్య లక్షి ్మ వెంకన్నల నేతృత్వంలో వేడుకలు నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ సెంటర్ తో పాటు చిన్ననాగారం, చిన్నముప్పారం, కోమటిపల్లి గ్రామాల్లో అంబేద్కర్ యువజన సంఘం ప్రతినిధులు పూలే చిత్రపటాలకు పూలాభిషేకం చేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. సమాజంలో అణగారిన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడిన ధ్రువతార పూలే అని కీర్తించారు. అక్షర జ్ఞానంతోనే బడుగుల బతుకులు మారుతాయని నమ్మి, వారిలో చైతన్యం తీసుకురావడానికి ఆయన చేసిన కృషి అనన్య సామాన్యమైనదన్నారు. సామాజిక న్యాయం కోసం పూలే చేసిన సుదీర్ఘ పోరాటాన్ని ఎన్నటికీ మరువలేమని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో పంచాయతీ కార్యదర్శులు, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, యువకులు పాల్గొన్నారు.






# రాము తండాలో బదిలీ అయిన పంచాయతీ కార్యదర్శులకు ఘన సన్మానం

*ఇనుగుర్తి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:*

నూతనంగా ఏర్పాటైన రాము తండా గ్రామ పంచాయతీ పరిధిలో గతంలో విధులు నిర్వర్తించి, ఇటీవలే ఇతర గ్రామాలకు బదిలీపై వెళ్లిన పంచాయతీ కార్యదర్శులకు శనివారం నాడు ఘనంగా వీడ్కోలు, సన్మాన కార్యక్రమం నిర్వహించారు. రాము తండా గ్రామ సర్పంచ్ భూక్య మీటు నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఇనుగుర్తి ఎంపీడీఓ



పార్థసారథి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామ అభివృద్ధిలో విశేష కృషి చేసిన మాజీ పంచాయతీ కార్యదర్శులు వినోద్, వాణి, మరియు రాజు లను సర్పంచ్ మరియు గ్రామస్తులు ప్రత్యేకంగా ఆహ్వానించారు. గ్రామంలో వారు అందించిన సేవలను కొనియాడుతూ వారిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీడీఓ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సాధారణ ప్రక్రియ అని, అయితే వారు పనిచేసిన చోట ప్రజల మన్ననలు, ప్రేమాభిమానాలు పొందడమే నిజమైన గుర్తింపు అని అన్నారు. బదిలీ అయినప్పటికీ వారి సేవలను మరువకుండా, ప్రత్యేకంగా పిలిపించి సన్మానించిన సర్పంచ్ ని, గ్రామస్తులను ఆయన ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. ఈ ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో వార్డు మెంబర్ లకావత్ రమేష్, రేషన్ డీలర్ రాజు, మాజీ సర్పంచ్ రామన్న, లకావత్ సంతోష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఇస్లావత్ వెంకన్న, ఫీల్డ్ అసిస్టెంట్ జరుపుల సీతారాం, అంగన్వాడీ టీచర్లు, రాజు, బానోతు వెంకన్న, బానోతు సోమన్నలతో పాటు తండా ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చిన్ననాగారంలో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు వినతి

*ఇనుగుర్తి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:*

చిన్ననాగారం గ్రామంలోని స్థానిక ప్రాథమిక పాఠశాల ఆవరణలో రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ అంబేద్కర్ యువజన సంఘం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి రూపారాణికి, అలాగే స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులకు నాయకులు దరఖాస్తును సమర్పించారు. భావితరాలకు మరియు విద్యార్థులకు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలు, ఆయన దేశానికి చేసిన సేవలు ఎల్లప్పుడూ స్ఫూర్తినిచ్చేలా ఉండాలనే సదుద్దేశంతోనే పాఠశాల ప్రాంగణంలో విగ్రహాన్ని నెలకొల్పాలని నిర్ణయించినట్లు యువజన సంఘం నాయకులు తెలిపారు. విద్యాశాఖ అధికారులతో పాటుగా స్థానిక గ్రామ సర్పంచ్, గ్రామ పంచాయితీ కార్యదర్శి మరియు పాలకవర్గ సభ్యులకు సైతం విగ్రహ ఏర్పాటు విషయంపై విజ్ఞప్తి చేశామని వారు పేర్కొన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సానుకూలంగా స్పందించి, విగ్రహ ప్రతిష్టాపనకు అవసరమైన అనుమతులను త్వరితగతిన మంజూరు చేసి తమ వంతు సహకారం అందించాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం గ్రామ కమిటీ బాధ్యులు చెడుపాక యాకూబ్, బైరు శ్రీనివాస్, బాలాజీ నాయక్, గుజ్జునూరి బాబురావు, మాజీ సర్పంచ్ గాయపు జైపాల్ రెడ్డి, మునిగంటి కుమార్, బేతమల్ల చంద్రయ్య, గుర్రం వెంకన్న, చెడుపాక వెంకన్న, అయిలయ్య, ముత్తయ్య, కొమురయ్య, సభ్యులు, స్థానిక యువకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



## మిత్రుని కుటుంబానికి సాయం

*గూడూరు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త*

అకాల మరణానికి గురైన చిన్ననాటి మిత్రుడి కుటుంబానికి ఆర్థికసాయమందించి అతని మిత్రబృందం తమ స్నేహబంధాన్ని



చాటుకున్నారు. మండలంలోని గోవిందాపురం గ్రామానికి చెందిన మల్లిఖార్జున్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా గూడూరు హైస్కూల్‌లో అతనితోపాటు చదువుకున్న 2001-02 ఎస్ఎస్‌సి బ్యాచ్ మిత్రులు శనివారం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.76వేల ఆర్థికసాయమందించారు. కార్యక్రమంలో యాకాంబరం, శివ, సురేందర్, శ్రీనివాస్, నవీన్, రాజు, కరుణాకర్, యాకుబ్‌పాషా, బీరయ్య, వెంకటేశ్వర్లు, రాజేందర్, మోహన్, రాంసింగ్, సమ్మయ్య, రమేష్, సుధాకర్, లక్ష్మీ, సత్రాం, వెంకన్న, శంకర్, స్వామి, హరికృష్ణ, బిచ్చ, బాలు పాల్గొన్నారు.

## గౌడ యూత్ అధ్యక్షుడిగా అనిల్

*గూడూరు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త*

గూడూరు పట్టణ గౌడ యూత్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికను శనివారం నిర్వహించారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా కప్పల అనిల్, పానుగంటి అజయ్, ఉపాధ్యక్షుడిగా పానుగంటి రామకృష్ణ, కార్యదర్శులుగా





బత్తిని శంకర్, సమ్మెట చాణక్య, కోల రంజిత్, కోశాధికారిగా పూజరి సందీప్, కార్యవర్గ సభ్యులుగా బొల్లికొండ రాజు, భీమగాని వేణు, బుర్ర అజయ్, పుల్లూరు భాస్కర్, సమ్మెట రఘు, కప్పల వంశీకృష్ణ, ఊడుగుల మురళి, బుర్ర రాజు, మేర్గు నరేష్, వడ్లకొండ రాము, బాలకృష్ణ, నలమాస సుధాకర్, గౌరవ అధ్యక్షులుగా కన్న వెంకటేశ్వర్లు, తండ హరీష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు అసోసియేషన్ ప్రకటించింది. ఎన్నిక ప్రక్రియలో స్థానిక గౌడ పెద్దలు పలువురు పాల్గొన్నారు.

## బీఎస్‌పీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే జయంతి

*ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :*

బహుజన విద్యార్థి సంఘం(బి.యస్.ఫ్) ఆధ్వర్యంలో మహనీయులు మహాత్మా జ్యోతిభా పూలే జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కాకతీయ యూనివర్సిటీ లోని దూరవిద్య ఆవరణలో ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బి.ఎస్.ఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు బొట్ల మనోహర్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబాపూలే సమాజంలో సమానత్వం, విద్యాప్రాధాన్యత, మహిళల సాధికారతకోసం చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆలోచనలు నేటికీ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. సమాజంలో వర్ణ వివక్షతకు వ్యతిరేకంగా దళిత బహుజన గిరిజన మహిళలు వారువిద్య ద్వారానే ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని ఆలోచించిన గొప్పఆలోచన పరుడని ఆయన సంఘ సంస్కర్తగా అనేక రుగ్మతలను రూపుమాపిన గొప్ప వ్యక్తి మహాత్మ జ్యోతిబాపూలే అన్నారు. ఆయన భార్య సావిత్రిబాయి పూలేతో కలిసి మహిళలకోసం పాఠశాలలను స్థాపించి విద్యనేర్పిన విద్య ప్రధాత అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బి.ఎస్.ఎఫ్ నాయకులు గడ్డం కృష్ణ కాంత్, దాసరి అఖిల్, అత్తం సునీల్, భాగ్యరాజ్, నవీన్ యాదవ్,పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## మొక్కజొన్న రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి జిల్లా కలెక్టర్

*కేసముద్రం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త*

కేసముద్రం వ్యవసాయ మార్కెట్ ను కలెక్టర్ శనివారం సందర్శించారు, మార్కెట్ కు వచ్చిన మొక్కజొన్న లను వెంట వెంటనే కొనుగోలు చేసి



తరలించాలని, రైతుకు సంబంధించి వివరాలను మార్క్ఫెడ్ సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేసి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు,మార్కెట్లో అంతర్గత సిబ్బందిని హమాలీలను పెంచుకొని కాంటాలను చేసి లోడింగ్ చేయాలని, అవసరం ఉన్న చోట మక్కల కొనుగోళ్ల కేంద్రాలకు ప్రతిపాదనలు వెంటనే పంపాలని సూచించారు,కలెక్టర్ వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ గంటా సంజీవరెడ్డి, వ్యవసాయ శాఖ అధికారిని సరిత, స్థానిక తహసిల్దార్ జి. వివేక్, ఎంపీడీవో, మార్కెట్ కమిటీ సెక్రటరీ మార్కె హెడ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గూడూరులో జ్యోతిరావుపూలే జయంతి

*గూడూరు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త*

ప్రముఖ సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతీరావుపూలే 199వ జయంతిని శనివారం గూడూరులో జరుపుకున్నారు. ఈమేరకు బిసి సంఘాల



ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో బిసి రాజ్యాధికార సమితి రాష్ట్ర నాయకుడు పెడకాసు కుమారస్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జ్యోతీరావుపూలే చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘాలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు నూకల సురేందర్, నూకల ఉపేందర్, గుండెబోయిన మల్లేష్, ఆరె వీరన్న, జలగం సంపత్‌రావు, రాసమల్ల వెంకటేశ్వర్లు, నామని సదానందం, శ్రీను, మాజీ ఎంపిటిసి కత్తి స్వామి, భుద్ర, కృష్ణ, సీనియర్ జర్నలిస్టు ముక్తవరం సత్యనారాయణ, హెచ్చు శివకృష్ణ పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన సర్పంచ్

*గూడూరు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త*

మండలంలోని గుండెంగ గ్రామంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆ గ్రామ సర్పంచ్ బోడ రాజమ్మ శనివారం ప్రారంభించారు. స్థానిక గ్రామపంచాయతి కార్యాలయ సమీపంలో ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. అనంతరం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహాత్మ జ్యోతీరావుపూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుగులోతు మంజుల, వార్డు సభ్యులు అజ్మీర బిక్కు, నరేష్, విజయ, బోడ శ్రీను, మాజీ ఎంపిటిసి బోడ కిషన్, మాజీ సర్పంచ్ చీకటి శ్రీనివాస్, చీకటి వీరన్న, నర్సింహ, రవి, బాలు, కారోబార్ కుమారస్వామి పాల్గొన్నారు.









## ఉపాధ్యాయుడికి డిటిఎఫ్ సాయం

*కొత్తగూడ, ఏప్రిల్ 11, ప్రభాత వార్త*

ఇటీవల ఎన్నికల విధి నిర్వహణలో బ్రెయిన్ స్ట్రోక్ కు గురైఉపాధ్యాయుడు కుంజ శ్రీనివాస్ ను డిటిఎఫ్ కొత్తగూడ, గంగారం మండలాల బాధ్యులు శనివారం కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయనకు రూ. 27850లు తమ వంతుగా ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా డిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు నెల్లుట్ల భాస్కర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు వెంటనే నగదు రహిత హెల్త్ కార్డులను ఇవ్వాలని



ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడ, గంగారం మండల అధ్యక్షులు చాట్ల పోట్టయ్య, బానోతు శ్రీనివాస్ లతోపాటు జె . జుమ్మేలాల్, చాట్ల నాగేశ్వరరావు, లక్కాకుల. రమేష్, దశరథ్ కుమార్ ,కోటి ,వాసం ప్రభాకర్ ,వాసం ప్రమీల, దన్సరి. లక్ష్మణ్, బానోత్ వెంకన్న వున్నారు.

## ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఒకరికి గాయాలు

*కొత్తగూడ, ఏప్రిల్ 11, ప్రభాతవార్త*

!!మండలంలో రోడ్డు ప్రమాదాలు ప్రతి నిత్యం పదుల సంఖ్యలో కంకర రోడ్డు కారణంగా ద్విచక్ర వాహనదారులు అదుపు తప్పి రోడ్డు ప్రమాదాల బారిన పడి గాయలపాలవుతున్నారు. అధికారుల నిర్లక్ష్యం సామాన్యుల ప్రాణాల మీదకు తెస్తోంది. చక్రాల తండా మార్గమధ్యలో శుక్రవారం రాత్రి చక్రాల తండాకు గ్రామానికి చెందిన మాలోతు శ్రీను అనే వ్యక్తి, ఎంచగూడెం వెళ్ళి తన పని ముగించుకొని తిరిగి వస్తుండగా చక్రాల తండా సమీపంలో ఘోర ప్రమాదానికి గురయ్యాడు. కంకర రోడ్డుపై ద్విచక్ర వాహనం అదుపుతప్పడంతో శ్రీను కిందపడిపోయాడు. ఈ ప్రమాదంలో అతనికి తలకు తీవ్ర గాయాలు కావడమే కాకుండా, ముక్కు భాగంలో కంకర రాళ్లు బలంగా తగలడంతో తీవ్ర రక్తస్రావమైంది. సమాచారం అందుకున్న 108 సిబ్బంది క్షతగాత్రుడిని వెంటనే కొత్తగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అయితే, అక్కడ వైద్యాధికారులు ఎవరూ అందుబాటులో లేకపోవడంతో పరిస్థితి విషమించింది. విధి నిర్వహణలో వైద్యాధికారుల నిర్లక్ష్యంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం బాధితుడిని నర్సంపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. బిటి రోడ్డు పనులు సకాలంలో పూర్తి చేయకుండా, రోడ్డుపై కంకర పోసి వదిలేయడం వల్లే ఈ ప్రమాదాలు జరుగుతున్నాయని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రతిరోజూ పదుల సంఖ్యలో ద్విచక్ర వాహనదారులు ఇక్కడ అదుపుతప్పి గాయపడుతున్నా అటు కాంట్రాక్టర్ గానీ, ఇటు అధికారులు గానీ పట్టించుకోవడం లేదని మండిపడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వైద్యాధికారులపై చర్యలు తీసుకోవాలని, అలాగే పెండింగ్‌లో ఉన్న రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజల ప్రాణాలు కాపాడాలని మండల ప్రజలు వేడుకుంటున్నారు.



# జిల్లాలో గ్రామాల భద్రతకు కొత్త అడుగు

## - ప్రతీ గ్రామంలో సీసీటీవీ కెమెరాల ఏర్పాటుపై అవగాహన

## -డీసీపీ రాజమహేంద్రనాయక్




**జనగామ టౌన్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** ప్రతీ గ్రామంలో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు ద్వారా గ్రామాల్లో భద్రత మరింత బలోపేతం అవుతుందని, నేరాల నియంత్రణకు ఎంతో ఉపయోగపడుతుందని, అలాగే అనుమానాస్పద వ్యక్తుల కదలికలను సులభంగా గుర్తించవచ్చునని డీసీపీ రాజమహేంద్రనాయక్ సూచించారు. శనివారం డీసీపీ రాజమహేంద్రనాయక్ ఏసీపీ పండరి చేతన్ నితిన్, సీఐ సత్యనారాయణ ఒడ్డెలతో కలిసి జనగామ పరిధిలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా నిర్వహించిన సమావేశంలో గ్రామాల్లో సీసీటీవీ కెమెరాల ఏర్పాటుపట్ల అవగాహన కల్పించారు.

**- గ్రామాల్లో సీసీటీవీ కెమెరాల ప్రయోజనాలు..:**

ప్రతీ గ్రామంలో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు తప్పనిసరి చేస్తే నేరాల నియంత్రణలో ఆధునిక సాంకేతికత వినియోగాన్ని దృష్టిసారించవచ్చునన్నారు. గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తులను తక్షణమే గుర్తించే అవకాశం, వారి కదలికలపై నిఘాపెంపు, చోరీలు, వాహన దొంగతనాలను ముందుగానే నివారించే అవకాశం, నేరాలు జరిగితే దర్యాప్తు వేగవంతంగా నిర్వర్తించడం జరుగుతుందని, గ్రామాల్లో ప్రజల భద్రతకు ప్రాధాన్యత చోటుచేసుకుంటుందన్నారు.

**- సీసీటీవీ ఏర్పాట్లపై అధికారుల సూచనలు..:**

గ్రామాల్లో ముఖ్యప్రదేశాల్లో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలని డీసీపీ సూచించారు. ముఖ్యంగా గ్రామ ప్రవేశ, నిష్క్రమణ రహదారుల్లో, అదేవిధంగా ప్రధాన కూడళ్ల, గ్రామాల్లోని పాఠశాలలు, దేవాలయాలు వంటి ప్రదేశాలతోపాటు రద్దీగా ప్రజలు ఉండే ప్రదేశాల్లో కెమెరాల నిర్వహణ బాధ్యతలను గ్రామస్థాయిలో కమిటీలకు అప్పగించాలని సూచించారు.

**- ప్రజాప్రతినిధుల స్పందన..:**

సమావేశంలో పాల్గొన్న అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు సీసీటీవీ కెమెరాల ఏర్పాటు నిర్ణయానికి పూర్తి మద్దతు ప్రకటించారు. గ్రామాల అభివృద్ధి, భద్రతకోసం ఇది కీలకమని వారు పేర్కొన్నారు. త్వరలోనే తమ గ్రామాల్లో సీసీటీవీ వ్యవస్థ అమలు చేసేందుకు చర్యలు ప్రారంభిస్తామని వారు హామీ ఇచ్చారు.

**- భవిష్యత్ కార్యాచరణ..:**

గ్రామాల వారీగా ప్రణాళికలు సిద్ధం చేసుకుని ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు ముఖ్య నాయకులతో కలిసి నిధుల సమీకరణపై చర్చలు జరిపి సీసీటీవీ కెమెరాల ఏర్పాటుకు కార్యాచరణ అమలు చేయాలని సూచించారు. జనగామ జిల్లాలో ఈ నిర్ణయం గ్రామీణ భద్రతకు కొత్త దిశగా నిలవనుందని, సాంకేతిక పరిజ్ఞానం ద్వారా నేరాలను అరికట్టడం, ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించడం లక్ష్యంగా పోలీసులు ముందడుగు వేస్తుండటంపట్ల ప్రజలు సంతోషం వ్యక్తంచేస్తున్నారు. సమావేశంలో ఎస్ఐలు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

---

# దేవస్థానం అభివృద్ధికి పాటుపడుతూ భక్తుల విశ్వాసాన్ని నిలబెడతాం

## ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసిదేవస్థానం చైర్మన్ ధర్మకర్తలు..

**మహాదేవపూర్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త**



ఇటీవల నూతనంగా ఎన్నికైన శ్రీ కాళేశ్వరముక్తీశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ అవధాని మోహన్ శర్మ, ధర్మకర్తలు హైదరాబాద్‌లోని మంత్రి కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ అవధాని మోహన్ శర్మ మాట్లాడుతూ.. తమపై ఉంచిన నమ్మకానికి తగిన విధంగా కాళేశ్వరం దేవస్థాన అభివృద్ధికి కృషి చేస్తామని, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ ఆలయ ప్రతిష్ఠను పెంచేందుకు పాటుపడతామని తెలిపారు. స్వామివారికి సేవ చేసే అవకాశం కల్పించిన మంత్రి శ్రీధర్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ భక్తుల విశ్వాసాన్ని నిలబెడతామని, ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం అందిస్తామని మంత్రికి హామీ ఇచ్చారు. కాగా, ఈ నెల 13న రేపు ఉదయం 9:30 గంటలకు శ్రీ కాళేశ్వరముక్తీశ్వర స్వామి దేవస్థానంలో నూతనంగా ఎన్నికైన చైర్మన్, ధర్మకర్తల ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా జరుగనుందని చైర్మన్ అవధాని మోహన్ శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు గంధసిరి సత్యనారాయణ, సుంకరి సీతయ్య, మంచినీళ్ల దుర్గయ్య, బీసుల నరసయ్య, కుంభం పద్మ తదితరులు పాల్గొన్నారు.



---

# మహిళల విద్యకు జ్యోతిరావు పూలే కృషి మరువలేనిది

## సర్పంచ్ హసీనాబాను అక్బర్ ఖాన్

## మహాదేవపూర్ లో ఘనంగా పూలే జయంతి వేడుకలు

**మహాదేవపూర్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త**

మహాదేవపూర్ మండల కేంద్రంలో జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా జయంతి వేడుకలు సర్పంచ్ హసీనాబాను అక్బర్ ఖాన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విగ్రహానికి నివాళులు అర్పించి జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ మాట్లాడుతూ.. జ్యోతిరావు పూలే సమాజంలో సమానత్వం, విద్యా ప్రాధాన్యత, సామాజిక న్యాయం కోసం చేసిన సేవలు ఎన్నటికీ మరువలేనివని అన్నారు. మహానుభావుడు మహిళల విద్యకు చేసిన కృషి అందరికి ఆదర్శమని, యువత పూలే ఆలోచనలను అనుసరించాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాపు మాట్లాడుతూ..జ్యోతిరావు పూలే సిద్ధాంతాలు సమాజాన్ని ముందుకు నడిపే మార్గదర్శకాలు అని అన్నారు పేదలు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలను గుర్తు చేస్తూ ప్రతి ఒక్కరూ విద్య ద్వారా అభివృద్ధి సాధించాలని సూచించారు. గ్రంథాలయాల ద్వారా జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తుంగల శ్రీజ, పంచాయతీ కార్యదర్శి కల్పన, వార్డు సభ్యులు నల్లబుగ సమ్మయ్య, ఆశర్ ఖురేషి, మహమ్మద్ బిన్ అలీ, ఎండి నయిమొద్దీన్, గడ్డం వెంకటేశ్వర స్వామి, మాజీ ఎంపీపీ రాణిబాయి, మాజీ ఎంపీటీసీ సుధాకర్ , మాజీ సహకార సంఘం చైర్మన్ సల్ల తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు.



---

# కాటారం ట్రైబల్ బాల్స్‌లో డ్రగ్స్ అవగాహనా కార్యక్రమం

## ప్రజా పాలన 99 రోజుల్లో మాదక ద్రవ్యాలపై హెచ్చరిక

## విద్యార్థులకు మద్య వ్యసన నిరోధ కార్యక్రమం

**కాటారం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త**



ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల పాలనలో భాగంగా ఈరోజు కాటారం మండలంలోని ట్రైబల్ వెల్ఫేర్ బాయ్స్ కాటారం నందు మదక ద్రవ్యల గురించి అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో స్థానిక వైద్యధికారి డాక్టర్ ఎం మోనిక మాట్లాడుతూ...డ్రగ్స్ (మత్తు పదార్థాలు) వాడకం వల్ల కలిగే దుష్ప్రభవాల గురించి తెలియచేసారు. ఈ కార్యక్రమం లో స్థానిక వైద్యాధికారి డాక్టర్ మోనిక,ప్రిన్సిపాల్ సోమా నాయక్,వైస్ ప్రిన్సిపాల్ మాధవి,ఏఎన్ ఎం శ్యామలత, ప్రీతీ, ఆశలు స్వరూప రాణి, లత మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# గో సంరక్షణ మనందరి బాధ్యత

## దేశవ్యాప్తంగా గోవధను నిషేధించాలి

## భూనేటి కిషన్ రెడ్డి

**బయ్యారం,ప్రభాత వార్త,ఏప్రిల్ 11.**



ఆవును జాతీయ జంతువుగా ప్రకటించాలని,గోవధను అంతం చేయాలని, సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని ,గో సంరక్షణ మనందరి బాధ్యత దేశవ్యాప్తంగా గోవధను నిషేధించాలని, ప్రతి సంవత్సరం గో గౌరవ దినోత్సవం నిర్వహించి జాతీయ స్థాయిలో గౌరవం ఇవ్వాలని గో మాత గౌరవ ప్రచార యాత్ర నిర్వాహకులు భూనేటి కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు.గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 27న జిల్లాలోని అన్ని తహశీల్దార్ కార్యాలయాల్లో వినతి పత్రాలు అందజేయాలని నాయకులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు తుమ్మల శ్రీనివాస్ రావు,కురియాల చంద్రయ్య,అడపు జై,నరేష్,పృథ్వి తదితరులు పాల్గొన్నారు.

---

# త్రివేణి తీరంలో హైకోర్టు జడ్జి మాధవి దేవి తండ్రి ఆస్తి నిమజ్జనం

**మహాదేవపూర్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలోని పవిత్ర త్రివేణి సంగమ క్షేత్రంలో తెలంగాణ హైకోర్టు జడ్జి మాధవి దేవి తండ్రి అస్తి నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.త్రివేణి తీర్థ పురోహితులు మాడుగుల పవన్ శర్మ, వెల్ది రఘురామ్ శర్మల నేతృత్వంలో ఈ కార్యక్రమం సాగింది. ముందుగా జడ్జి మాధవి దేవి త్రివేణి సంగమంలో పవిత్ర స్నానాలు చేసి, తండ్రి చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం పిండాలను త్రివేణి నదిలో నిమజ్జనం చేశారు.కార్యక్రమం ముగిసిన తర్వాత హైకోర్టు జడ్జి మాధవి దేవి హరిత హోటల్‌లో సేదతీరి, హైదరాబాదుకు తిరిగి పయనించారు.ఈ సందర్భంలో తహసీల్దార్ సత్యనారాయణ, ఆలయ ఈఓ ఎస్ మహేష్,కాళేశ్వరం, మహాదేవపూర్ ఎస్సైలు గన్ రెడ్డి తమాషా రెడ్డి, కె. పవన్ కుమార్, దేవస్థానం జూనియర్ అసిస్టెంట్ దూది శ్రీనివాస్ తదితరులు జడ్జి మాధవి దేవి వెంట ఉన్నారు.



# వికలాంగులకు అన్నింట 5 శాతం రిజర్వేషన్ కల్పించాలి

**నల్లబెల్లి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త**

ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు ఉపాధి కల్పన ఉద్యోగ అవకాశాలలో వికలాంగులకు ఐదు శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నల్లబెల్లి సబ్ పోస్ట్ ఆఫీస్ ద్వారా తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టు సాంబయ్య రిజిస్టర్ పోస్ట్ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బట్టు సాంబయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందించే ప్రభుత్వ సంక్షేమ పథకాలు,ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకంలో



వికలాంగులకు తప్పనిసరి ఐదు శాతం రిజర్వేషన్ కల్పించాలని ఆయన కోరారు. వికలాంగులకు అందించే పరికరాలతో పాటు ప్రతి నెల అందించే ఆసరా పెన్షన్లను 4వేల నుండి 6వేలు పెంచి ప్రత్యేక బీమా సౌకర్యాన్ని ప్రభుత్వం మానవతాదృక్పథ్యంతో కల్పించాలని ఆయన కోరారు. సమాజంలో సముచిత స్థానం కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగాలని ఆయన పేర్కొన్నారు. ఉద్యోగ ఉపాధి అవకాశాలతో పాటు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించి వికలాంగులను ఆర్థిక బలోపేతం చేయాలని ముఖ్యమంత్రికి వినతి పత్రాన్ని అందజేయడం జరిగిందన్నారు. పెరుమాండ్ల పాల్, సుదర్శన్, స్థానిక ఎస్ పి ఎం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునిగా చరణ్ సింగ్

**నల్లబెల్లి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీ నల్లబెల్లి మండల అధ్యక్షునిగా మండలంలోని అరవయ్యపల్లి శివారు బిల్లానాయక్ తండాకు చెందిన మాలోతు చరణ్ సింగ్ ను ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పేర్కొన్నారు. పార్టీ కష్టకాలంలో సైతం జెండా ఎత్తుకొని పార్టీ ఎజెండే పరమావధిగా ఉంటూ ప్రజల మధ్యలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముందుకు సాగుతున్న చరణ్ సింగ్ మండల పార్టీ అధ్యక్షుడు కావడం పట్ల ఆ పార్టీలోని మండల కార్యకర్తలు నాయకులు హర్షం వ్యక్తం చేశారు. తనపై నమ్మకంతో మండల పార్టీ అధ్యక్ష పదవిని అందించిన నర్సంపేట ఎమ్మెల్యే





దొంతి మాధవ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. తన పదవికి సహాయ సహకారాలు అందించిన నాయకులకు కార్యకర్తలకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. మండలంలోని కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అనునిత్యం కృషి చేస్తానని చరణ్ సింగ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి, నాయకులు మాలోతు రమేష్, చార్ల శివారెడ్డి, కడదురి కటయ్యా, బత్తిని మహేష్, మాసంపల్లి అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# మక్కల కొనుగోలు తాత్కాలిక నిలిపివేత

**నర్సంపేట, ఏప్రిల్ 11, ప్రభాతవార్త**



నర్సంపేట మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేస్తున్న మక్కల కొనుగోలును తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు మార్కెట్ కమిటి చైర్మన్ పాలాయి శ్రీనివాస్ తెలిపారు. మార్కెట్ యార్డులో మొక్కజొన్న నిల్వలు సరిపడా ఉన్నాయని రైతులు తమ మొక్కజొన్నలు పోసుకోవడానికి కనీసం స్థలం సరిపడా లేనందు. వాతావరణ పరిస్థితులు కూడా అనుకూలంగా లేని కారణంగా తాత్కాలికంగా కొనుగోళ్లను నిలిపివేస్తున్నట్లు తెలిపారు. మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేసిన మొక్కజొన్న బస్తాలు ఇప్పటి వరకు యాభైవేలు నిల్వ ఉన్నాయన్నారు. ఎవరైనా రైతులు మార్కెట్‌కు మక్కజొన్నలు తీసుకొస్తే ఆరబోయటానికి స్థలం లేనందున రైతులు గమణించాలన్నారు. తిరిగి కొనుగోలు విషయమై ప్రకటించే వరకు రైతులు మార్కెట్ యార్డుకు మక్కజొన్నలు తీసుకురాకూడదని తెలిపారు.

# ఘనంగా పూలే జయంతి వేడుకలు

**నర్సంపేట, ఏప్రిల్ 11, ప్రభాతవార్త**



పట్టణంలోని జ్యోతిబాపూలే ప్రాంగణం వద్ద మహాత్మ జ్యోతిబాపూలే 199వ జయంతి వేడుకలను బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు నర్సంపేట నియోజకవర్గం ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దళిత ప్రజా సంఘాల జేఏసీ బిఆర్‌పి పార్టీ, ఆర్పిఐ పార్టీ వివిధ కుల సంఘాలు పాల్గొన్న ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీసీ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ పి.గోపాల్ హాజరయ్యారు. అనంతరం బీసీ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ గోపాల్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్, ముదిరాజ్ ఓ బి సి వరంగల్ జిల్లా చైర్మన్ ఓర్సు తిరుపతి, బీసీ సంఘం జిల్లా నాయకులు మండల శ్రీనివాస్, దళిత రత్న జాతీయ నాయకులు కల్లేపల్లి ప్రణయ్ దీప్ మాదిగ, దళిత ప్రజా సంఘాల జేఏసీ కన్వీనర్ గద్ద వెంకటేశ్వర్లు, బీసీ పవర్ రాష్ట్ర అధ్యక్షులు ఆబోతు రాజు యాదవ్ పూల మాలలు వేయగా బిఆర్‌పి రాష్ట్ర పార్టీ అధ్యక్షులు బుర్రి సాగర్ ఆర్పిఐ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జన్ను సాంబయ్య బహుజన సంఘాల నాయకులు అందే రవి, జన్నురవి లతో పాటు వివిధ కుల సంఘాల నాయకులు పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# ఘనంగా జ్యోతిరావుపూలే జయంతి



**బచ్చన్నపేట, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :**

బచ్చన్నపేట మండలకేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్, పూలేవిగ్రహ ప్రతిష్టాపన కమిటీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. మహాత్మ జ్యోతిరావుపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పైసా రాజశేఖర్, అల్వాలరాజు, పడమటి కేశపురం మాజీ సర్పంచ్ గిద్దల రమేష్, టిడిపి రాష్ట్రనాయకులు అల్లాదుర్గం వెంకటేష్, ఎమ్మెస్పీ మండల ఇన్‌చార్జ పాకాల కుమారస్వామి, మాజీ సర్పంచ్ నల్లగొని బాలకిషన్ గౌడ్, బిఎస్పీ మండలఅధ్యక్షులు తమ్మిడి నవీన్, యూత్ నాయకులు మల్యాల అఖిల్‌మాల, బల్లపు యాదగిరి, గిర్రబోయిన బాలసిద్ధులు, తేలుకంటి శ్రీనివాస్, గంగారబోయిన సమ్మయ్య, పిన్న సురేందర్, తమ్మిడి మహేందర్, ఎండీ షంషీర్, గంధమల్ల రాజు, పంబాల మల్లేష్ పాల్గొన్నారు.

**– రెవెన్యూ శాఖ అధ్వర్యంలో..:**



రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహాత్మ జ్యోతిరా వుపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఐ మున్వర్, రెవెన్యూ శాఖ సిబ్బంది, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

**– బీఎస్పీ ఆధ్వర్యంలో..:**

బచ్చన్నపేటలో బీఎస్పీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తమ్మిడి నవీన్ కుమార్, ఉపాధ్యక్షులు మల్యాల రమేష్, ప్రధాన కార్యదర్శి గొల్ల ఆనంద్, గంధమాల భాస్కర్, కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గ అధ్యక్షురాలు గంధమాల నవనీత హాజరయ్యారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన పెద్ది



**నల్లబెల్లి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త**

మండలంలోని లెంకాలపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఈరబోయిన రవి లక్ష్మి దంపతుల కుమార్తె అక్షిత రవికుమార్‌ల వివాహ వేడుకలకు హాజరైన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించారు. వీరి వెంట స్థానిక సర్పంచ్ కస్తూరి విజయలక్ష్మి రవీందర్, మాజీ సర్పంచ్ గన్నెబోయిన చేరాలు గౌడ్, గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొత్తపెల్లి అశోక్, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది



**నర్సంపేట, ఏప్రిల్ 11, ప్రభాతవార్త**

పట్టణంలోని మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్, మాజీ ఫ్లోర్‌లీడర్ గుంటి కిషన్ తండ్రి గుంటి ఐలయ్య మృతిచెందగా మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పరామర్శించి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, మాజీ ఎంపీపీ, క్లస్టర్ బాధ్యులు, కౌన్సిలర్స్,మాజీ కౌన్సిలర్స్, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు, యువజన విభాగం ప్రధాన కార్యదర్శి, మహిళా విభాగం బాధ్యులు,పట్టణ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# నర్సంపేట కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడిగా వంశీకృష్ణ

**నర్సంపేట, ఏప్రిల్ 11, ప్రభాతవార్త**



కాంగ్రెస్ పార్టీ నర్సంపేట పట్టణ కమిటి నూతన అధ్యక్షుడిగా పంబి వంశీ కృష్ణ ఎన్నికయ్యారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి వీరాభిమానిగా ఉంటూ పార్టీలో చురుకైన కార్యకర్తగా పేరు తెచ్చుకున్న వంశీకృష్ణ పట్టణ కమిటీ వర్కింగ్ ప్రసిడెంట్‌గా కొనసాగుతున్నారు. ఆయనను పట్టణాధ్యక్షునిగా నియమిస్తూ శనివారం పార్టీ అదిష్టానం ప్రకటించింది. ఈ సందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి అధ్యక్ష పదవి ఇచ్చిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం పార్టీ అభివృద్ధి కోసం పనిచేస్తానని తన ఎన్నికకు సహకరించిన నాయకులందరికి కృష్ణజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు.

# కొన్నె గ్రామసమస్యలపై ఎమ్మెల్యేను కలిసిన లక్ష్మణ్‌గౌడ్



**బచ్చన్నపేట, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :**

హైదరాబాదులో ఎమ్మెల్యేపల్లా రాజేశ్వర్‌రెడ్డిని కొన్నె గ్రామ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ పిఎసిఎస్ డైరెక్టర్ వేముల లక్ష్మణ్‌గౌడ్ కలిసి వినతిపత్రం అందజేశారు. కొన్నె గ్రామంలోని రెండుప్రధాన వాగులపైన కల్వర్టు నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయించాలని, కల్వర్టుల ఏర్పాటుకు ఎమ్మెల్యే పల్లా కృషి చేయాలని కోరారు. కొన్నె గ్రామంలో పాటిమీద నుండి కొత్తకుంటపోయే దారిలో వాగుమీద కల్వర్టు నిర్మాణం, కొన్నెనుండి పుల్లగూడం పోయేదారిలో వాగుమీద కల్వర్టు నిర్మాణం సమస్యను పరిష్కరించాలని, గ్రామంలో ఉన్న పడమటి చెరువువర్షపు నీటితో నిండిన లేదా గోదావరి జలాలతో నింపిన రెండు వాగులు దాటాలంటే రైతుల ఇబ్బందులకు గురవుతున్నారని తెలియజేశారు. మీరు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఇట్టి రెండు వాగులపైన కల్వర్టు నిర్మాణం చేయించాలని కోరారు.

# జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలి



**ఆత్మకూరు ప్రభాత వార్త ఏప్రిల్ 11**

జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలి .పూలే ఎజెండా దేశానికి ఎంతో అవసరమని ఆత్మకూరు పిఎసిఎస్ మాజీ చైర్మన్ పరకాల నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షులు ఎరుకొండ రవీందర్ గౌడ్ అన్నారు.శనివారం మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు నిర్వహించారు. మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆధిపత్య వర్గాలు తమ దోపిడి విధానాలకు సామాన్య ప్రజల సమ్మతిని రాబట్టడం కోసమే కృత్రిమంగా చాతురు వర్ణ వ్యవస్థను సృష్టించారని, అందులో దోపిడి చేసే వారికి పై స్థానాలనూ అంటగట్టి సంపద సృష్టి కర్తలైన శ్రామిక వర్గాలకూ శుద్రులు, అతి శూద్రులు అనే పేర్లు తగిలించారని అన్నారు.ఆధిపత్య వర్గాల దురాగతాలను నిరోధించడానికి శ్రామిక వర్గ ప్రజలలో చైతన్యం తీసుకురావడానికి ఫూలే 1873 సెప్టెంబర్ 24న సత్యశోధక్ సంస్థను స్థాపించాడని, నిమ్న వర్గాల ప్రజలను కుల దోపిడీ నుంచి విముక్తి చేయడంతో పాటు రైతులు కూలీలను హక్కుల కోసం సంఘటిత పరిచేందుకు ఈ సంస్థ ద్వారా ఫూలే విశేషంగా కృషి చేశాడని అన్నారు.విద్యా విజ్ఞానం ద్వారానే శూద్ర, అతిశూద్రులు తమ హక్కులను నిలబెట్టుకోగలరని గుర్తించి వారి విద్యా వ్యాప్తి కోసం ప్రత్యేక పాఠశాలలను ఏర్పరచిన మహా నాయకుడు పూలే అని అన్నారు. భారతీయ మహిళా లోకానికి మరియు దళిత వర్గాల స్త్రీలకు విద్య అందాలనే ఉద్దేశంతో వారికోసం ప్రత్యేక పాఠశాలలు నడిపిన మహానుభావుడు జ్యోతిరావు పూలే అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాగెల్లి సామెల్ ,కాంగ్రెస్ నాయకులు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పరికిరాల వాసు, కిసాన్ సెల్ అధ్యక్షులు రేవూరి జయపాల్ రెడ్డి, ప్రచార కార్యదర్శి అలువాల రవి ,మూల ప్రసాద్ ,అంజలి రమేష్ ,కోల రమేష్ , కొమ్ము సరోజన, ఆత్మకూరు వీరేందర్, పాత్రికేయులు పెరుమాండ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# నీరుకుళ్ళలో ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**ఆత్మకూరు ప్రభాతవార్త .ఏప్రిల్ 11,**

హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలంలోని నీరుకుళ్ళ గ్రామంలో శనివారం రోజున మహాత్మా జోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా గ్రామస్తులందరూ కలిసి జరుపుకున్నారు .ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలు అన్ని కుల సంఘాల నాయకులు యువకులు అందరూ కలిసి ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రముఖ సోషల్ సైంటిస్ట్ మేడ ప్రవీణ్ మాట్లాడుతూసమాజంలో కులవివక్ష, స్త్రీల అణచివేత, మూడనమ్మకాలపై మొదటిసారిగా బహిరంగంగా పోరాటం చేసిన మహానీయులు మహాత్మా జోతిరావు పూలే. ఆయన ఆలోచనలు, పోరాటం నేటికీ మనకు మార్గదర్శకం.. మహాత్మా జోతిరావు పూలే నిమ్నకులాల వారికి, స్త్రీలకు విద్య అందించడానికి దేశంలోనే తొలి పాఠశాలలు స్థాపించిన మహోన్నత సంఘ సంస్కర్త పూలే. కులవ్యవస్థ, సామాజిక దోపిడీకి వ్యతిరేకంగా తిరుగుబాటు బావుటా ఎగురవేసిన తొలి తరం విప్లవకారుడు. ఆయన తన భార్య సావిత్రిబాయికి చదువు చెప్పి ఆమెను తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్దడం, వితంతు వివాహాలను ప్రోత్సహించడం, అంటరానితనం నిర్మూలన కోసం పోరాటం చేయడం వంటి ఎన్నో సంస్కరణలు చేపట్టారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో సామాజిక స్ఫూర్తిదాత కొంగర ప్రశాంత ,గ్రామ సర్పంచ్ తడక నీరజ శ్రీనివాస్ , ఉత్సవ కమిటీ కన్వీనర్ పిట్టల రాజమోళి, మాజీ సర్పంచులు ఉడుత మహేందర్, ఆర్షం బలరాం, వార్డు సభ్యులు ఆర్షం మధుకర్, మానగాని రాకేష్, మాల మహానాడు మండల అధ్యక్షులు పసుల లక్షీ ్మనారాయణ, రిపోర్టర్ వంగేటి ప్రభాకర్, మహిళా సంఘాల వి ఓ ఏ సూరం రాధా గ్రామస్తులు తదితరులు అందరు పాల్గొన్నారు.



# హనుమకొండ అశోక జంక్షన్ వద్ద ఘనంగా పూలే జయంతి వేడుకలు

**ఏప్రిల్ 11, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

: హనుమకొండ ఆశోక్ జంక్షన్, మున్సిపాలిటీ కార్యాలయం వద్ద మహాత్మ జ్యోతిరావు పూలే 200వ జయంతి సందర్భంగా ఎ.ఐ.టి.యు.సి., టి.యం.ఆర్.పి.యస్. దళిత బహూజన జె.ఏ.సి., మున్సిపల్ యూనియన్స్ ఆధ్వర్యంలో రాజారపు భాస్కర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా టి.ఎం.ఆర్.పి.యస్. అధ్యక్షులు బోట్ల బిక్షపతి మాదిగ జె.ఏ.సి. గౌరవ అధ్యక్షులు ఏల్పుల ధర్మరాజు ఏ.ఐ.టి.యు.సి. జిల్లా అధ్యక్షులు వేల్పుల సారంగపాణి యాదవ్ మాట్లాడుతూ, మహాత్మ జ్యోతిరావు పూలే గారి జయంతి సందర్భంగా మున్సిపల్ కార్మికులకు స్ఫూర్తినిచ్చే విధంగా పూలే గారి సమాజ సేవను గుర్తు చేశారు.పూలే గారు కుల వ్యవస్థను వ్యతిరేకించి, స్త్రీల విద్య, దళితులుబహుజనులు, కార్మికులు, రైతులు, అణగారిన వర్గాల హక్కుల కోసం నిరంతరం కృషి చేశారు. వారు సత్యశోధక సమాజం స్థాపించి, సమానత్వం, సామాజిక న్యాయం, విద్య ద్వారా సమాజాన్ని



మార్చాలని స్ఫూర్తి నిచ్చారు. ప్రస్తుతం మున్సిపల్ కార్మికులు, సఫాయి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, హక్కులు, మెరుగైన జీవన పరిస్థితుల కోసం పోరాడాలంటే పూలే గారి ఆదర్శాలు, సమాజ సేవా దృక్పథం నుంచి చైతన్యం పొందాలని వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ..బొట్ల రమేష్, దళిత బహుజన జేఏసీ అధ్యక్షులు వక్కల రాణాసాగర్, బొక్క ఏలియా, దామేర రాజు ఏ. ఎల్ల స్వామి, డి. దామోదర్, ఐ.ఎన్.టి.యు.సి. నాయకులు సుధాకర్, చీకటి ప్రకాష్, లక్షి ్మ, వెంకటమ్మ, రాణి, సుమలత, రజిత, మరియు మున్సిపల్ జవాన్లు, సఫాయి కార్మికులు పాల్గొన్నారు

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి

**ఏప్రిల్ 11, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:వర్కింగ్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికై జర్నలిస్టుల సంక్షేమ సంఘం(జె ఎస్ ఎస్ రి. నెం. 914/2015) పాటుపడుతుందని జర్నలిస్టుల సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు మానసాని కృష్ణారెడ్డి అన్నారు. శనివారం హైదరాబాదులోని బోడుప్పల్ లో గల ఆ సంఘం రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర కమిటీని వారు అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు మానసాని కృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 40 వేల మంది జర్నలిస్టులు ఉన్నారని, జర్నలిస్టుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అక్రిడేషన్ల ప్రక్రియ శాశ్వతం కాదని పేర్కొన్నారు. అక్రిడేషన్ ఒక్కటే జర్నలిస్టు సమస్య కాదని ఇంటి స్థలాల సమస్య కూడా ఉన్నదని అన్నారు. హెల్త్ కార్డులు, జర్నలిస్టుల పిల్లలకు విద్యాసంస్థలలో రాయితీల విషయం తదితర ముఖ్యమైన అంశాల సాధనకు సమావేశంలో నిర్ణయం తీసుకోవడం జరిగింది. భవిష్యత్తులో జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారానికి జర్నలిస్టులు అందరూ ఏకతాటి పైకి వచ్చి ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం రాష్ట్ర కమిటీని ప్రకటించారు. రాష్ట్ర





అధ్యక్షులుగా తక్కెళ్ళపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా కానుగంటి రాజు, ఉపాధ్యక్షులుగా నూటంకి ప్రభాకర్, దుగ్గల ప్రకాష్, కార్యవర్గ సభ్యులుగా శ్రీకాంత్ యాదవ్, బత్తుల సతీష్, సూరపాక రాజు, సామల విజయ్, మహిళా అధ్యక్షురాలుగా శాగంటి మంజుల తోపాటు మరికొంతమందిని రాష్ట్ర కార్యవర్గంలోకి తీసుకోవడం జరిగిందని తెలిపారు. రానున్న రోజుల్లో మరింత మందిని రాష్ట్ర కార్యవర్గంలోకి తీసుకుంటామని అన్నారు. సమావేశంలో గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు బాలేశం, రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# ప్రభుత్వ బడిబాటకు ప్రైవేటు విద్యార్థు లా

## ఫోటోలకే పరిమితమైన బడిబాట.

**హసన్ పర్తి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త.**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమాన్ని హసన్ పర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తోతూ మంత్రంగా నిర్వహిస్తూ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులచే ఫోటోలు దిగుతూ బడిబాట కార్యక్రమాన్ని ముగిస్తున్నట్లు గ్రామంలో తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. శనివారం కేవలం కార్పొరేటర్ మెప్పు పొందడం కోసమో లేక బడిబాట కార్యక్రమం నిర్వహిస్తున్నాము అని చెప్పడం కోసమో అన్నట్లుగా కార్పొరేటర్ ఇంటి ముందు నుంచి వెళుతున్న సెయింట్ మేరీస్ ఉన్నత పాఠశాల విద్యార్థులచే ఫోటోలు దిగి కార్యక్రమాన్ని ముగించడం చూస్తే ఉపాధ్యాయుల పనితనం పై గ్రామస్తులు ముక్కున వేలు వేసుకుంటున్నారు. గ్రామంలో విస్తృతంగా తిరుగుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని చెప్పాల్సిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కేవలం ఫోటోల కోసమే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వ్యవహరించడం వారి పనితనానికి నిదర్శనమని పలువురు



వాపోతున్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను, విద్యార్థులకు అందిస్తున్న ప్రోత్సాహకాలను తల్లిదండ్రులకు వివరించే ప్రభుత్వ పాఠశాలలో సంఖ్యను పెంచడం బడిబాట ఉద్దేశం గా చెప్పబడుతుంది. కానీ హసన్ పర్తి ప్రభుత్వం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు దీనికి విరుద్ధంగా రోడ్లపై కనిపిస్తున్న ప్రైవేటు పాఠశాలల విద్యార్థులచే ఫోటోలు దిగి కార్యక్రమాన్ని ముగించడం సోషనీయం. ఇప్పటికైనా ఉపాధ్యాయులు గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ ఉద్దేశాన్ని విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించి విద్యార్థుల సంఖ్యను పెంచుకోవాలి విద్యావేత్తలు సూచిస్తున్నారు. తూతూ మంత్రంగా బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించి ఉచిత విద్యను విద్యార్థులకు దూరం చేయరాదని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

# భవిష్యత్ తరాలకు మార్గదర్శి జ్యోతిరావు పూలే

## విద్యా విప్లవానికి నాంది పలికిన పూలే దంపతులుప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**అడ్డగూడూరు, ఏప్రిల్ 11 (ప్రభాత వార్త)**

:మండలంలో ధర్మారం గ్రామంలో మహనీయుడు జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా నూతన విగ్రహాన్ని శనివారం ప్రభుత్వ విప్ లు బీర్ల ఐలయ్య, వేముల వీరేశంతో కలిసి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ప్రభుత్వ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలిచే మహనీయుడు జ్యోతిరావు పూలే అని పేర్కొన్నారు. ఆయన తన సతీమణి సావిత్రిబాయి పూలేకు విద్య నేర్పించి భారతదేశంలో తొలి మహిళా గురువుగా నిలిపారని తెలిపారు. సమాజంలో విద్య ప్రాముఖ్యతను గుర్తించి పాఠశాలలు స్థాపించి ప్రజలను విద్యావైపు నడిపించిన మహోన్నతుడు అని కొనియాడారు.అలాగే బి.ఆర్. అంబేద్కర్ కు జ్యోతిరావు పూలే ఆలోచనలు మార్గదర్శకంగా నిలిచాయని అన్నారు. జ్యోతిరావు పూలే అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.విగ్రహావిష్కరణ సభలో విప్ వేముల వీరేశం మాట్లాడుతూ జ్యోతిరావు పూలే త్యాగం వలన సమాజంలోని అసమానతలు తొలగి సమానత్వం నెలకొనే దిశగా మార్గం ఏర్పడిందని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో ముందువరుసలో పోరాటం చేసిన నన్ను గుర్తించి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చిందని, అనంతరం ప్రజలు నన్ను ఎమ్మెల్యేగా గెలిపించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, నల్గొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పూనా కైలాస్ నేత, యాదాద్రి జిల్లా మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు అండే సంజీవ రెడ్డి, వ్యవసాయ కమిటీ సభ్యుడు చెవిటి వెంకన్న, సర్పంచ్ మేకల మేరీ ఆనంద్, మండల అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి, మోత్కూరు మార్కెట్ చైర్మన్ విమల, మోత్కూరు మున్సిపాలిటీ చైర్మన్ స్వరూప, మాజీ పీఏసీఏస్ చైర్మన్ నిరంజన్ రెడ్డి, సర్పంచ్లు అంబేద్కర్, శ్రీకాంత్, రమేష్, ఉపసర్పంచ్ నరేశ్, విగ్రహ కమిటీ సభ్యులు మందుల నరసింహ, కప్పల రమేష్, లక్ష ్మణ్ చారి,పూర్ణచందర్, పాపయ్య, దాసరి బిక్షం, వంగాల శివ తదితరులు పాల్గొన్నారు



# కలెక్టర్ కార్యాలయంలో మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలు

**పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..**

భూపాలపల్లి టౌన్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త: సమాజంలో సమానత్వం స్థాపనకు, విద్యా విస్తరణకు అపార కృషి చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతి బా పూలే అని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పేర్కొన్నారు. జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో శనివారం ఐడిఓసి కార్యాలయంలో మహాత్మా జ్యోతి బా పూలే 200వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే గండ్ర




సత్యనారాయణ రావు, మహాత్మా జ్యోతి బా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూలే గారి ఆలోచనలు నేటి సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని, ముఖ్యంగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం సాధనలో ప్రతి ఒక్కరూ ఆయన ఆదర్శాలను అనుసరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, బిసి అభివృద్ధి అధికారి ఇందిర, బీసీ సంఘాల ప్రతినిధులు సత్యనారాయణ, తిరుమల చారి, భద్రయ్య, సంపత్, సతీష్, వివిధ బీసీ సంఘాల ప్రతినిధులు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు..

## పూలే ఆశయ సాధనకు కృషిచేయాలి

**-సర్పంచ్ సరస్వతిరాందాస్‌నాయక్**

బయ్యారం, ఏప్రిల్11, ప్రభాతవార్త:



సామాజిక తత్వవేత్త మహాత్మజ్యోతిబా పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషిచేయాలని సింగారం సర్పంచ్ సపవత్ సరస్వతి రాందాస్‌నాయక్ అన్నారు. జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా సింగారం పంచాయతీ కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సరస్వతి రాందాస్ మాట్లాడుతూ సామాజిక చైతన్యం కోసం పూలే చేసిన సేవలు అదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు చుంచు అనిల్‌కుమార్, మనీషా అశోక్, లాల్యానాయక్, బద్రునాయక్, రవి, మహేష్‌నాయక్, వెంకటేష్, వీరన్న, సురేష్, శంకర్, బాబురావు, వంశీ, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## మహాత్మజ్యోతిరావుపూలేకు ఘన నివాళులు

బయ్యారం, ఏప్రిల్11, ప్రభాతవార్త:



మహాత్మజ్యోతిరావువూలే జయంతి సందర్భంగా జిల్లా కిసాన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పెద్దినేని వెంకటేశ్వరరావు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావుపూలే సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి చేసిన సేవలు అమూల్యమని పెర్కొన్నారు. సమానత్వం, విద్యా విస్తరణ, మహిళాల సాధికారత కోసం పూలే చేసిన కృషి నేటికి స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషిచేయాలని పిలుపునిచ్చారు. వారి ఆశయాలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.



## అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మజ్యోతిరావుపూలే

గార్ల, ఏప్రిల్11, ప్రభాతవార్త:

సామాజిక సమానత్వానికి పునాది వేసిన మహానుభావుడు, అణగారిన వర్గాల అభ్యున్నతికై ఆహర్నిశలు కృషిచేసిన ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావుపూలే అని సర్పంచ్ బానోత్ పార్వతి హతిరాంనాయక్ అన్నారు. పూలే జయంతిని పురస్కరించుకొని స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలోని మహాత్మ జ్యోతిరావుపూలే విగ్రహాలకు కాంగ్రెస్ నాయకులు, ప్రముఖులతో కలసి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా విద్యకు మార్ఘదర్శకులని, అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆహర్నిశలు కృషిచేసి విద్యా వెలుగులు పంచిన గొప్ప మహానుబావుడు మహాత్మ జ్యోతిరావుపూలే అన్నారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు, రాంసింగ్, శంకర్, చిన్ని, కిషన్, బుజ్జిబాబు, ఇస్తారి, సంపత్, కుమార్‌గౌడ్, యాకుబ్‌పాషా, బాబులాల్, బాబన్న, భాస్కర్, సిబ్బంది రమేష్, దాసు, మధు పాల్గొన్నారు.

## పూలే ఆశయ సాధనే మనందరి లక్ష్యం కావాలి

**ఉత్సవ కమిటీ చైర్మన్ జనగామ కరుణాకర్ రావు**

కాటారం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త



భారతదేశంలో కుల వివక్షను రూపుమాపి, అణగారిన వర్గాల అభ్యున్నతికి మరియు మహిళా విద్య కోసం తన జీవితాంతం కృషి చేసిన మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయ సాధన కోసం మనమందరం పునరంకితం కావాలని మహనీయుల ఉత్సవ కమిటీ చైర్మన్ జనగామ కరుణాకర్ రావు పిలుపునిచ్చారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో మహనీయుల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కరుణాకర్ రావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పలు కీలక అంశాలను ప్రస్తావించారు. పూలే భారతదేశంలో అంటరానితనం, కుల వివక్ష నిర్మూలనకు పునాదులు వేసిన గొప్ప సామాజిక సంస్కర్త అని కొనియాడారు. తన భార్య సావిత్రిబాయి పూలేతో కలిసి 1848లో పూణేలో బాలికల కోసం మొదటి పాఠశాలను స్థాపించి, స్త్రీ విద్యకు బాటలు వేసిన మహనీయుడని గుర్తు చేశారు. సమాజంలో సమానత్వం, హేతువాదం పెంపొందించడం కోసం ఖిసత్యశోధక్ సమాజ్‌ఖిను స్థాపించి, అణగారిన వర్గాల గొంతుకగా నిలిచారని తెలిపారు. సమాజానికి ఆయన చేసిన నిరుపమాన సేవలకు గాను ప్రజలు ఆయనను మహాత్మా బిరుదుతో గౌరవించుకున్నారని కరుణాకర్ రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజకీయ పార్టీలకు, కుల మతాలకు అతీతంగా పలువురు నాయకులు, మహిళా నాయకురాళ్లు, సామాజిక కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొని పూలే సేవలను స్మరించుకున్నారు.

## ఫ్రీజర్ బాక్స్ బహుకరణ

చిన్నగూడూరు, ఏప్రిల్11, ప్రభాతవార్త:



గుడంరాజుపల్లి గ్రామ సర్పంచ్ అయిన నాటి నుండి నిత్యం గ్రామ అభివృద్ధిని కాంక్షిస్తూ ప్రభుత్వ పథకాలతో పాటు దాతల సహకారంతో అభివృద్ధి జరుగుతుందన్న ఆశయంతో తన ఆలోచనలను పంచుకుంటున్న క్రమంలో తన తండ్రి కి.శే॥ ఒంటెల రంగారెడ్డి జ్ఞాఫకార్థం ఫ్రీజర్‌ను గ్రామానికి బహుకరించిన ఒంటెల సోమిరెడ్డి సేవా గుణాన్ని సర్పంచ్ గునిగంటి కమలాకర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో సోమిరెడ్డి కుటుంబ సభ్యులు, ఉప సర్పంచ్ శైలజచంద్రయ్య, వార్డు సభ్యులు రవికిరణ్, నర్సయ్య, శేషాద్రి, రామన్న, నాగయ్య, కృష్ణ, వెంకటరెడ్డి, లింగన్న, నగేష్, జానీ, వేణు తదితరులతో పాటు గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.

## సామాజిక సంస్కరణ వాది పూలే

ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :



కాకతీయ యూనివర్సిటీ దూరవిద్య కేంద్ర ప్రాంగణంలోని పూలేవిగ్రహాల దగ్గర మహాత్మా జ్యోతిబాపూలే జయంతిని పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. కేయూ బీసీ సెల్ సంచాలకులు డాక్టర్ బొడిగ సతీష్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేయూ ఉపకులపతి ఆచార్య కె ప్రతాపరెడ్డి హాజరై మాట్లాడుతూ సామాజిక సంస్కరణ వాది ఫూలే అని తెలిపారు. సమాజంలో ఉన్న రుగ్మతలు రూపుమాపడానికి విద్యనే ఏకైక సాధనంఅని నమ్మి నిమ్నవర్గాలకు ముఖ్యంగా మహిళలకు విద్యను అందించడంవల్ల సమాజంలో మార్పు వస్తుందని తెలిపారు. రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం మాట్లాడుతూ పూలే ఆశయాలను కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓ.ఎస్డి ఆచార్య వెంకటరామిరెడ్డి, పాలకమండలి సభ్యులు ఆచార్య బి.సురేష్ లాల్, డాక్టర్ బి.రమ, డాక్టర్ అనితరెడ్డి, డాక్టర్ చిర్రరాజు, క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య మనోహర్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆచార్య ఈసం నారాయణ, హాస్టల్ సంచాలకులు డాక్టర్ శ్రీనివాస్, వివిధ విభాగాల విభాగాధిపతులు ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య జ్యోతి రిటైర్డ్ ఉద్యోగ సంఘంబాధ్యులు ఆచార్య సదానందం, ఆచార్య సారంగపాణి, ఆచార్య వడ్డే రవీందర్, ఆచార్య సమ్మయ్య, ఎస్సీ,ఎస్టీ సెల్ డైరెక్టర్ డాక్టర్ రాజు, డాక్టర్ పుల్ల శ్రీనివాస్, వివిధ విద్యార్థి సంఘాల నాయకులు, కుల సంఘాల నాయకులు, బోధనా, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పరిశోధకులు తదితరులు పాల్గొన్నారు. వందన సమర్పణ కేయూ బీసీ టీచర్స్ అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ ఎర్రబొజ్జు రమేష్ గావించారు.

## కె.యు.లో జార్జిరెడ్డి 54వ వర్ధంతిసభల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :



ప్రగతిశీల విద్యార్థి ఉద్యమ నేత, ఉస్మానియా అరుణతార, పి.డి.ఎస్.యు. వ్యవస్థాపకులు కామ్రేడ్ జార్జిరెడ్డి 54వ వర్ధంతి సభలను శనివారం నుండి 14 వరకు అన్ని విద్యాసంస్థల్లో విస్తృతంగా నిర్వహించాలని పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు పిలుపునిచ్చారు. శనివారం కాకతీయ యూనివర్సిటీ అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ ముందు ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) ఆధ్వర్యంలో కామ్రేడ్ జార్జి రెడ్డి 54వ వర్ధంతి సభలను జయప్రదం చేయాలని కోరుతూ వాల్ పోస్టర్స్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బి.నరసింహారావు మాట్లాడుతూ నేటి విద్యార్థులంతా శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకొని, ప్రగతిశీల భావజాల వ్యాప్తికై కృషి చేయాలన్నారు. శాస్త్రీయ విద్య, సమానత్వ సమాజ స్థాపనే ధ్యేయంగా పోరాడాలన్నారు. దేశంలోని పేదలందరికీ ఉచితంగా ,నాణ్యమైన సమాన విద్య, వైద్యం, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం విద్యార్థి ఉద్యమాలను ఉదృతం చేయాలని పిలుపునిచ్చారు. పి.డి.ఎస్.యు. వరంగల్, హన్మకొండ జిల్లా అధ్యక్షులు బోయినపల్లి అజయ్, కాకతీయ యూనివర్సిటీ అధ్యక్షులు బి.బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి వి.కావ్య, ఉపాధ్యక్షులు పి.అనూష, సహాయ కార్యదర్శి గణేష్, నాయకులు నాగరాజు, చందన, లావణ్య, కావేరి,మమత, శ్రీకాంత్, అరుణ్, నాగేందర్, చందు,పవన్ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతిబా పూలే అడుగుజాడల్లో చెల్పూర్‌ను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా

**సర్పంచ్ కావటి రజిత రవీందర్**

**ఘనంగా మహాత్మా జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకలు**

గణపురం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలోని చెల్పూర్ గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో గొప్ప సంఘ సంస్కర్త, మహాత్మా జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ వేదికపై గ్రామ సర్పంచ్ కావటి రజిత రవీందర్ మాట్లాడుతూ.. దేశానికి మహాత్మా జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలే దంపతులు చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. నేడు మహిళలు చదువుకుని అన్ని రంగాల్లో రాణిస్తున్నారంటే అది వారి చలవేనని, మహిళా విద్య కోసం వారు పడిన శ్రమ అమోఘమని పేర్కొన్నారు. వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని, అందరి సహకారంతో చెల్పూర్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, రాష్ట్రంలోనే ఒక ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని సర్పంచ్ ధీమా వ్యక్తం చేశారు. అనంతరం, ప్రతి ఏటా నిర్వహించే డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకల కోసం గ్రామంలోని అంబేద్కర్ విగ్రహ పరిసరాలను సర్పంచ్ మరియు ఇతర నాయకులు స్వయంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ముక్కెర హేమంత్, ఉప సర్పంచ్ పొనగంటి మలహాల్ రావు, గంద్రోత్ రవీందర్, రూపిరెడ్డి రాజిరెడ్డి, ఎండీ రజియా, మాజీ సర్పంచ్ జకినపెల్లి బిక్షపతి, దారకొండ శంకర్, పొనగంటి సతీష్, ఓనపాకల రాజేంద్ర ప్రసాద్, పొనగంటి ధర్మేందర్, బీరెల్లి సురేష్, బీరెల్లి కలాదర్, బీరెల్లి కళ్యాణరామ్, బిరెల్లి నరేష్, దుంప నర్సయ్య, దొడ్డే ప్రశాంత్, కారోబార్ వేణు మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

# కుందయపల్లి రేణుక ఎల్లమ్మ ఆలయానికి ఎలక్ట్రానిక్ గడియారం వితరణ

**దివంగత తల్లిదండ్రుల జ్ఞాపకార్థం**

**బహుకరించిన దుంప నర్సయ్య**

గణపురం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం చెల్పూర్ గ్రామంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కుందయపల్లి శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయానికి శనివారం ఒక ఎలక్ట్రానిక్ గడియారాన్ని బహుకరించారు. చెల్పూర్ గ్రామానికి చెందిన గణేష్ హోటల్ యజమాని, చెల్పూర్ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు దుంప నర్సయ్య, తన దివంగత తల్లిదండ్రులు కీ.శే. దుంప రోహిణి మరియు కీ.శే. దుంప సమ్మయ్యల జ్ఞాపకార్థం ఈ వితరణ చేశారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. భక్తులకు ఉపయోగపడే విధంగా ఆలయానికి వస్తువులను వితరణ చేయడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం మాజీ ఉపాధ్యక్షులు సామల సుధాకర్, గౌడ సంఘం అధ్యక్షులు కోల అశోక్, గౌడ సంఘం మాజీ అధ్యక్షులు గుణిగంటి రవి, గ్రామ ప్రముఖులు మరియు భక్తులు పాల్గొన్నారు.



# విద్యుత్ కార్మికుల సమ్మెకు మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి సంఘీభావం

**కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి..**

**ప్రభుత్వానికి హెచ్చరించిన మాజీ ఎమ్మెల్యే**

గణపురం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలోని కేటీపీపీ ప్రధాన గేటు వద్ద గత మూడు రోజులుగా సమ్మె చేస్తున్న జెన్కో ఆర్టిజన్ మరియు ట్రాన్స్‌కో కార్మికులకు భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి శనివారం మద్దతు ప్రకటించారు. సమ్మె శిబిరాన్ని సందర్శించిన ఆయన, కార్మికులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గండ్ర వెంకటరమణారెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. 40 డిగ్రీల ఎండలో తమ హక్కుల కోసం



పోరాడుతున్న కార్మికుల పట్ల ప్రభుత్వం మరియు యాజమాన్యం వ్యవహరిస్తున్న మొండి వైఖరిని తీవ్రంగా ఖండించారు. కనీసం సమ్మె చేస్తున్న ప్రదేశంలో టెంట్లు వేసుకోవడానికి కూడా అనుమతించకపోవడం అత్యంత దౌర్భాగ్యమని ఆయన మండిపడ్డారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క వెంటనే చొరవ తీసుకుని కార్మికులతో చర్చలు జరపాలన్నారు. ఆర్టిజన్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలన్నారు. కార్మికుల సమస్యల పట్ల కాలయాపన చేయడం మానుకోవాలన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి కార్మికులకు న్యాయం చేయాలని, లేనిపక్షంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కార్మికుల పక్షాన పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మోతె కర్ణాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పోలుసాని లక్ష్మీ నరసింహారావు, మాజీ పీఏసీఎస్ ఛైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, మాజీ ఎంపీటీసీ దాసరి రవీందర్, సెగ్గం సిద్దు, మాడ హరీష్ రెడ్డి, చిరంజీవి, యుగేంద్రచారి తదితర ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# యూనివర్సిటీ విద్యతోనే వ్యక్తిత్వ పరివర్తన జరుగుతుంది

ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :



కాకతీయ విశ్వవిద్యాలయ పూర్వవిద్యార్థుల ప్రపంచ సమ్మేళనం నిర్వహించనున్నట్లు విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి తెలిపారు. శనివారం విశ్వవిద్యాలయ సెనెట్‌హాల్‌లో కంప్యూటర్‌సైన్స్ విభాగ అధిపతి డాక్టర్ బి.రమ అధ్యక్షతన నిర్వహించిన కంప్యూటర్‌సైన్స్ విభాగ పూర్వవిద్యార్థుల సమ్మేళనంలో ముఖ్యఅతిథిగా పాల్గొని పూర్వ విద్యార్థులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ప్రతి విద్యార్థికి యూనివర్సిటీతో బలమైన అనుబంధం ఉంటుందని, యూనివర్సిటీ విద్యతోనే వ్యక్తిత్వ పరివర్తన జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం మాట్లాడుతూ 30సంవత్సరాల క్రితం కలగా మొదలైన ఈ విభాగం అనేక మంది విద్యార్థులను కంప్యూటర్ రంగంలో నిలబెట్టిందన్నారు. గతస్మృతులు అభినందనీయమని, పూర్వ అధ్యాపకులను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. విశ్రాంత ఆచార్యులు ఆచార్య ఎస్.ఎస్.వి.ఎన్. శర్మ, విశ్రాంత ఆచార్యుడు ఆచార్య ఎ.సదానందం మాట్లాడారు. విభాగ అధిపతి డాక్టర్ బి.రమ మాట్లాడుతూ విశ్వవిద్యాలయం స్వర్ణోత్సవాల సందర్భంగా విభాగం తన రజతోత్సవాన్ని జరుపుకుంటోందన్నారు. పాఠ్య ప్రణాళిక అధ్యక్షులు డాక్టర్ డి.రమేష్ మాట్లాడుతూ మార్కెట్ అవసరాలకు అనుగుణంగా సిలబస్ రూపొందిస్తున్నామన్నారు. పూర్వ విద్యార్థులు పి.కిరణ్, ఆర్.రవికుమార్, డాక్టర్ వెంకట్, కిరణ్ జైన్, మహేష్, కౌశిక్, అనిల్ కుమార్ తదితరులు తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సలోని, డాక్టర్ నీలిమ, పూజితతోపాటు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతిరావు పూలే 199 వ జయంతి వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త :

కోరుట్ల డిపో లో డిపో మేనేజర్ మనోహర్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే 199 వ జయంతి వేడుకలను నిర్వహించారు. డిపో మేనేజర్ మనోహర్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబాపూలే మహారాష్ట్రకు చెందిన గొప్ప భారతీయ సంఘసంస్కర్త, రచయిత మరియు బహుజన విద్యావేత్త అని, స్త్రీ విద్య, కులరహిత సమాజం, అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన అవిశ్రాంతంగా పోరాడారన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే కృషి ప్రతిఒక్కరికీ ఆదర్శం

మరిపెడ, ఏప్రిల్ 11:



గ్రామంలో సమానత్వం, సామాజిక న్యాయం కోసం పోరాడిన మహానుభావుడు మహాత్మ జ్యోతి రావు పూలే 199వ జయంతి వేడుకలు గ్రామంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సర్పంచ్ నారెడ్డి కవిత మాట్లాడుతూ పూలే చేసిన సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలు నేటికీ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని తెలిపారు. సమానత్వం, విద్యా అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి పూలే చేసిన కృషి అపారమని కొనియాడారు. ఆయన చూపిన మార్గంలో నడవడం ద్వారా సమాన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువత, మహిళలు తదితరులు పాల్గొని మహాత్మ జ్యోతిరావు పూలేకు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి షేక్ ముజాఫర్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతి వేడుకలు

భీమారం, ప్రభాతవార్త :

భీమారం మండలంలోని అన్ని గ్రామాల్లో సామాజిక విప్లవకారుడు మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన పూలే చిత్రపటాలకు ప్రజాప్రతినిధులు, నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభల్లో వక్తలు మాట్లాడుతూ మహాత్మా పూలే వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి, మహిళల విద్యాభివృద్ధికి చేసిన కృషి అపారమని కొనియాడారు. సమాజంలో అసమానతలను తొలగించేందుకు ఆయన చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. బాలికల కోసం తొలి పాఠశాలను స్థాపించి విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిన మహానుభావుడని తెలిపారు. పూలే ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వక్తలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో గ్రామాల వారీగా రాజకీయ నాయకులు, యువత, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.